

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 కడప
ఆదివారం 27 ఆగస్టు 2017



వినాయక చవితి పర్వదినాన కడప ఊరగాయల వీధిలో మీల్‌మేకర్‌తో రూపుదిద్దుకున్న అనంత పద్మనాభస్వామి అలంకారంలో ఆదిదేవుడు

ఏకదంతం.. 'అనంత' రూపం

వానా వరుణం



- జిల్లాలో భారీ వర్షాలు
- కుందూకు పోటెత్తిన వరద నీరు
- ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్నానది
- రాజోలి నుంచి కేసీకి మళ్లింపు
- రాయచోటిలో గోడ కూలి చిన్నారి మృతి
- అన్నమయ్య ప్రాజెక్టుకు చేరిన 1500 క్యూసెక్కులు

చెన్నూరు సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్నానది

వాతావరణం అనుకూలించడం, వరుణుడు కరుణించడంతో జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా తడిసి ముద్దయింది. కుందూ, అన్నమయ్యలకు వరద నీరు వచ్చి చేరింది. కుందూ నీటిని కేసీకెనాల్‌కు మళ్లించడంతో కేసీకెనాల్ పరీవాహక ప్రాంతంలోని చెరువులు నింపేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. కడప నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాజుపాళెం మండలంలోని పలు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తొండలదిన్నె - టంగుటూరు మధ్యలో కాజ్‌వేపై వరదనీరుపారుతోంది. అలాగే రాజుపాళెం - వెంగళాయపల్లె మధ్యలో చిన్నవంక ఉధృతంగా ప్రవహిస్తోంది. పాపాగ్ని నదికి కూడా వరదనీరు వచ్చి చేరుతోంది. జిల్లా అంతటా వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉద్యాన పంటల రైతుల్లో ఉత్సాహం నెలకొని పొలం పనులకు సన్నద్ధమవుతున్నారు.

6



రాజుపాళెం మండలం రాజుపాళెం - వెంగళాయపల్లె మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న చిన్నవంక



వాగును తలపిస్తున్న కడప ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం

మేల్కొనకపోతే ముప్పే

- కడప నగరం మునకే
- ఆక్రమణలు.. అడ్డదిడ్డంగా నిర్మాణాలు
- తొలగింపులో అధికారుల అలసత్వం

జిల్లా అధికారులు, కార్పొరేషన్ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు మేల్కొనకపోతే కడప నగరం భవిష్యత్తులో తీవ్ర వరదముప్పును ఎదుర్కొనే అవకాశం లేకపోలేదు. ఓ మాదిరి వర్షం కురిసినా నగరంలో ఎక్కడికక్కడ పలు ప్రాంతాలు మునిగి పోతున్నాయి. వర్షం వెలిసిన వారం రోజులు దాకా వరద నీరు ఆవిరి కావాల్సిందే తప్ప ఎటూ మళ్లించే అవకాశం లేని పరిస్థితి.



ఇటీవల కురిసిన వర్షాలకు చెరువును తలపిస్తున్న కడప కటిక వీధి

6

కన్న పేగునే చిదిమేసె..

ఐదు నెలల చిన్నారి హతం



మృతి చెందిన చిన్నారి రోకియా

వివరాలు 3లో

గల్ఫ్ బాధితురాలు కృష్ణవేణి

నేడు స్వస్థలానికి రాక



కృష్ణవేణి

- ఆనందోత్సాహాలలో కుటుంబ సభ్యులు
- ఆమె రాకకు ఆంధ్రజ్యోతి కృషి

6

గల్ఫ్ బాధితురాలు కృష్ణవేణి ఆదివారం స్వస్థలానికి రానుంది. పేదరికంతో మగ్గుతున్న ఆమె మూడేళ్ళ కిందట సౌదీ వెళ్ళి తనకు అక్కడి భాష రాక పోవడంతో ఓ కేసులో ఇరుక్కొని మూడేళ్ళ నుంచి జైల్లో మగ్గిన విషయం విదితమే. కృష్ణవేణి ఎట్టకేలకు ఆదివారం ఇంటికి చేరనుంది. దీంతో వారి కుటుంబ సభ్యుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.



కృష్ణవేణి కుటుంబ సభ్యులు

భారీ వర్షానికి పొంగిన వంకలు, వాంగులు



రాజుపాలెంలో వరదనీటితో మునిగిపోయిన పత్తిపంట



రాజుపాలెం వద్ద నిండుకుండలా ప్రవహిస్తున్న కుందూ నది



సైడ్‌వాల్ లేకపోవడంతో కుంగిపోయిన రోడ్డు

రాజుపాళెం: గురు, శుక్రవారం కురిసిన భారీ వర్షానికి వంకలు, వాగులు పొంగిపొర్లాయి. లోతట్టు ప్రాంతాల్లో సాగు చేసిన పత్తి, వరి నీట మునిగాయి. గత 40 రోజుల నుంచి ఎక్కడేకానీ ఒక్క చుక్క నీరు లేకుండా ఉండడంతో పాటు వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతన్నలకు రెండు రోజులుగా పడిన వర్షాలకు ఏ పంట పొలాల్లో చూసినా నీరు ఏరులై పారింది. రాజుపాళెం-వెంగళాయపల్లె మధ్యలో మడమవంక ఉధృతంగా ప్రవహించడంతో దాదాపు 8 గంటలపాటు పూర్తిగా రాకపోకలు బంద్ అయ్యాయి. రాజుపాళెం, అయ్యవారుపల్లె, తొండలదిన్నె, టంగుటూరు మధ్యలో కూడా వంకలు పొంగి పొర్లడంతో ఈ గ్రామాలకు కూడా రాకపోకలు బంద్ అయ్యాయి. వరి సాగు చేసే రైతులకు వర్షం ఊరటనిచ్చినా ఎడతెరపి లేని వర్షాలతో గ్రామాలకు రాకపోకలు బంద్ కావడంతో కొంత మేర రైతులు అసహనానికి గురయ్యారు. ఎన్నోమార్లు రాజుపాళెం-వెంగళాయపల్లె మధ్య కాజ్‌వే ఏర్పాటు చేయాలని, రాజుపాళెం-అయ్యవారిపల్లె మధ్యలో కాజ్‌వే ఏర్పాటు చేయాలని పత్రికల్లో రాసినా ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంతో భారీ వర్షం పడినప్పుడలా ఈ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది ధైర్యసాహసంతో ఉధృతంగా ప్రవహిస్తున్న వంకల్లో తమ గ్రామాలకు చేరేందుకు కూడా ధైర్యసాహసాలతో వంకల్లో దిగుతూ ఉంటే ఏదో ఒక ప్రమాదం తప్పదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటికి కాజ్‌వేలు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు

గత ఆరు నెలల క్రితం రూ.6 కోట్లతో వెలువలి-తొండలదిన్నె-టంగుటూరు మధ్య రోడ్డు ఏర్పాటు చేసి నెల రోజులు పూర్తి కావడంతో ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. గురు, శక్రవారాల్లో కురిసిన భారీ వర్షానికి టంగుటూరు గ్రామం వద్ద బిల్ల వంక వద్ద రోడ్డు పూర్తిగా దెబ్బతింది. గ్రామానికి రోడ్డు వచ్చిందని ప్రజలు సంబరపడుతున్న తరుణంలో వర్షానికి ఈ రోడ్డు కుంగిపోవడంతో దీనికి కారణం సైడ్‌వాల్ ఏర్పాటు చేయకపోవడమేనని పలువురు చర్చించుకుంటున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు సైతం రూ.6 కోట్లు ఖర్చు పెట్టి రోడ్లు వేసినా వంకల వద్ద భారీ వర్షాలు వస్తే రోడ్డు పూర్తిగా దెబ్బతింటుందని తెలిసి కూడా వారు చేసే నిర్లక్ష్యానికి రోడ్డు నెల రోజులకే రోడ్డు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. రాకపోకలు కొంతమేర నివారించి డ్యామేజీ అయిన రోడ్డును పూర్తి చేయాలని అదే విధంగా సైడ్‌వాల్స్ ఏ ర్పాటు చేయాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అన్నమయ్య ప్రాజెక్టులోకి వరదనీరు



అన్నమయ్య ప్రాజెక్టులో చేరుతున్న నీరు

రాజంపేట రూరల్ : రాజంపేట మండల పరిధిలోని అన్నమయ్య ప్రాజెక్టులోని 1500 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు అన్నమయ్య ప్రాజెక్టు అసిస్టెంట్ ఏఈ నాయక్ తెలిపారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఎగువ ప్రాంతాల నుంచి వర్షపు నీరు చేరుతున్నదని, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈ వరద ప్రవాహం పెరిగే ఆస్కారం ఉందని ఆయన తెలిపారు. అయితే ఎగువ ప్రాంతాలైన పింఛా, సుండుపల్లె నుంచి వరద నీరు ఎక్కువగా రావడం లేదని ఆయన పేర్కొన్నారు.

బాలికల నిష్పత్తి

పెంచడమే లక్ష్యం

మమత, పీడీ, ఐసీడీఎస్



కడప, అర్బన్

జిల్లాలో బాలురతో పాటు బాలికల నిష్పత్తి పెంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని స్త్రీ శిశు సమగ్రాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు మమత అన్నారు. ఆంధ్రజ్యోతి నిర్వహించిన ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలు తెలిపారు.

ప్రశ్న: జిల్లాలో లింగ నిష్పత్తి గురించి తెలపండి ?

జవాబు: వెయ్యి మంది బాలురకు 918 మంది బాలికలు వున్నారు.

ప్రశ్న: కిశోరి వికాస్ పథకం ఉద్దేశ్యం తెలపండి ?

జవాబు : ముఖ్యంగా కిశోరి బాలికలు అంటే కౌమార దశలో వున్న బాలికలకు జాగ్రత్తలు తెలిపి చైతన్యపరచడం.

ప్రశ్న: కిశోరి బాలికలు అంటే ?

జవాబు : 11 నుంచి 18 ఏళ్ల బాలికలు.

ప్రశ్న: వీరిని చైతన్యం ఎవరి చేత కల్పిస్తారు ?

జవాబు : ఎంపిక చేసిన కళాశాలలు, హైస్కూలు నుంచి 200 మంది చలాకీగా వున్న బాలికలను ఎంపిక చేసి వారికి 18 మంది శిక్షకులచే శిక్షణ ఇచ్చిన తరువాత వారితో కిశోరి బాలికలను చైతన్యపరుస్తాం.

ప్రశ్న: ఈ పథకానికి కమిటీ ఉందా ?

జవాబు : కలెక్టర్ చైర్మన్‌గా, ఐసీడీఎస్ పీడీ కన్వీనర్‌గా సభ్యులుగా డీఈవో, ఎస్ఎస్ఏ పీవో, ఇంటర్ విద్య ఆర్ఐవో, ప్రాంతీయ కళాశాల విద్య ఆర్‌డీ, సోషల్ వెల్ఫేర్ శాఖ డీడీ, జిల్లా గిరిజన సంక్షేమాధికారి, జిల్లా మైనార్టీల సంక్షేమాధికారి, జిల్లా బీసీ సంక్షేమాధికారి ఉంటారు.

ప్రశ్న: ఏయే అంశాలపై చైతన్య పరుస్తారు ?

జవాబు : ఎంపిక చేసిన 15 అంశాలపై చైతన్యపరుస్తాం.

ప్రశ్న: ఆ అంశాలు తెలుపుతారా ?

జవాబు : పోషకాహారం, రక్తహీనత, బాలికల కోసం రుతుక్రమం, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, సంబంధ బాంధవ్యాలు విలువలు, బాల్య వివాహాలు, బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి, లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం 2012, పరస్పర రక్షణ, సన్నిహితుల ఒత్తిడి, సమానత్వం, బాలికల అక్రమ రవాణా, కౌమార బాలలు, సౌందర్యం గురించి శ్రద్ధ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తాం.

కొమ్మా ఆటో గ్యారేజి ప్రారంభం



కొమ్మా ఆటో గ్యారేజి (మహీంద్ర ఫస్ట్‌ఛాయిస్)ను ప్రారంభిస్తున్న నర్రావుల గంగిరెడ్డి చిత్రంలో కొమ్మా జనార్ధన్‌రెడ్డి, కొమ్మా రామ్‌పవన్‌రెడ్డి

కడప అర్బన్ : కడప నగరం వినాయకనగర్ సర్కిల్‌లో గల కొమ్మా ఆటో గ్యారేజి (మహీంద్ర ఫస్ట్ ఛాయిస్ ఎనీకార్ సర్వీస్)ను శనివారం ఉదయం 10 గంటలకు కొమ్మా ఆటో గ్యారేజి ప్రొప్రైటర్ కొమ్మా రామ్‌పవన్‌రెడ్డి తాత, అవ్వలైన నర్రావుల గంగిరెడ్డి (రామ్‌పవన్‌రెడ్డి అమ్మ నాన్న) ఆటో గ్యారేజిను, కొమ్మా అచ్చమ్మ (రామ్‌పవన్‌రెడ్డి నానమ్మ) వీల్ బ్యాలెన్సింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహీంద్ర ఫస్ట్ ఛాయిస్ ఎనీ కార్ సర్వీస్ డీలర్‌షిప్ ద్వారా అన్ని కంపెనీల ఫోర్ వీలర్ వాహనాలకు ఎటువంటి సర్వీస్ అయినా చేయడం అభినందనీయమన్నారు. వాహనదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించి వారి మెప్పు పొందాలన్నారు. కొమ్మా ఆటో గ్యారేజి కడపలో ఏర్పాటు చేసిన ప్రొప్రైటర్ కొమ్మా రామ్‌పవన్‌రెడ్డిని వారు అభినందించారు. కడప నగరవాసులకు ఇది చాలా మంచి అవకాశమన్నారు. రామ్‌పవన్‌రెడ్డి మాట్లాడుతూ మహీంద్ర ఫస్ట్ ఛాయిస్ ఎనీ కార్ సర్వీస్ ద్వారా కంపెనీ ట్రైన్డ్ మెకానిక్‌లతో, అత్యాధునికమైన పరికరాలతో, అత్యున్నతమైన ప్రమాణాలతో సర్వీస్ చేయబడునన్నారు. ఏ కంపెనీ కార్లకైనా ఆ కంపెనీ ఒరిజినల్ స్పేర్ పార్ట్స్ ఉపయోగిస్తామన్నారు. టైర్ చెకప్ అండ్ చేంజింగ్, బ్రేక్ ఆపరేషన్స్, బ్రేక్ ప్యాడ్స్ చెకప్, ఎలక్ట్రికల్ చెకప్, వైపర్ చెకప్, లైట్ చెకప్, వీల్ అలైన్‌మెంట్ బ్యాలెన్సింగ్, వాటర్ సర్వీసింగ్ మొదలగునవి చేస్తామని తెలిపారు. నగర వాసులకు నాణ్యమైన సర్వీస్ ఇచ్చి మన్ననలు పొందుతామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేత దుర్గాప్రసాద్, కొమ్మా సోమశేఖర్‌రెడ్డి, కొమ్మా జనార్ధన్‌రెడ్డి, కొమ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కొమ్మా ప్రణీత్‌రెడ్డి, విశ్వప్రగతి చిట్ ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తుంగా రమణయ్య, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

భారత విశిష్ట ప్రతిభా రత్న నేషనల్ అవార్డుకు నాగార్జున ఎంపిక



లక్కిరెడ్డిపల్లె: మండలంలోని కుర్నూతల పంచాయతీ ఎగువ వడ్డెపల్లెకు చెందిన ఆవులకుంట నాగార్జున భారత విశిష్ట ప్రతిభా రత్న జాతీయ అవార్డుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. గత 12 సంవత్సరాలుగా క్రీడా రంగంలో ప్రతిభ సేవల గుర్తించి భారత విశిష్ట ప్రతిభా రత్న నేషనల్ అవార్డుకు ఎంపిక చేసిందని ఆల్ ది బెస్ట్ అకాడమీ అధ్యక్షుడు నారాయణ మాస్టర్ తెలిసినట్లు తెలిపారు. 13వ ప్రతిభా పురస్కారాల మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం అందినట్లు తెలిపారు. ఈ అవార్డును ఢిల్లీలో త్వరలో అందుకుంటానని నాగార్జున తెలిపారు.

కన్న పేగునే చిదిమేసి

వెలుగుచూసిన దారుణం ● ఐదు నెలల చిన్నారి హతం

ఎంత కష్టం.. ఎంత కష్టం....





నవమాసాలు మోసి కన్న బిడ్డనే కడతేర్చిన వైనం ప్రొద్దుటూరులో సంచలనం రేపింది. అభం శుభం తెలియని ఐదు నెలల పసికందును నీటిలో వేసి ఊపిరా డకుండా చేసి ఉసురు తీసింది. పట్టణ శివారు ప్రాంతం అమృతానగర్‌లో చోటు చేసుకున్న సంఘటన వివరాల్లోకెళితే....

ప్రొద్దుటూరు క్రైం: అమృతానగర్‌లో నివాసముంటున్న గైబుసా, ఫాతీమా దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. రిజ్వాన్‌కు ఐదేళ్లు, రిహాన్‌కు నాలుగేళ్లు, మూడో సంతానం రోకియాకు ఐదునెలలు. గైబుసా పాతబస్టాండులోని పాతటైర్ల అంగడిలో గుమాస్తాగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గరకు వెళ్లిన కుమారులను పిలుచుకుని వచ్చేందుకు వెళ్లి వచ్చేలోపులో ఊయల్లో ఉండాల్సిన రోకియా లేదని తల్లి ఫాతిమా గగ్గోలు పెట్టింది. అంతకు ముందే పూసలు అమ్ముకునే వారు వచ్చారని, వారే తన బిడ్డను ఎత్తుకెళ్లి ఉంటారని ఆమె రోదించింది. ఇంటికి వచ్చిన భర్త రోకియా కోసం చుట్టుపక్కల అంతా గాలించారు. అయినా కన్పించలేదు. ఈ విషయం కాస్తా రూరల్ పోలీసులకు చేరింది. సీఐ ఓబులేసు, ఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బందితో సంఘటనా స్థలం చేరుకుని ఐదు నెలల చిన్నారి కన్పించకపోవడంపై తల్లిదండ్రులు గైబుసా, ఫాతిమాలను, స్థానికులను విచారించారు. కాగా పోలీసుల విచారణలో అసలు విషయం బయటపడింది.

రోకియాను తానే చంపి, ఇంట్లో దాచినట్లు ఫాతిమా అంగీకరించింది. పుట్టుకతోనే రోకియా ఆనారోగ్యంతో పుట్టిందని, తల నరాల్లో నీరు చేరిందని, దీంతో బిడ్డను కడప రిమ్స్‌లో, ప్రొద్దుటూరు ఆస్పత్రిలో చూపించామన్నారు. రోజురోజుకూ రోకియా తల పెద్దగా అవుతోందని ఫాతిమా పోలీసుల విచారణ తెలిసింది. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకుపోవాలని వైద్యులు చెప్పారు. డ్వాక్రా డబ్బు రాగా రోకియాను తిరుపతికి తీసుకుపోదామని దంపతులిద్దరూ అనుకున్నారు. అయితే ఇంతలో ఏమైందో రోకియాకు వైద్యం చేయించే స్తోమత లేకే చంపేయాలని ఫాతిమా అనుకుంది. గైబుసా పెన్నానగర్‌లోని తల్లి దగ్గరకు వెళ్లడంతో ఇదే అదనుగా ఫాతిమా రోకియాను నీళ్ల టబ్‌లో వేసి చంపేసి, ఇంట్లో దాచి పిల్లల గురించి హైడ్రామా నడిపింది. ఈ హైడ్రామాకు పోలీసులు చెక్ పెట్టారు. రోకియాను తల్లి ఫాతిమానే చంపినట్లు సీఐ ఓబులేసు తేల్చారు. రోకియాను కన్నతల్లే పొట్టన పెట్టుకుందన్న సమాచారంతో సంఘటనా స్థలం వద్దకు స్థానికులు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. చిన్నారి మృతదేహన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

వల్లూరు: కడప-తాడిపత్రి జాతీయ రహదారిపై ఎస్ఎల్‌వీ ఫ్యాక్టరీ సమీపంలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటసునీల్ (37), విశ్వనాథ్ దుర్మరణం పాలయ్యారని ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. వివరాల్లోకెళితే....

కడప నగరం బెల్లంమండీ వీధి వాసి కొప్పోలు వెంకటసునీల్, చిలమకూరుకు చెందిన విశ్వనాథ్ (పూజారి), కర్నూలు జిల్లా ఆళ్లగడ్డకు చెందిన రాధాకృష్ణ దంపతులు కడప నుంచి కారులో ఎర్రగుంట్ల వైపునకు వెళ్తున్నారు. కాగా ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో వెంకటసునీల్, విశ్వనాథ్ అక్కడిక్కడే మృతి చెందగా వెనుక సీట్లో వున్న రాధాకృష్ణ కారులోనే ఇరుక్కుపోయారు. సంఘటనాస్థలానికి చేరకున్న పోలీసులు కారును పగులగొట్టి రాధాకృష్ణ దంపతులను బయటకు లాగి చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.





మృతి చెందిన సునీల్, విశ్వనాథ్

మిద్దె కూలి బాలిక మృతి





వర్షానికి కూలిన గోడను పరిశీలిస్తున్న జగన్‌మోహన్‌రాజు, రెవెన్యూ అధికారులు
కుమార్తె మృతి చెందడంతో రోధిస్తున్న తల్లి

రాయచోటిటౌన్: స్థానిక కొత్తపేట ప్రభాకర్ సీడ్స్ గోడౌన్‌కు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం దెబ్బకు మిద్దె కూలి రిజ్వానా (4) అనే చిన్నారి మృత్యువాత పడింది. స్థానికుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే... లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల గ్రామం రెడ్డివారిపల్లె వాసులు ఖాదర్‌వలి, హుస్సేన్‌బీ దంపతులు కొద్దికాలంగా అనంతపురం జిల్లాలో కూలి పనులు చేసుకుంటూజీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో హుస్సేన్‌బీ రాయచోటి పట్టణంలోని కొత్తపేటలో నివాసముంటున్న తన పుట్టింటికి ప్రసవం కోసం వచ్చి ఇక్కడే ఉంది. ఈ నేపథ్యంలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు ఇంటి పక్కనే ఉన్న గోడ కూలడంతో రిజ్వానా మృత్యువాత పడింది. ఈ మేరకు రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చమర్తి జగన్‌మోహన్‌రాజు సంఘటనా స్థలంలో మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

పార్శిల్ సేవలు సద్వినియోగం చేసుకోండి



పార్శిల్ అండ్ కొరియర్ సర్వీసు ప్రారంభిస్తున్న ఈడీ

కడప, మారుతీనగర్: జిల్లా నుంచి రాష్ట్రేతర ప్రాంతాలకు పంపించాలనుకునే అన్ని రకాల వస్తువులను ఆర్టీసీ బస్సుల ద్వారా నాణ్యమైన ధరకే మీరు కోరిన ప్రాంతాలకు త్వరితగతిన పంపిస్తామని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామారావు స్పష్టం చేశారు. కొన్నేళ్లగా ఆర్టీసీలో ఏఎన్ఎల్ పార్శిల్ సర్వీసుద్వారా వస్తువులు పంపించేవారమన్నారు. కాగా వారికి ఇచ్చిన గడువు 26తో పూర్తయిన దృష్ట్యా 27 నుంచి ఆర్టీసీ సంస్థ ద్వారా పార్శిల్ రవాణా సేవలు ప్రారంభం కానున్నాయన్నారు. ప్రజలు, వ్యాపారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఆర్టీసీ బస్టాండు ఆవరణలో శనివారం ఆర్టీసీ ఏఎన్ఎల్ పార్శిల్‌కు స్వస్తి పలికి ఆర్టీసీ ద్వారా పార్శిల్ అండ్ కొరియర్ సర్వీసులు కొత్తగా ఏర్పాటు చేసి ప్రారంభించి మాట్లాడుతూ కార్యక్రమంలో ఆర్టీసీ కడప డిపో మేనేజర్ గిరిధర్‌రెడ్డి, కడప డిపో పార్శిల్ విభాగం ఏటీఎం క్రిష్ణమూర్తి, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కడప డిపో కార్యదర్శి ఏఆర్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మామపై కత్తితో దాడి

సీకేదిన్నె: కన్యాదానం చేసి పిల్లనిచ్చిన మామపై అల్లుడు దాడి చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ హేమకుమార్ అందించిన వివరాల్లోకెళితే... లక్కిరెడ్డిపల్లె వాసి షేక్ అల్లాబకాష్ తన కుమార్తె షేక్ భానును ఆరేళ్ల కిందట అదే గ్రామస్తుడు సయ్యద్‌ఖాదర్‌బాషకు ఇచ్చి వివాహం జరిపించారు. వారికి ఇంతవరకు పిల్లలు పుట్టలేదని, రోజూ భార్యను వేధిస్తున్నాడు. దీంతో మామ అల్లాబకాష్ తన కుమార్తెను తిట్టవద్దని వారించాడు. ఈ నేపథ్యంలో కోపోద్రిక్తుడైన అల్లుడు ఖాదర్ బాష మామను కత్తితో పొట్టలో పొడవడంతో గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేశారు.

కారు ఢీకొని వృద్ధుడి మృతి

చాపాడు : అల్లాడుపల్లె దేవాలయం క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఎ.పి.01.ఎ.డబ్ల్యూ.8484 నంబరు కారు ఢీకొనడంతో భూమిరెడ్డి బాలిరెడ్డి (59) అనే వృద్ధుడు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు లక్ష్మిపేట వాసిగా గుర్తించారు. బాలిరెడ్డి ఇంటి వద్ద చిల్లర దుకాణం ఉంది. సరుకుల కోసం ప్రొద్దుటూరుకు వెళ్లాలని రోడ్డుపక్కన ఉండగా కారు వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

'చెన్నై ఫెర్టిలిటీ' సెంటర్ ప్రారంభం



చెన్నై ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న పాస్టర్ అబ్రహం థామస్

తిరుపతి (వైద్యం): తిరుపతి నగరం కేటీ రోడ్డులోని చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ)ను శనివారం చెన్నై చర్చి పాస్టర్ అబ్రహం థామస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎఫ్‌సీ సీఎండీ డాక్టర్ వీఎం థామస్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులకు అధునాతన పరికరాలతో చెన్నై ఫెర్టిలిటీ సెంటర్‌లో చికిత్స చేస్తామన్నారు. ఐసీఎస్ఐ, ఐవీఎఫ్, ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్, ఐయుఐ, డోనర్, సెమిన్ అనాలసిస్, స్పెర్మ్ బ్యాంక్, సరోగసీ, ఐవీఎం, ఎంబ్రియో క్రయోప్రిజర్వేషన్ వెట్రిఫికేషన్ చికిత్స అందిస్తామన్నారు. 27వ తేదీ ఆస్పత్రి ప్రాంగణంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. మరిన్ని వివరాలకు 90252 50000లో సంప్రదించాలని సూచించారు.

ఇద్దరు మేకల దొంగలు అరెస్ట్

చిట్వేలి: కడప-నెల్లూరు జిల్లాల సరిహద్దు చెక్‌పోస్టు సమీపంలో శుక్రవారం సాయంత్రం ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకుని వారి నుంచి 16జీవాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ డాక్టర్ నాయక్ తెలిపారు. ముందస్తు సమాచారంపై పరారీ అవుతున్న నిందితులను పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. విచారణలో భాగంగా రైల్వేకోడూరు మండలం రెడ్డివారిపల్లెకు చెందిన మద్దూరి పురషోత్తం, గురుకల పోలయ్యాగా గుర్తించామన్నారు. చెర్లోపల్లె(ఏడబ్ల్యూ) తిమ్మాయపాళెం ఎస్టీ కాలనీల్లో మేకలను, గొర్రెలను మొత్తం 16జీవాలను దొంగతనం చేసి గూడూరు సంతకు తరలించేందుకు వాహనం కోసం ఎదురు చూస్తున్నట్లు నిందితులు అంగీకరించారని ఎస్ఐ వెల్లడించారు.

ప్రైవేటు హోటళ్ళలో వాణిజ్యపర గ్యాస్‌నే వాడాలి

రాజంపేట టౌన్ : ప్రైవేటు హోటళ్లు, టీస్టాల్స్, కమర్షియల్ ఏరియాలలోని షాపులలో తప్పనిసరిగా వాణిజ్యపరమైన వంట గ్యాస్‌నే వాడాలని రాజంపేట ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు సూచించారు. శనివారం రాజంపేటలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రతి హోటళ్లపైన ,టీస్టాళ్లపై దాడులు నిర్వహిస్తామని తప్పనిసరిగా కమర్షియల్ గ్యాస్‌నే వాడాలని హెచ్చరించారు. రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్దవటం, పెనగలూరు, అట్లూరు మండలాల్లో తప్పనిసరిగా దాడులు చేస్తామన్నారు. ఇంటి గ్యాస్‌ను షాపులలో వాడరాదన్నారు.

రోడ్ల విస్తరణ కాగితాలకే పరిమితమా!

- ముప్పై అడుగుల రోడ్ల వెడల్పు పేరిట ప్రజలకు మూడు పంగనామాలు
- గృహనిర్మాణదారుల నుంచి రిజిస్ట్రేషన్‌లు
- పక్కా మోసం చేస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు
- అచేతనాస్థితిలో మున్సిపాలిటీ
- కలగానే పట్టణ సుందరీ కరణ

రాజంపేట

రాజంపేట మున్సిపాలిటీ అయిన తరువాత అందుకు తగ్గట్లు రోడ్లు వెడల్పు చేయలేదు. దీంతో ఇరుకు రోడ్లతోనే పట్టణవాసులు కాలంవెళ్లదీస్తున్నారు. ఇదంతా మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ శాఖ నిర్వాకమనే చెప్పకతప్పదు. ఇలాంటి పరిస్థితులలో పట్టణ సుందరీకరణ ఇక కలగానే మిగులుతోంది. ఇంత జరుగుతున్నా మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించకపోవడం శోచనీయం.

● మామూలుగా పట్టణంలో ఎక్కడ రోడ్డు వేయాలన్నా కొత్త నిబంధనల మేరకు 30అడుగుల రోడ్డు ఉండాలి. ఈ 30అడుగుల రోడ్డుకు అటూ.. ఇటూ... ఇళ్ళు నిర్మించుకోవాలి. ఇందుకు తగ్గట్టు పట్టణంలో ఎక్కడా లేఅవుట్‌లు వేయలేదు. కేవలం 12, 10అడుగుల రోడ్ల వెడల్పుతో ఉండేటట్లు భూ యజమానుల నుంచి కొనుగోలు దారులు రిజిష్టర్‌లు చేయించుకున్నారు. అంటే ఎవరైనా ఇళ్ళు నిర్మించుకుంటున్నారంటే వారికి భూ యజమాని ఇచ్చింది కేవలం 12అడుగుల రోడ్డే.. దీంతో రోడ్డుకు ఆనుకొని అటూ.. ఇటూ.. ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ అటూ.. ఇటూ.. 9అడుగుల చొప్పున 18అడు గులు, భూ యజమాని వదిలినది 12అడుగులు మొత్తం 30అడుగులు అవుతుంది. ఈ నిబంధనలు కాగితాల్లో మాత్రం తప్పక జరుగుతున్నాయి. కాగా పట్టణంలో ఎవరు ఇళ్ళు నిర్మించు కోవాలన్నా వెనువెంటనే మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ శాఖ ఓ కొత్త ఫార్మెట్‌ను అందజేసి ఆ ప్రకారం సబ్‌రిజిష్టర్ ఆఫీసులో రోడ్డుకు ఆనుకొని 9అడుగుల రోడ్డును వద లాలి. ఒక వేళ ఇంటికి ఇరువైపులా రోడ్డు వస్తే ఇరువైపు లా 9అడుగులు వదలాలి. ఈ ప్రకారం సబ్‌రిజిష్టర్ కార్యాలయానికి ఆ స్థలాన్ని రిజిష్టర్ చేయించాలి. ఈ రిజి ష్టర్ చేసిన డాక్యుమెంట్‌ను టౌన్‌ప్లానింగ్‌కు అందజేయా లి. ఆ తరువాతే టౌన్‌ప్లానింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది.

● ఈ ఫొటోను గమనించండి. ఈ వ్యక్తి ఎలా ఇళ్ల కట్టుకున్నాడో.. ఇతని ఇంటికి ఇరువైపు లా రెండు రోడ్లు ఉన్నాయి. ఇరువైపులా రోడ్డు వదిలేస్తే.. 30అడుగుల రోడ్డు, మురికి కాలువ, తాగునీటి పైపులైను తీసుకోవడా



పక్క భాగం ఒక్క అంగుళం కూడా వదలకుండా రోడ్డు ఆనుకొని కట్టిన ఇల్లు

నికి వీలుండేది. అలా కాకుండా ఇంటికి ఇరువైపులా ఉన్న రోడ్డుకు ఆనుకొని రెండు వైపులా ఒక్క అంగుళం కూడా వదలకుండా ఇల్లు కట్టేశాడు. దీని వల్ల రోడ్డు వెడల్పు చేయలేరు. పైపు లైను తీయలేరు. మురికి కాలువ తవ్వలేరు. ఇవన్నీ చేయాలంటే ఈ ఇల్లు కొట్టేయా ల్సిందే.. ఇది ఎవరి తప్పు. పక్కా మున్సిపాలిటీదే.. ఎందుకంటే రిజిస్ట్రేషన్‌లో పక్కాగా రోడ్ల వెడల్పుకు 9అడుగుల చొప్పున ఇరువైపులా వదిలి.. ఇల్లు కట్టుకున్నాడు. మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేయించిన స్థలంలో కాగితాల్లోనే రిజిష్టర్ చేయించిన స్థలం మొత్తం వదలకుండా ఇల్లు కట్టుకున్నాడు. అంటే పక్కా అక్రమ నిర్మాణమే కదా... దీనిని నియంత్రించాల్సింది మున్సిపాలిటీకి లేదా..?

● ఈ ఫొటోను గమనించండి. రోడ్డుకు పక్కాగా రిజిస్ట్రేషన్ చేయించారు. ఇందుకు సంబంధించి



మార్క్ ఇచ్చిన తరువాత రోడ్డుకు అడ్డంగా కట్టిన రెండంతస్తుల భవనం

టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్లాన్ పూర్తైన తరువాత స్థలం వద్దకు వచ్చి మార్కింగ్ రాళ్ళు వేసి ఇంత లోపలే ఇళ్ళు కట్టుకోవాలని చెప్పి ఫొటోలు తీసుకొని ఆన్‌లైన్ చేసి ఇల్లు కట్టుకోమని చెప్పారు. అంతే వెనువెంటనే మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేయించిన స్థలంలో పక్కాగా రెండంతస్తుల భవనాన్ని కట్టుకున్నాడు. ఈ భవనం రేపు రోడ్లు వెడల్పు చేయాలనుకున్న సమయంలో పడగొట్టడం సాధ్యమా...?

● పట్టణంలో కొత్తగా ఇంటి నిర్మాణాలు చేసుకోవాలంటే అంతా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఒక టెక్నీషియన్ ద్వారా ఈ ప్రక్రియను ప్రారంభిస్తారు. రాష్ట్రంలోని ఒక సాఫ్‌టెక్ అనే ప్రైవేటు సంస్థ వీటన్నింటినీ క్షున్నంగా పరిశీలిస్తుంది. ఏపీడీపీఎంఎస్ సాఫ్ట్‌వేర్‌ప్రకారం వీటిని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తారు. నూరు స్క్వేర్ మీటర్ల



ఇల్లు కట్టుకునే ముందు రోడ్డు కోసం గిఫ్ట్ కింద రిజిష్టర్ చేయిస్తున్న డాక్యుమెంటు

ఇంటి నిర్మాణాలకు మూడువేల రూపాయల చొప్పున ఆపై ఎక్కువ వెడల్పుతో ఉన్న ఇంటి నిర్మాణాలకు ఎక్కువ రేట్లతో వారు పైసలు వసూలు చేస్తారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు ఈ దరఖాస్తులను పరిశీలించి బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ ద్వారా సంబందిత స్థలం వద్దకు వెళ్ళి ఆ డాక్యుమెం ట్‌ను పరిశీలించి 30అడుగుల రోడ్డుకు ఎంత స్థలం కేటాయించారు.. అంత వరకు మార్కింగ్ ఇచ్చి ఆలోపల ఇల్లు కట్టుకోవాలని చెప్పి వెళతారు. అనుమతులు ఇచ్చిన తరువాత 15రోజుల్లోపల మొత్తం ప్రక్రియను పూర్తి చేసి కమిషనర్ పక్కా భవనం కట్టుకోవడానికి అనుమతి ఇస్తారు. ఈ విధంగా నిబంధనలు ఎవ్వరూ పాటించడం లేదు. దీని వల్ల మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేసిన స్థలంలో రోడ్డుకు అడ్డంగా అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు. ఇదేమని అడిగే వారు లేరు. అడిగితే రాజకీయ ఒత్తిడి వచ్చిందని తాము ఏమీ చేయలేమని సెలవిస్తున్నారు. గతంలో ఉన్నమాదిరే 10అడుగుల రోడ్ల వెడల్పుతోనే ఇంటి నిర్మాణాలు జరుగుతుండడంతో ఆటోలు కూడా కదిలే పరిస్థితి లేదు. మున్సిపాలిటీగా ఏర్పడినా సంబందిత అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉండటంతో ఎక్కడా రోడ్ల వెడల్పుతో కొత్త లేఅవుట్‌లు వేసి ఇంటి నిర్మాణాలు చేయడం లేదు.

తాళ్ళపాకలో పవిత్రోత్సవాలు

రాజంపేట రూరల్ : రాజంపేట మండలం తాళ్ళపాక అన్నమాచార్య ఆరాధ్యదైవాలైన చెన్నకేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులు, స్థానిక పూజారుల ఆధ్వర్యంలో చతుస్టాన అర్చన, బింభ, మండల, కుంభకుండల, ఆరాధనలు, పవిత్రప్రతిష్ఠ, పవిత్రహోమం, సాత్తుమొర కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :వివేకం

సుదర్శన్ :నేనే రాజు నేనే మంత్రి

పీవై : ఫిదా

బీఎస్: ఆనందోబ్రహ్మ

ఎన్ఎస్ఆర్: జయజానకి నాయక

శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం



ఒంటిమిట్టలో ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న కోదండరాముడు

ఒంటిమిట్ట : ఏకశిలా నగిరి ఒంటిమిట్టలోని జగదబిరాముడికి శనివారం స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కోవెలలోని శ్రీసీతారామ లక్ష్మణ సమేత మూలవరులకు ప్రధాన అర్చకులు వీణారాఘవాచార్యులు, అర్చకులు శ్రావన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పాలు, పెరుగు, పసుపు, గంధం, తేనె, కొబ్బరినీళ్ళు సుగంధ పరిమళ జలంతో అభిషేకించారు. పట్టుపీతాంబరాలు, తులసీగజమాలలు, ఆభరణాలతో ప్రత్యేక అలంకరణలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం విష్ణు సహస్ర నామార్చనలు, ఆదిత్యహృదయం, శ్రీసూక్తం, పురుషసూక్తం, హనుమాన్ చాలీసాపారాయణంతో వేదోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1000మంది వరకు భక్తులు, యాత్రికులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయ అధికారులు సంప్రదాయ ప్రకారం, పట్టుపీతాంబరాలు, పూజా సామాగ్రిని ప్రదక్షిణగా తీసుకువచ్చి స్వామి వారికి సమర్పించారు.

టీడీపీది అధికార దుర్వినియోగం

- నంద్యాలలో వైసీపీ గెలుపు ఖాయం
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నేత ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

సుండుపల్లె: తెలుగుదేశం పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడడంతోపాటు విచ్చలవిడిగా దాడులకు దిగుతోందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాధరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం స్థానిక మండల కన్వీనర్ యర్రపురెడ్డి ఆనందరెడ్డి స్వగృహంలో విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ పాలన రౌడీరాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. నంద్యాల మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డిపై తుపాకీతో కాల్పులు జరిపి వేట కొడవళ్లతో దాడికి యత్నించడం అధికార దుర్వినియోగం కాదా అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే గెలుపు తథ్యమన్నారు.

వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాల పథకాలను ఇంటింటికి తీసుకెళ్లేందుకు బూత్‌స్థాయి కమిటీ నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అజం తమ్మ, జడ్పీటీసీ హకీంసాబ్, వైసీపీ నాయకులు క్రిష్ణంరాజు, చింటు, కరీంబాషా, ఉపసర్పంచ్ సిరాజుద్దీన్, కోఆప్షన్ సభ్యుడు ఇర్ఫాన్, బ్రహ్మానందం, బాబురెడ్డి ఉన్నారు.

మొక్కల పరిరక్షణ అందరి బాధ్యత

సిద్దవటం : మొక్కల పరిరక్షణ అందరి బాధ్యత అని డీఆర్‌వో పరుశురాముడు పేర్కొన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా శనివారం భారతి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా డీఆర్‌వో మాట్లాడుతూ వనం-మనం వన్యప్రాణులను సంరక్షించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా భాగస్వాములు కావాలన్నారు. మొక్కల సంరక్షణకు సహకరిస్తామంటు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం భారతి పాఠశాలల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖాధికారి ఐషియా, పాఠశాలల ప్రతినిధులు ముక్కర వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కొలువు దీరిన గణనాథుడు



ఒంటిమిట్టలోనిలో పూజలందుకుంటున్న గణనాథుడు, డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

ఒంటిమిట్ట : మండలంలోని పల్లెసీమల్లో వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం గణనాథులు కొలువుదీరారు. ఒంటిమిట్టలోని మెయిన్‌బజార్, వివేకానందనగర్, కల్లావీది, మాడా వీధులతో పాటు దళితవాడల్లో 7వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేశారు. అలాగే కొత్తమా.ధవరం, మంటపంపల్లెతో పాటు దాదాపు అన్ని పల్లెల్లో సుమారు 50వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. ఈ సందర్భంగా గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు. అలాగే ప్రతి ఇంటిలో గణనాథుని ప్రతిమలను కొలువుదీర్చి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఇక గణేష్ ఉత్సవాలను మూడు నుంచి ఐదు రోజుల పాటు నిర్వహిస్తుండటంతో పల్లె సీమల్లో పండుగ వాతావరణం నెలకొంది. గణేష్ మండపాల వద్ద శనివారం దాతల సహకారంతో విరివిగా అన్నదానాలు, ఉట్టిపోటీలు నిర్వహించారు. గణనాథుని విగ్రహాలను ఒంటిమిట్ట చెరువులో పాటు సమీప పెన్నానదిలో నిమజ్జనం చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సిద్దవటంలో ఘనంగా పూజలు

సిద్దవటం : వినాయక చవితి పర్వదినం సందర్భంగా శుక్రవారం మండలంలో వాడవాడలలో వినాయకుని విగ్రహాలు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. సిద్దవటం దిగువపేట గాంధీ వీధిలో, బజారువీధిలో ఎగువపేట, ఆకులవీధి, పోలీసులైను, కుమ్మపాలెం, జంగాలపల్లె, వెలుగుపల్లె, ఎస్.రాజంపేట, వంతాటిపల్లె, జ్యోతి, పొన్నవోలు, బెటాలియన్, బాకరాపేట, మాధవరం-1, పార్వతీపురం, వెంకటేశ్వరపురం 1, 2, 3వార్డు, ఉప్పరపల్లె, సాయినగర్; శాకరాజుపల్లె, నేకనాపురం, బొగ్గిడివారిపల్లె, నిర్మల్, గిరికాలనీ, మాచుపల్లె, టక్కోలు, మరికొన్ని గ్రామాలలో భక్తులు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. స్వామి వారికి గణపతిపూజలు, పున్యాహవచనం, పంచామృతాభిషేకం తదితర రకాల పూజలు చేశారు. వినాయక చవితి రోజు భక్తులు ప్రసాదాలు పంపిణీ చేశారు. సిద్దవటం మండల వ్యాప్తంగా దాదాపు 70వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసినట్లు పోలీస్‌స్టేషన్‌లో నమోదైంది.

పలుచోట్ల అన్నదానాలు - ఉట్టికొట్టే కార్యక్రమాలు



నందలూరులో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

నందలూరు : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పలు వాడల్లో గణనాథున్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రెండో రోజైన శనివారం నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద పెద్దఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. ఆర్‌ఎస్‌రోడ్డులోని ఎన్‌టీఆర్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద విగ్రహ దాత బి.వి.కృష్ణయ్య కుటుంబ సభ్యులు సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తోటపాలెంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద చాంతి హరి, ఆనాల మధు, బెస్తబాబు ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఇక్కట ఉట్టి విజేతకు బోగాపతి శివశంకర్‌లు బహుమతిని అందజేశారు. నాగిరెడ్డిపల్లె గ్రామంలో కోర్టు వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మంటపం వద్ద ఐకేపీఎస్ నాయకులు పోతురాజు మస్తానయ్య ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ ఉట్టివిజేత మనోజ్ కుమార్, సర్పంచ్ శివప్రసాద్ 2116 రూపాయలు అందజేశారు.

పొంగుతున్న పెన్నా.. అన్నమయ్యకు వరద

- వరద నీటిని పరిశీలించిన డీఎస్పీ ఇతర ఉన్నతాధికారులు
- బోరుబావుల్లో పెరిగిన నీటి మట్టం.. పంటలకు లాభం



అన్నమయ్య జన్మస్థలి తాళ్ళపాక చెరువు నీటితో కళకళలాడుతున్న దృశ్యం, పెన్నానది ఉధృతిని పరిశీలిస్తున్న డీఎస్పీ రాజేంద్ర

రాజంపేట : రాజంపేట డివిజన్‌లో ప్రస్తుత వర్షాల వల్ల ప్రయోజనం చేకూరుతోంది. జిల్లాకు తల్లిలాంటి పెన్నానది భారీగా వరద నీటితో పొంగిప్రవహిస్తోంది. రాజంపేట ప్రాంతానికి వరప్రసాదిని అయిన అన్నమయ్య ప్రాజెక్టులో ఇప్పుడిప్పుడే వరదనీరు చేరుతోంది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల వల్ల నిన్నటి వరకు బోసిపోయిన పెన్నానది శనివారం భారీనీటితో పరవళ్ళు తొక్కుతోంది. దీంతో సిద్దవటం, అట్లూరు, కడప జిల్లాలోని ఇతర ప్రాంతాల వారు ఆనంద పడుతున్నారు. ఒక్క సారిగా ఈ ప్రాంతంలో వ్యవసాయ సాగు జోరందుకోనుంది. అదే క్రమంలో అన్నమయ్య ప్రాజెక్టులో ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల వల్ల శనివారం నాటికి 1500క్యూసిక్కుల నీరు ప్రాజెక్టులో చేరుతోంది. వర్షం పెరిగితే ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చే అవకాశం ఉంది. సుమారు 20 సంవత్సరాలుగా ఎప్పుడూ లేని విధంగా ఆగస్టులోనే వర్షాలు కురవడం ఈ ప్రాంతానికి శుభపరిణామం. ప్రతి ఏడాది సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో వర్షాలు పడటం జరుగుతుంది. అలా కాకుండా 20ఏళ్ళ తరువాత తొలిసారిగా ఆగస్టులోనే ఈ ప్రాంతంలో ఒక మోస్తరు వర్షాలు కురవడంతో అందరికీ ప్రయోజనం చేకూరుతోంది. 15 రోజుల కిందట వరకు తాగునీటికి తల్లడిల్లే పరిస్థితి. వర్షం వల్ల ఒక్క సారిగా బోరు బావుల్లో భూగర్భజలాలు భారీగా పెరిగాయి. అనేక చెరువులకు కొద్దిపాటి నీరు చేరింది. అన్నమయ్య జన్మస్థలి తాళ్ళపాక వద్ద చెరువు నీటితో కళకళలాడుతోంది. అదే విధంగానే అనేక చెరువుల్లో కొద్దిపాటి నీరు చేరి కళకళలాడుతున్నాయి. మరికొద్ది వర్షం పడితే భారీగా నీరు వచ్చే అవకాశం ఉంది. ఇక పోతే గుంజన, చెయ్యేరు, పాములేరులకు నీరు రాకపోయినా గుంతల్లో అక్కడక్కడ నీరు చేరాయి. దీని వల్ల పశువులకు మేలు చేకూరుతోంది. ఇక పోతే ఈ వర్షం వల్ల అన్ని పంటలకు ప్రయోజనం చేకూరుతోంది. వరి, బొప్పాయి, పసుపు, అరటి పంటలకు ఈ వర్షాలు బాగా కలిసి వస్తున్నాయి. బోరుబావుల కింద వెనువెంటనే వరిని పండించడానికి రైతులు సిద్ధమయ్యారు. ఈ విధంగా ఈ వర్షాలు ఈ ప్రాంతంలో అటు రైతాంగానికి, ప్రజలకు బాగా కలిసి వస్తోంది.

పెన్నానదిని పరిశీలించి డీఎస్పీ

పెన్నానదికి ఒక్క సారిగా వరద నీరు రావడంతో రాజంపేట డీఎస్పీ రాజేంద్ర, ఒంటిమిట్ట సీఐ రవికుమార్, ఎస్‌ఐలతో పాటు నది వద్దకు వచ్చి వరదనీటిని పరిశీలించారు. అదే విధంగా గణేష్ నిమజ్జనం సందర్భంగా నది వద్ద నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాచర్యలు తీసుకోవాలని డీఎస్పీ సీఐ, ఎస్‌ఐలను ఆదేశించారు.

నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

సిద్దవటం : సిద్దవటం పెన్నానది వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లు శనివారం రాజంపేట డీఎస్పీ రాజేంద్ర శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్నానది హైలెవల్ వంతెనపై నుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా పెన్నానది వద్ద విద్యుత్ దీపాలు బోట్లు గజఈతగాళ్ళు, రోపులను ఏర్పాటు చేసుకోవాలని సిద్దవటం ఎస్‌ఐ అరుణ్‌రెడ్డికి సూచించారు. ఒంటిమిట్టసీఐ రవికుమార్, ఏఎస్‌ఐ చెన్నయ్య పాల్గొన్నారు.

బ్రాందీషాపులో చోరీ

ఓబులవారిపల్లె : మండలం లోని చిన్నవోరంపాడు దీక్షిత వైన్స్ షాపులో దుండగులు చోరీకి పాల్పడ్డారు. గురువారం అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు షాపుకు తాళాలు పగలగొట్టి 10వేల రూపాయలు నగదు, 10వేల రూపాయలు మద్యాన్ని చోరీ చేసినట్లు తెలిపారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

హత్యకేసును ఛేదించిన పట్టణ పోలీసులు



వివరాలు తెలియజేస్తున్న రాజంపేట పట్టణ పోలీసులు

రాజంపేట టౌన్ : పట్టణంలో ఈ నెల 8వ తేదీన ఈడిగపాలెంలో జరిగిన షాజహాన్ హత్య కేసును పట్టణ పోలీసులు ఛే దించారు. హత్యకు ప్రధాన నిందితుడైన గౌస్‌బాషాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు పట్టణ సీఐ మురళీ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్తి తగాదా అంశంపై చిన్నాన్న, పెదనాన్న బిడ్డల గొడవల కారణంగా ఈ సంఘటన చోటుచేసుకున్నదని తెలిపారు. అయితే గౌస్‌బాషా షాజహాన్‌పై పిడిగుద్దులు గుద్దడంతో కుప్పకూలిపోయి తరువాత మృతి చెందారని ప్రాథమిక సమాచారం. పోలీసుల విచారణ నేపథ్యంలో ప్రధాన నింధితుడిగా గౌస్‌బాషాను కేసు నమోదు చేయడం జరిగిందని, ఇందులో భాగంగానే మరో నలుగురిపై మోపబడిన కేసుపై కూడా విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసులో ప్రధాన నింధితుడిగా ఉన్న గౌస్‌బాషాపై విచారణ సాగిందని, ఇతనిపైనే పూర్తిసాక్ష్యాధారాలు ఉండటం వల్ల అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. సమావేశంలో రాజంపేట పట్టణ ఎస్‌ఐ గోపాల్, సత్యనారాయణ, కానిస్టేబుల్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మేల్కొనకపోతే ముప్పే



నదిని తలపిస్తున్న ఆర్టీసీ బస్టాండుకు వెళ్లే దారి

కడప, సెవెన్‌రోడ్స్

జిల్లా అధికారులు, కార్పొరేషన్ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు మేల్కొనకపోతే కడప నగరం భవిష్యత్తులో తీవ్ర వరదముప్పును ఎదుర్కొనే అవకాశం లేకపోలేదు. ఓ మాదిరి వర్షం కురిసినా నగరంలో ఎక్కడిక్కడ పలు ప్రాంతాలు మునిగిపోతున్నాయి. వర్షం వెలిసిన వారం రోజులు దాకా వరద నీరు ఆవిరి కావాల్సిందే తప్ప ఎటూ మళ్లించే అవకాశం లేని పరిస్థితి. కడప మున్సిపాలిటీ నగరపాలక సంస్థగా రూపాంతరం చెంది 12 ఏళ్లు దాటింది. రెండోపాలక వర్గం పాలన కొనసాగిస్తోంది. నగరపాలక సంస్థ పేరుమాత్రం ఘనంగా వున్నా ఇక్కడి మౌలిక వసతులు చూస్తే కుగ్రామాన్ని తలపిస్తున్నాయి. ఆక్రమణలు.. అడ్డదిడ్డమైన నిర్మాణాలతో మురుగు కాలువలు పూర్తిగా మూసుకుపోయి మురుగునీరు పారకుండా రోడ్డుపైనే నిలిచిపోయి మురుగుకుంటల్లా మారాయి. దీనికి వర్షపునీరు తోడైంది. దీంతో మడుగులను తలపిస్తున్నాయి. ఈ ప్రాంతం ఆ ప్రాంతమని కాకుండా నగరంలోని అన్ని ప్రాంతాలలో ఇలాంటి పరిస్థితి కనిపిస్తోంది. లక్షలకు లక్షలు పోసి కొండల్లాంటి కల్వర్టులు నిర్మిస్తున్నారే తప్ప అందులో నుంచి నీరు పారేందుకు చేపట్టాల్సిన చర్యలు మాత్రం గాలికి వదిలేయడంతో మురుగునీరు పారడం లేదు. రెండు రోజుల వర్షానికే కడప నగరం జలమయమైందంటే నీరు బయటకు వెళ్లలేకపోవడమే కారణమని ఘంటాపథంగా చెప్పవచ్చు.

నగర పరిధి దాటిపోని డ్రైనేజీ నీరు

కడప నగర ప్రాంతంలోని మురుగు, వర్షపునీరు వెళ్లేందుకు డ్రైనేజీలు ఏర్పాటు చేశారు. ఈ డ్రైనేజీల ద్వారా చిన్నచౌకు, నకాష్, అప్సర సర్కిల్ నుంచి కేసీకెనాల్‌కు, ఇతర ప్రాంతాల నుంచి బుగ్గవంకలోకి ఆ నీరు వెళ్లాల్సి వుంటుంది. అలా వెళితే ఎలాంటి సమస్య లేదు. అయితే కోటిరెడ్డిసర్కిల్ నుంచి అప్సర సర్కిల్ వరకు 8 అడుగుల లోతున్న పెద్ద డ్రైనేజీ వుంది. అయితే ఈ డ్రైనేజీ ద్వారా మురుగు, వర్షపునీరు కేసీకెనాల్ వరకు వెళ్లడం లేదు. కారణం ఆక్రమణలే. అంతేకాక అడ్డదిడ్డంగా నిర్మించిన నిర్మాణాలతో ఇంత పెద్ద డ్రైనేజీలో 75 శాతం పూడిపోయిందంటే ఆశ్చర్యం వేసినా పచ్చినిజం. అదే కాక పాత చిన్నచౌకు పోలీసుస్టేషన్ వద్ద నుంచి అప్సర సర్కిల్ నుంచి రాజంపేట బైపాస్ వరకు నిర్మించిన పెద్ద డ్రైనేజీలోకి నీరు వెళ్లాల్సి వుంటుంది. అయితే మధ్యలోనే అక్రమ కట్టడాల వల్ల ఆ నీరు అక్కడే నిలిచిపోయి నివాసగృహాల్లోకి వెళుతున్నాయి.

నివాస గృహాల్లోకి నీళ్లు

మురుగుకాలువల ద్వారా నీరు పారకపోవడంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నగరంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారులు కూడా జలమయమయ్యాయి. దీంతో అనేక ప్రాంతాల్లో నివాస గృహాల్లోకి నీరు చేరింది. ఇక ప్రధాన రహదారుల్లో అయితే మోకాలి లోతు నీరు నిలిచి వాహనదారులు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదు. వర్షం తెరపించి 24 గంటలైనా ఇప్పటికి అన్ని ప్రాంతాల్లో నీరు కుంటల్లా వుందంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు.

మేల్కొనకపోతే కడప నగరం మునకే

ఇప్పటికైనా అధికారులు, నగరపాలక సంస్థ పాలకవర్గం స్పందించి డ్రైనేజీలపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ నిర్మాణాలు తొలగించి పెద్ద పెద్ద డ్రైనేజీలు నిర్మించకుంటే ముప్పు తప్పదు. రెండు రోజుల వర్షానికే జలమయమైన కడప నగరం మరికొన్ని రోజులు వర్షం కురిసిందంటే మునక తప్పని ప్రమాదంలో వుంది. అధికారులు ఉదాసీనత వదిలి కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా వుంది. పాలక ప్రతిపక్ష, ప్రజాసంఘాలు ఈ అంశంపై స్పందించాలి.

చర్యలు తీసుకుంటున్నాం.. త్వరలో పరిష్కరిస్తాం

చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, నగర కమిషనర్

కడప నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేషన్ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని మురుగునీరు, వర్షపునీరు వెళ్లేందుకు నిర్మించిన మురుగుకాలువల్లో పూడికలు తీసి వెడల్పు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. కాగా చిన్నచౌకు, నకాష్, అప్సర సర్కిళ్ల ద్వారా మురుగునీరు కేసీకెనాల్‌లోకి వెళ్లేపనిని ఇరిగేషన్ శాఖ చేపట్టాల్సి వుంది. అక్కడి పొలాల్లో నీరు నిలిచిపోతోంది. డ్రైనేజీలు ఏర్పాటు చేస్తే సౌలభ్యంగా వుంటుంది. హీరోహోండా షోరూం నుంచి జోయలుక్కాస్ జ్యువెలరీ వరకు వున్న డ్రైనేజీని విస్తరించనున్నాం. దీంతో రెండు వైపులా వర్షం మురుగునీరు సులభంగా బయటకు వెళ్లిపోతుంది. బుగ్గవంకలోకి కలపాలంటే ఆర్థికంగా చాలా ఖర్చుపెట్టాల్సి వుంది. రోడ్లు భవనాల శాఖ అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని కడప నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి అన్నారు.

వానావరుణం

కడప, సెవెన్‌రోడ్స్

జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా తడిసి ముద్దయింది. కుందూ నదికి భారీగా వరదనీరు వచ్చి చేరింది. అలాగే అన్నమయ్య ప్రాజెక్టుకు 1500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. కుందూ నీటిని కేసీకెనాల్‌కు మళ్లించడంతో కేసీకెనాల్ పరీవాహక ప్రాంతంలోని చెరువులు నింపేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. కడప నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు మడుగులను తలపిస్తున్నాయి. మురుగుకాలువల ఆక్రమణల వల్ల పలు ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచిపోయి కుంటలుగా మారాయి. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండు, ఆర్‌ఎం కార్యాలయం, మృత్యుంజయకుంట, చిన్నచౌకు, జయనగర్‌కాలనీ, శంకరాపురం, ఎన్జీవో కాలనీ తదితర ప్రాంతాలలో నీటి కుంటలు దర్శనమిస్తున్నాయి. బుధవారం రాత్రి నుంచి ప్రారంభమైన వర్షం అప్పుడప్పుడు తెరపించినా పలుమార్లు భారీస్థాయిలో కురుస్తూ వచ్చింది. శనివారం సాయంత్రం కూడా ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయాయి. పాదచారులు, వాహనదారులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాయచోటి పట్టణంలో శుక్రవారం తెల్లవారు జామున గోడ కూలి నాలుగేళ్ల రిజ్వానా అనే బాలిక మృతి చెందింది. కుందూ నదికి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో రాజోలి ఆనకట్ట వద్ద నుంచి వరదనీటిని కేసీకెనాల్‌కు మళ్లిస్తున్నారు. దీంతో పలు చెరువులు నింపేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు.

రాజుపాళెం మండలంలోని పలు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తొండలదిన్నె - టంగుటూరు మధ్యలో కాజ్‌వేపై వరదనీరుపారుతోంది. అలాగే రాజుపాళెం - వెంగళాయపల్లె మధ్యలో చిన్నవంక ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆయా ప్రాంతాల్లో వరదనీటి కారణంగా రాకపోకలకు అంతరాయం కలిగింది. దువ్వూరు చెరువుకు భారీగా వర్షం నీరు చేరింది. పాపాగ్ని నదికి కూడా వరదనీరు వచ్చి చేరుతోంది. పులివెందులలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. రాజంపేట నియోజకవర్గంలో వున్న అన్నమయ్య ప్రాజెక్టుకు 1500 క్యూసెక్కుల వరదనీరు చేరింది. పెన్నానది పొంగి ప్రవహిస్తోంది. దీంతో జిల్లా అంతటా వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉద్యానవన పంటల రైతుల్లో ఉత్సాహం నెలకొని పొలం పనులకు సన్నద్ధమవుతున్నారు.




రాజుపాళెం మండలం తొండలదిన్నె - టంగుటూరుల మధ్య కాజ్‌వేపై పారుతున్న వరదనీరు

గల్ఫ్ బాధితురాలు కృష్ణవేణి నేడు స్వస్థలానికి రాక

రాజంపేట

గల్ఫ్ బాధితురాలు కృష్ణవేణిని ఆదివారం స్వస్థలానికి రానుంది. పేదరికంతో మగ్గుతున్న ఆమె మూడేళ్ళ కిందట సౌదీ వెళ్ళి తనకు అక్కడి బాష రాకపోవడంతో ఓ కేసులో ఇరుక్కొని మూడేళ్ళ నుంచి అక్కడి జైల్లో మగ్గిన విషయం విదితమే. కృష్ణవేణి ఎట్టకేలకు ఆదివారం ఇంటికి చేరనుంది. దీంతో వారి కుటుంబ సభ్యుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. పుల్లంపేట మండలం మల్లెంవారిపల్లెకు చెందిన పుటిక కృష్ణవేణి మూడేళ్ళ కిందట సౌదీ దేశానికి వెళ్ళింది. అక్కడికి వెళ్ళిన తరువాత ఇంటిలో ఓ సేట్ ఇంటి గొడవల్లో వారి కుమార్తె ఆసుపత్రిలో చావుబతుకుల మధ్యకొట్టుమిట్టాడుదుంటే ఆమెకు రక్షణగా ఈమె నియమితురాలైంది. అయితే ఆమె అనారోగ్యంతో మృతిచెందింది. ఆ కేసును ఈమెపై మోపారు. ఈ కేసు విషయంలో తన తప్పిదమేమీ లేదని కోర్టులో తెలపడానికి అక్కడి భాష రాకపోవడంతో మూడేళ్లపాటు జైలులోనే మగ్గిపోయింది. పదమూడేళ్ళ వయసులోపల ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు ఉన్న ఈమె బిడ్డలు అప్పటి నుంచి అనాధలైయ్యారు. ఆమె వెళ్ళే సమయంలో ఆఖరి సంతానమైన మగబిడ్డ పురిటిబిడ్డ. ఆమె అత్తామామలు పుటిక తిరుపాలు, ఎల్లమ్మ, ఆమె తల్లి, ఆమె ముగ్గురి బిడ్డలు, భర్త రాజేంద్రప్రసాద్, బిడ్డ భానుప్రకాష్ ఆమె కోసం కళ్ళల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూసి.. ఎదురు చూసి.. ఏడ్చి.. ఏడ్చి... ఏమీ చేయలేక నిస్సహాయులయ్యారు. మూడేళ్ళు ఇలాగే గడిపారు. ఇంతలో ఆమె శిక్ష ముగిసే సమయంలో అదే జైల్‌లో మరో మహిళ హత్యకు గురికావడంతో ఇక తాను కూడా వస్తానో.. రానోనని మామ తిరుపాలుకు తెలపడంతో ఆ కుటుంబం ఆమె వస్తుందో రాదోనని తీవ్ర వేదనకు గురై సొమ్మసిల్లిపోయారు. ఈవిషయాన్ని 'ఆంధ్రజ్యోతి' పతాక శీర్షికన కథనాలు ప్రచురితం చేయడంతో ఎట్టకేలకు అధికారగణం స్పందించింది. ఆంధ్రజ్యోతి గల్ఫ్‌ప్రతినిధి సౌదీలో స్పందించి ఆమెకు అన్ని విధాలా అండగా ఉన్నారు. గంగాధర్ అనే ఇక్కడి ఎన్‌ఆర్‌ఐ స్పందించి ఆమెకు అండగా ఉండి సుమారు 22 వేల పైబడి విమాన టికెట్టును కొనుగోలు చేయించి ఆమెకు ఆసరాగా నిలవడంతో ఆమె సునాయాసంగా ఇంటికి రావడానికి మార్గం సుఖమైంది. ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాల మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో, సాంఘిక సంక్షేమ శాఖాధికారులు అందరూ స్పందించి వారికి ఆసరాగా నిలబడ్డారు. లయన్స్ క్లబ్, విజన్‌సంస్థ... ఇలా అనేక మంది వారికి అండగా నిలవడంతో పాటు ఆర్థిక సహాయాన్ని, ఇతర సహాయాన్ని అందజేయడంతో వారి బిడ్డల్లో ఆనందం వెల్లివిరిసింది. శనివారం ఉదయం సౌదీ నుంచి ముంబైకు చేరిన కృష్ణవేణి ముంబై-చెన్నై దాదర్ ఎక్స్‌ప్రెస్‌లో రాజంపేటకు ఆదివారం రానుంది. ఈ సమయంలో కృష్ణవేణి మామ పుటిక తిరుపాలు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రజ్యోతి మేలును.. జన్మజన్మలకు మర్చిపోలేమని, ఆంధ్రజ్యోతి వర్ధిల్లాలంటూ... కీర్తించారు.



నంద్యాల ఉప ఎన్నిక ఫలితంతో వైసీపీ ఖాళీ

● 20 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలువబోతున్నాం : టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు

కడప, సెవెన్‌రోడ్స్ : ఎక్కడా ఎప్పుడూ లేని విధంగా ఓ ప్రతిపక్ష నేత దాదాపు 15 రోజుల పాటు ఒకే నియోజకవర్గంలో తిష్ట వేసి ప్రచారం చేయడం జరగలేదు. ఉనికి కోసం ఉలికిపాటుపడుతున్న వైసీపీ అధ్యక్షుడు జగన్ అలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడ్డారు. ముఖ్యమంత్రిని అసభ్యపదజాలంతో దూషిస్తూ తన నైజాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో నంద్యాల ప్రజలు ముందు నుంచే అభివృద్ధికి పట్టం కట్టాలని నిర్ణయించుకున్నారని జగన్ వ్యవహారశైలి చూసి మరింత కసితో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు) అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ 20 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలువబోతున్నదని జోస్యం చెప్పారు. దీంతో వైసీపీ ఖాళీ కావడం తథ్యమన్నారు. ఆయన శనివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నిక రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు రెఫరండమని ప్రతిపక్ష నేత జగన్ స్వయంగా ప్రకటించారని మరి నంద్యాల ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించబోతున్నదని అంటే జగన్ పరోక్షంగా టీడీపీ ప్రభుత్వ పనితీరును అంగీకరించినట్లేనన్నారు. నంద్యాల ఉప ఎన్నిక బాహుబలి-1 అయితే కాకినాడ కార్పొరేషన్ ఎన్నిక బాహుబలి-2 అని, 2019 అసెంబ్లీ ఎన్నికలు బాహుబలి-3 అని, దీంతో అన్నింటా విజయం టీడీపీదేనన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న వాస్తవాలు తెలుసుకున్న నంద్యాల ప్రజలు జగన్ ఎన్ని జిమ్మిక్కులు, కుయుక్తులు పన్నినా లొంగలేదని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అయిన టీడీపీకి అనుకూలంగా ఓటు వేసిన సంగతి స్పష్టమైందన్నారు. భూమా నాగిరెడ్డి బతికుండగానే నంద్యాల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు ముఖ్యమంత్రికి అందజేశారని ఆ మేర పనులు చేపట్టారే తప్ప ఎన్నికల కోసం కాదన్న సంగతి నంద్యాల ఓటరు తీర్పుతో తేటతెల్లం కానున్నదన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

జగన్ పదజాలం, వ్య వహారశైలి బాటలోనే ఆయన పార్టీ నాయకులు, శ్రేణులు నడుస్తున్నారని అందుకు రోజా వాడిన భాష నిదర్శనమన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి న పిల్లలపై అనాగరిక రీతిలో ఆరోపణలు చేయ డం రోజా లాంటి మహిళలకే తగినదన్నారు. ఆమె వ్యవహారశైలిని మహిళలు అసహ్యించుకుంటున్నారని అయినా రోజా చరిత్ర రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ఇచ్చిన హామీలు సహా చెప్పని ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం టీడీపీ అని సెప్టెంబరు 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ఇంటి ఇంటా తెలుగుదేశం కార్యక్రమంలో ఈ వివరాలను ప్రజలకు తెలుపుతామన్నారు. సమావేశంలో టీడీ పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోవర్ధన్‌రెడ్డి, టీడీపీ నాయకుడు దుర్గాప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆరిపుల్లా, టీడీపీ నగర కమిటీ అధ్యక్షుడు జిలానీ బాష, టీడీపీ నాయకులు లక్ష్మీరెడ్డి, అమీర్‌బాబు, బాలక్రిష్ణయాదవ్, సుబాన్‌బాష, బుఖారి, ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు పీరయ్య, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ విశ్వనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితులను దళాధిపతులుగా చేస్తా : మంత్రి ఆది

జమ్మలమడుగు రూరల్: దళితులను దళాధిపతులుగా చేస్తానని, పరిశుభ్రత లేకుంటే అయ్యవారికైనా మినహాయింపు లేదని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి సి.ఆదినారాయణరెడ్డి అన్నారు. శనివారం ఉదయం జమ్మలమడుగు మండలంలోని రాజీవ్‌నగర్ కాలనీ సమీపాన ప్రధానమంత్రి ఆవాజ్ యోజన, ఎన్టీఆర్ నగర్ పథకానికి మంత్రి, చైర్‌పర్సన్ తులసి, కమిషనర్ లక్ష్మీరాజ్యం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కులం అనేది శుభ్రత అని, శుభ్రత లేకుంటే రోగాలు వస్తాయన్నారు. తాను ఆగస్టు 15వ తేదీ ప్రభుత్వ ఆస్పత్రిలో మాట్లాడిన మాటలు దళితులు బాగుండాలనే చెప్పానన్నారు. చదువురాని విలేకరులు వక్రీకరించారు. కులం కన్నా శుభ్రతే గొప్పదన్నారు. ధర్మం లేదని, అధ ర్మం మాత్రం నాలుగు పాదాలపై నడుస్తోందన్నారు. డబ్బుల కోసం అయితే రాత్రంతా జాగారం చేస్తారని, కాపలా ఉంటారని, ఇళ్లు కట్టించుకోవడానికి మాత్రం ముందుకు రారన్నారు. జిల్లాలో 8 మున్సిపాలిటీలకు గాను నాలుగు చోట్ల మాత్రమే పీఎంఏవై, ఎన్టీఆర్ పథకం మంజూరైందన్నారు. జమ్మలమడుగులోని పేదల కోసం తాను కష్టపడి ఇళ్ల నిర్మాణానికి గట్టిగా కృషి చేశానన్నారు. ఈ పథకంలో మూడు రకాలుగా ఇళ్లు నిర్మిస్తారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులకు రూ.3 లక్షలు ఉచితంగా ఇస్తోందన్నారు. అదే దేవగుడికానీ గూడెం చెరువు కానీ అయితే రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తారన్నారు. గృహాల మంజూరు కూడా మహిళలకు మాత్రమేనని, వారి భర్తలు అయితే ఇళ్లు అమ్ముకుంటారని, అందుకే మహిళల పేరు మీదనే ఇళ్లు ఇవ్వాలని చెప్పానన్నారు. ప్రభుత్వం పేద మ హిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని, వారి అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. జమ్మలమడుగులో డ్రైనేజీ మరమ్మతుల కోసం రూ.68 కోట్లు మంజూరు చేయించానన్నారు. ఛైర్‌పర్సన్ తులసి మాట్లాడుతూ రాజీవ్‌నగర్‌కాలనీ ప్రాంతంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. త్వరలో కాలనీని నగర పంచాయతీలోకి విలీనం చేసుకుంటామన్నారు. అప్పుడు మరిన్ని వసతులు వస్తాయన్నారు. జమ్మలమడుగులో 1415 ఇళ్లు మంజూరు కాగా అందులో 500పైగా ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, సయ్యద్, మహమ్మద్‌రఫీ, తదితర నాయకులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న మంత్రి ఆదినారాయణరెడ్డి, చైర్‌పర్సన్ తులసి

పరవళ్ళు తొక్కుతున్న పెన్నానది

సిద్దవటం : సిద్దవటం పెన్నానది గురువారం వరకు నీరు లేక ఎడారిని తలపించింది. నేడు పెన్నానది పరవళ్ళు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తోంది. గత ఏడాది కూడా వినాయక చవితి మూడు రోజుల వరకు పెన్నానదిలో నిమజ్జనానికి నీరు లేవు. అనంతరం వినాయకుని నిమజ్జనం 7 రోజులకు పెన్నానది పరవళ్ళు తొక్కింది. అలాగే ఈ ఏడాది కూడా పెన్నానదిలో నిమజ్జనానికి నీరు లేవని భక్తులందరూ బాధపడుతుండగా వినాయక చవితి మొదలై మూడు రోజులు నిమజ్జనానికి ఎట్టకేలకు పెన్నాలో జలకళ సంతరించుకుంది. పెన్నానదికి దాదాపు అట్లూరు మండలం, సిద్దవటం మండలానికి సంబంధించిన భారీ విగ్రహాలతో పాటు అన్ని విగ్రహాలు సిద్దవటం పెన్నానదికి చేరుతాయి. సిద్దవటం మండలంలోని మాధవరం-1, 2, 3 వార్డు, ఉప్పరపల్లె, సాయినగర్, మాధవరం-1, దిగువపేట, భాకరాపేట, లింగంపల్లె, కడపాయపల్లె, మాచుపల్లె, టక్కోలు, శాంతినగర్, నేటిగారిపల్లె, జ్యోతి, కడపటౌన్, సబ్‌జైలు, ఆటోనగర్, రిక్షా కాలనీ తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వైభవంగా ఊరేగింపుతో పెన్నానదికి చేరుకుని ఘనంగా నిమజ్జనం చేస్తారు.


ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్నానది

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు. - మేనేజర్

తెలుగు తేజానికి ఘన స్వాగతం



ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ స్తంభించింది.



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



డప్పుమేళాలతో స్వాగతం



థింసా నృత్యాలతో స్వాగతం




ర్యాలీలో హైలెట వినాయక వేషధారణ



భారీ జెండాలతో అట్టహాసంగా...



కడప ఎన్జీవో కాలనీ రత్నసభాపతి రోడ్డులో
భక్తుల పూజలందుకున్న విఘ్నేశ్వరుడు



సీపీబ్రౌన్ గ్రంథాలయం దగ్గర
భక్తుల పూజలందుకున్న వినాయకుని విగ్రహం



కడప రాజారెడ్డివీధి పోస్టల్ కాలనీలో
చవితి పూజలందుకున్న వినాయకుని విగ్రహం



వినాయక చవితి వేడుకల్లో
ఎమ్మెల్యే అంజద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు

బ్రహ్మా.. విష్ణు... పరమేశ్వర రూపా...

లంబోదర నమోస్తుతే...

కడపలో వీధివీధిన కొలువై భక్తుల పూజలందుకున్న వినాయక విగ్రహాలు



బాలాజీనగర్‌లోని వినాయక విగ్రహం వద్ద
ప్రత్యేక పూజలలో కమిటీ సభ్యులు



కడప ఆర్టీసీ బస్టాండ్ వద్ద సాయి అపార్ట్‌మెంట్‌లో పూజలందుకుంటున్న చవితి గణపతి



కడప ఎన్జీవో కాలనీలో వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న
టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు తదితరులు



కడప ఏడురోడ్ల కూడలిలో...

వినాయక చవితి పర్వదినాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కడప నగరంలోని ప్రధాన కూడళ్లలో, వీధివీధినా ఏర్పాటుచేసిన రంగు రంగుల విగ్రహాలు దర్శించుకున్న ప్రజలు భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహించారు.



నాగరాజుపేటలో వినాయక పూజలో పాల్గొన్న టీడీపీ నాయకుడు హరిప్రసాద్



కడప విజయదుర్గా కాలనీలో ఏర్పాటు చేసిన
వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు



అక్కాయపల్లె సాయిబాబా గుడి వద్ద
పుట్ట యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన వినాయకుడు



ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్‌ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్‌ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా



వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లను టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 x 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1)766 (2)925 (3)988 (4)784 (5)None of these
2. What is the number of females working in the HR department?
(1)458 (2)428 (3)436 (4)400 (5)None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1)8 : 19 (2)18:7 (3)14 : 15 (4)17:8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1)₹1583 (2)₹1789 (3)₹1600 (4)₹1683
(5)None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1)40 (2)400 (3)5040 (4)2520
(5)None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1)0 (2)1 (3)4 (4)3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1)₹ 25,200 (2)₹ 28,800 (3)₹ 31,200
(4)₹ 32,200 (5)₹ 34,280

Direction (11-15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \ge y$ (3) $x < y$ (4) $x \le y$
(5) x = y or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^2 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^2$
II. $4y^2 = -(589 + 4) + 5y^2$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} + 9) = 169 + x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 + y^{1/2}$

Answers With Explanation

(1-5):

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$
2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$
3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$
4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department
5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$
6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683
7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$
8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, $P(E) = \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$
9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten's place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.
10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
$= 150000 \times 5 + 450000 \times 7 =$ ₹ 39,00,000
Total investment made by Lucky
$= 625000 \times 7 =$ ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
$= 3900000 : 4375000 : 500000\,a$
$= 156 : 175 : 20a$
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b = 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b = 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
$= 108240 - 37440 - 42000$
$=$ ₹ 28,800

(11-15):

11. (5) I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$
12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \quad \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^2 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^2 = 16.95 - 15.32$
$\Rightarrow y^2 = 1.63 \quad \Rightarrow y = \sqrt{1.63}$
Clearly, $x < y$
13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^2$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^2 \quad \Rightarrow \frac{1363}{6} = x^2$
$\Rightarrow x^2 = 227.16$
II. $4y^2 = -(589 + 4) + 5y^2$
$\Rightarrow y^2 = \frac{589}{4} \quad \Rightarrow y^2 = 147.25$
Clearly, $x > y$
14. (3) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \ge y$
15. (5) I. $\left(x^{\frac{7}{5}} + 9\right) = 169 + x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5}+\frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \quad \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 + y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2}+\frac{1}{2}} = \frac{273}{7} \quad \Rightarrow y = 39$
Clearly, $x \ge y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటొమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

శ్రీవారికి తోమాలసేవలు

రైల్వేకోడూరు: పట్టణంలోని శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారికి తోమాలసేవలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బండాత్మకూరుమణికంఠ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, తోమాలసేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వందలాదిమంది భక్తులు స్వామివారికి పూజలుచేశారు. స్వామివారిభక్తులు గునిశెట్టిరామచంద్రయ్య, క్రిష్ణయ్యలు తీరప్రసాదాలు పంపిణిచేశారు.


శ్రీవారిఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా...

● అంగరంగవైభవంగా భక్తి పారవశ్యంతో ప్రారంభమైన వినాయక చవితి ఉత్సవాలు ● వాడవాడలా వీధివీధినా పూజలందుకుంటున్న గణనాథులు


కోడూరులోని అంకమ్మనగర్‌లో గణనాథుడికి పూజలుచేస్తున్న భక్తులు


కోడూరు మార్కెట్‌వీధిలో వినాయకుడికి పూజలు చేస్తున్న షరాబులసంఘం నేత తోటయుగంధర్


కోడూరులోని రంగనాయకులపేటలో పూజలందుకుంటున్న గణనాథుడు


కోడూరు బలిజవీధిలో అన్నదానం చేస్తున్న యువకులు

రైల్వేకోడూరు: నియోజకవర్గంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంతోపాటు మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో భక్తిప్రవర్తులతో గణేశ్ మండపాలను ఏర్పాటు చేసి గణపతులను ప్రతిష్ఠించి వారివారి శక్తి కొద్ది మూడు, ఐదు రోజులు తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతివీధిలో వినాయకుని విగ్రహాలు ఏర్పాటుచేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వేలాదిమంది భక్తులు స్వామి వారిని దర్శంచు కుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. కొత్తబజారువీధిలో భక్తులకు రాహుల్, వాసు తదితరులు ప్రసాదాలు పంపిణీచేశారు. శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో వెలసిఉన్న వినాయకుడికి ఆలయ నిర్వాహకులు కలపాటివెంకటేశ్వర్లు, అర్చకులు బాలసుబ్రమణ్యం, ప్రదీప్‌లు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అప్రోచ్‌రోడ్డులో వెలసిఉన్న వినాయకస్వామి ఉత్సవమూర్తిని పురవీధుల్లో ఊరేగించారు. వీధుల్లో విద్యుత్‌కాంతులు విరాజిల్లాయి. మంగళవారం బలిజవీధిలోవినాయకస్వామిఉత్సవాల్లో భాగంగా పంద్రా అశోక్, ,పోతురాజునవీన్, పోతురాజుసుమన్, యెలిశెట్టిశంకర్, పంద్రానాగార్జున, చెన్నంశెట్టిసుబ్బా, సాయి, దాకూరుసుబ్రమణ్యం తదితరుల ఆధ్వర్యంలో నృత్యప్రదర్శన, ఆటలపోటీలు నిర్వహించారు. మండలంలో సుమారుగా 200లపైగా విగ్రహాలు ఏర్పాటుచేశారు. అదేవిధంగా రంగనాయకులపేటలో భారీవిగ్రహాన్ని ఏర్పాటుచేశారు. అన్ని విగ్రహాలవద్ద విద్యుత్‌దీపాలంకరణలు, అన్నదానాలు ఏర్పాటుచేశారు. బలిజవీధి, కొత్తబాజరు, ధర్మాపురం, నరసరాంపేట, టోల్గేట్, జీపస్టాండు, వసంతనగర్, ఉంగరాలనగర్, బాలనగర్, వెంకటేశ్వరపురం, సూర్యానగర్, క్రిష్ణానగర్, న్యూక్రిష్ణానగర్, అంబేద్కర్‌నగర్, అరుంధతివాడ, శ్రీరాంనగర్ తదితర ప్రాంతాల్లో వినాక విగ్రహాలను ఏర్పాటుచేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

కొలువు దీరిన గణనాథుడు

చిట్వేలి : వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం చిట్వేలి మండలంలో వాడవాడల్లో వినాయకుడు కొలువు దీరి పూజలు అందుకుంటున్నాడు. మండలంలో పోలీసుల అనుమతితో సుమారు 90వినాయక విగ్రహాలను ఏర్పాటు


పుల్లంపేటలోని బావనాఋషి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడు

చేశారు. శనివారం ఉదయం వినాయకుడికి విశేష పూజలు నిర్వహించి మధ్యాహ్నం పలు ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రమైన చిట్వేలిలో 10ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేశారు. బ్రాహ్మణ వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడికి సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి, వైసీపీ నాయకులు పూజలుచేశారు.

నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్ఐ

మండలంలోని ఎక్కువ విగ్రహాలను నిమజ్జనం చేసే యల్లమరాజు చెరువును శనివారం ఎస్ఐ డాక్టర్ నాయక్, ఆర్ఐ రామమోహన్, వీఆర్వో వెంకటసుబ్బయ్యలు పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలకు ఇబ్బందులు కలిగించకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సూచించారు.

వైభవంగా చవితి వేడుకలు

పుల్లంపేట : మండలంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలను వాడవాడలా భక్తి శ్రద్ధలతో వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు. పుత్తనవారిపల్లెలో శనివారం 1000మందికి అన్నదానం చేశారు. ఆదివారం వినాయక


పుల్లంపేట మండలంలోని పుత్తనవారిపల్లెలో బంకమట్టితో తయారు చేసిన బాలవినాయక విగ్రహం

విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించి నిమజ్జనం చేయనున్నారు. మండలం పరిధిలోని పుత్తనవారిపల్లె గ్రామానికి చెందిన యువకులు పర్యావరణ రహిత సమాజానికి తోడ్పాటునందిస్తూ బంకమట్టి 5అడుగుల వినాయక విగ్రహాన్ని తయారు చేసి వినాయక చవితి సందర్భంగా పూజలు చేశారు. అంతకుముందుగా ఈ గ్రామంలోని యువకులు తమ ఇళ్ళలో మట్టితో చిన్నపాటి ప్రతిమలను తయారు చేసుకొని పూజలు చేస్తున్నారు. రూపాయి ఖర్చు లేకుండా స్థానిక చెరువు మట్టి తవ్వి విగ్రహాన్ని తయారు చేసుకుంటున్నామని స్థానికంగా ఉన్న వారికి కూడా విగ్రహాలను తయారు చేసి ఇస్తున్నామంటున్నారు.

పెనగలూరులో చవితిఉత్సవాలు

పెనగలూరు : వినాయక చవితి మహాపర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా గణనాథులను ప్రతిష్ఠించి ఘనంగా ఉత్సవాలు ప్రారంభించారు. కొన్ని గ్రామాల్లో మూడు రోజులు, మరికొన్ని గ్రామాల్లో 5రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గ్రామ సమీపాల్లో కుంటలు, మడుగులు, చెరువులలో ఓ మోస్తారు కంటే కొంచెం ఎక్కువగా నీరుండటంతో నిమజ్జనాలకు ఎటువంటి కొరతలేదని ప్రజలు భావిస్తున్నారు. పోలీసు అధికారులు కూడా నిమజ్జనానికి గాబరా పడాల్సిన అవసరం లేకుండా ఉంది.


చిట్వేలిలో వినాయకుడికి పూజలు చేస్తున్న సర్పంచ్


పెనగలూరు సి.కొత్తపల్లెలో ప్రతిష్ఠించిన గణనాథుడు


పెనగలూరులో భక్తులకు పంపిణీ చేస్తున్న అన్నప్రసాదం

మదర్‌థెరిస్సాను ఆదర్శంగాతీసుకోవాలి

రైల్వేకోడూరు: విద్యార్థులు మదర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని బట్టర్‌ఫ్లైపౌండేషన్ అధ్యక్షుడు కటారుకిరణ్ తెలిపారు. శనివారం మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా 2వార్డుస్కూలులో పిల్లలకు భోజనం ప్లేట్స్ పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టర్‌ఫ్లైపౌండేషన్ ద్వారా సమాజసేవాకార్యక్రమాలు చాలా చేశామన్నారు. సభ్యులు మధు, నరేష్, శివ, సురేంద్ర, స్కూలు ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మదర్‌థెరిస్సా చిత్రపటం వద్ద బట్టర్‌ఫ్లైపౌండేషన్ సభ్యులు

ఆకట్టుకున్న అష్టలక్ష్మీ వేషధారణలు

రైల్వేకోడూరు

వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి అష్టలక్ష్మీ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. పండుగ పర్వదినం సందర్భంగా స్థానిక మహిళలు తులసి, వైజయంతిమాల, లత, నిర్మలమ్మ, విజయలక్ష్మీ, ప్రభావతి, బుజ్జి, ప్రమీల అనేమహిళలు అష్టలక్ష్మీల వేషధారణలు ఆకట్టుకుంది.

కొత్తబజారువీధినుంచి బలిజవీధి లోని గంగమ్మతల్లి వద్దవరకు లక్ష్మీదేవతల వేషాల్లోకి వచ్చి గంగమ్మతల్లికి పూజలు చేశారు.



టెన్త్ టాపర్స్‌కు నగదు ప్రోత్సాహకాలు

పుల్లంపేట : టెన్త్‌లో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు శ్రీ సర్వేజన సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నగదు ప్రోత్సాహంతో పాటు మెడల్స్ అందజేశారు. తమ మిత్రుని జ్ఞాపకార్థం ప్రతి ఏడాది మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బోటుమీదపల్లెకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు డిప్యూటీ డీఈవో నాగమునిరెడ్డి తెలిపారు. ఆదర్శపాఠశాలలో శనివారం డిప్యూటీ డీఈవో తహశీల్దార్ గౌరీశంకర్ అధ్వర్యంలో 18మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ప్రిన్సిపాల్ షిజోమైఖేల్, ఎస్‌బివిడి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం టి.వి.కృష్ణయ్య, బోటుమీదపల్లె హెచ్‌ఎం రమణమూర్తిలు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, సమీక్షకు హాజరైన కార్యకర్తలు

ఒంటిమిట్ట : డ్వాక్రా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక హరిత హోటల్‌లో ఒంటిమిట్ట, నందలూరు, సిద్దవటం, రాజంపేట మండలాలకు చెందిన గ్రామసంఘాల కార్యకర్తలకు క్లష్టర్ స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ బలోపేతం కావాలన్నారు. అలాగే సామాజిక పెట్టుబడి నిధి వంద శాతం రికవరీ సాధించాలన్నారు. ఈ నిధి కింద నందలూరు, సిద్దవటం మండలాలు 60శాతం, ఒంటిమిట్ట 36శాతం, రాజంపేట మండలం 50శాతం మాత్రమే రికవరీ ఉందని చెప్పారు. పండ్లతోటల పెంపకం పట్ల రైతులు శ్రద్ధ చూపేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి గ్రామంలో పశుగ్రాసం క్షేత్రాలను ఏర్పా టు చేసేలా రైతులకు అవగాహన కల్పించా లని సూచించారు. చంద్రన్న బీమా పథకాన్ని నమోదు చేయించుకోని వారు ఈ నెలాఖరు లోగా చేయించుకునేలా చూడాలని చెప్పారు. జీవనోపాధి నిమిత్తం గల్ఫ్‌దేశాలకు వెళ్ళిన వారిలో ఎవరైనా బాధితులు కష్టాలు పడు తుంటే వెంటనే గుర్తించి అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. శ్రీనిధి, బ్యాంకు లింకేజీ కింద బకాయిలను త్వరగా చెల్లించాలన్నారు. సమావేశం లో రాజంపేట ఏరియా కో-ఆర్డినేటర్ నీలకం ఠారెడ్డి, ఒంటిమిట్ట ఏపీఎం వెంకటేష్‌తో పాటు పలువురు ఏపీఎం, సీసీలు, గ్రామ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ఆధారాలతో వస్తా.. చర్చకు సిద్ధమా!

ఎమ్మెల్యే కొరముట్లకు టీడీపీ నేత బత్యాల సూచన


సమావేశంలో మాట్లాడుతున్న బత్యాలచెంగల్రాయులు

రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని చిట్వేలి, పెనగలూరు, పుల్లంపేట, రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె మండలాల్లో చేసిన అభివృద్ధిపై ఆధారాలతో వస్తామని, బహిరంగచర్చకు సిద్ధమా! అని మాజీఎమ్మెల్సీ, టీడీపీ నేత బత్యాలచంగల్రాయులు రైల్వేకోడూరు వైసీపీ ఎమ్మెల్యే కొరముట్లకు సవాల్‌విసిరారు. శనివారం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ వచ్చేనెల 1తేదీ నుంచి 4వ తేది వరకు ఎక్కడైనా ఎప్పుడైనా బహిరంగచర్చకు రావాలని కోరారు. వెయ్యికోట్లు తెచ్చే స్థోమత లేదని, టీడీపీలో ఆరునెలలబిడ్డనన్నారు. ఆరునెలలల్లో రూ.2కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహాయనిధి కింద బాధితులకు సాయంచేశామని తెలిపారు. ఎవరైతే 15సంవత్సరాలుపాటు ఎమ్మెల్యేగా ఉంటేనే హ్యాట్రిక్‌కొట్టినట్లుగా ఉంటుందన్నారు. అభివృద్ధికోసమే ఎమ్మెల్యేని రాజీనామా చేయమని చెప్పామని ఇందులో రాజకీయం లేదని, దురుద్దేశ్యం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 150 జీవోలు మూలనపడ్డాయని, అవి నెరవేర్చేందుకే టీడీపీలో చేరామని, ఏపదవులు ఆశించలేదని బత్యాల తెలిపారు. కార్యక్రమంలో టీడీపీనాయకులు పోతురాజు నవీన్, పోతురాజుసుమన్, సవరంసుధీర్, అనంతరాజుపేట ఎంపీటీసీభ్యులు బాలసుబ్రమణ్యం, రైల్వేకోడూరు ఉపసర్పంచ్ నార్జాలహేమరాజ్, దళితనాయకురాలు అన్నపూర్ణ, బొజ్జావారిపల్లె మాజీసర్పంచ్ మామిళ్లసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

90వేల మందికి కంటి పరీక్షలు

నందలూరు : దేశం మొత్తం మీద 50 సంవత్సరాలు దాటిన 90వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఏఐఎమ్ఎస్ న్యూఢిల్లీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వివేకాగుప్త పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పాటూరు గ్రామంలో 50సంవత్సరములు దాటిన వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీకి చెందిన నేషనల్ బ్లైండ్‌నెస్ హెల్త్ సెంటర్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్లు రాజేంద్రప్రసాద్, ఢిల్లీ ఏఐఎమ్ఎస్ఐ సెంటర్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ వశిష్ట ఆదేశాలు మేరకు ఈ సర్వేను నిర్వహిస్తామన్నారు. హైదరాబాదుకు చెందిన పుష్పగిరి నిట్రోరిటనల్ ఇన్‌స్ట్యూట్ అధ్యక్షుడు డాక్టర్ విశ్వనాద్ సహకారం తీసుకొస్తున్నామన్నారు. తెలంగాణాలోని వరంగల్ జిల్లాలో ఈ సర్వేసును పూర్తి చేశామన్నారు. ఏపీలో కూడా కడప జిల్లాలో 50గ్రామాలను ఎంచుకోవడం జరిగిందని అందులో నందలూరు మండలం పాటూరు, గొల్లపల్లె గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

251మంది ఉపాధ్యాయులు అదనంగా ఉన్నారు

రైల్వేకోడూరు: పనిసర్దుబాటులో భాగంగా జిల్లాలో 251మంది ఉపాధ్యాయులు అదనంగా ఉన్నారని, వాళ్లను మండలాల్లో తక్కువగా ఉండే పాఠశాలలకు కేటాయిస్తారని డిప్యూటిడీఈవో క్రిష్ణకుమార్ తెలిపారు. శనివారం స్థానిక ఎంఈవో కార్యాలయం తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన విద్యలు అందించడానికి ప్రత్యేకంగా చర్యలుతీసుకుంటున్నామన్నారు. రెడ్డివారిపల్లె, తాడివాండ్లేపల్లె, ఓబనపల్లె, ఆర్‌రాచపల్లె, వెంకటరెడ్డిపల్లె, లక్ష్మీగారిపల్లె తదితర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలకు అదనంగా ఉపాధ్యాయులు అవసరముందన్నారని రైల్వేకోడూరు మండలవిద్యాశాఖాధికారి రామయ్య తెలిపారు. ఇందుకు సంబంధించిన నివేదికలను డిప్యూటిడీఈవోకు సమర్పించారు.

ఏపీఎన్ఆర్‌టీ కో-ఆర్డినేటర్‌గా సుధాకర్

రైల్వేకోడూరు: మండలంలోని శింగిరివారిపల్లె గ్రామానికిచెందిన సింగిరిసుధాకర్‌ను రాష్ట్రప్రభుత్వఆధ్వర్యంలో పనిచేస్తున్న ఏపీఎన్ఆర్‌టీ యూఏఈ ప్రొపెషనల్ కో-ఆర్డినేటర్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ తాను మాస్టర్‌ఫైనాన్స్‌లో ఉన్నతవిద్య పూర్తిచేశామని, ఉద్యోగరీత్యా 2015నుంచి దుబాయ్‌లో పనిచేస్తూ తెలుగుప్రజలకు సేవలు అందిస్తున్నానని ప్రభుత్వం గుర్తించి తనను కో-ఆర్డినేటర్‌గా నియమించిందని, యూఏఈలో ఎవరైనా తెలుగువారు సమస్యలతో బాధపడుతుంటే నేరుగా తమదృష్టికి తీసుకునివస్తే సహకారాన్ని అందజేస్తామన్నారు.

కాపులను బీసీల్లో చేర్చితే ఎవరికైనా మద్దతు


హరిహరనాథ్‌ను సన్మానిస్తున్న దళితులు

రైల్వేకోడూరు: కాపులను బీసీల్లోచేర్చితే ఎవరికైనా తమమ ద్దతు ఇస్తామని రాష్ట్రకాపునాడు ప్రచారకార్యదర్శి నాగిశెట్టిహ రిహరనాథ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని అయ్యావా రిపల్లె దళితవాడలో దళితనాయకులు సుధాకర్, నరసిం హులు, రమణయ్య తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి, కోడూరు, ఓబులవారిపల్లె, పెనగలూరు, పుల్లంపేట మండలాల్లో కాపునాడు ఆధ్వర్యంలో బలిజలను ఐక్యంచేయడానికి ముమ్మంగా కృషిచేస్తున్నా మని, బలిజల్లో చైతన్యం తెచ్చేందుకు పలుకార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రకాపునాడు అధ్యక్షులు నారాయణ స్వామి ఆధ్వర్యంలో అందరం పనిచేయాలని, రాష్ట్రంలో బలిజ లు రాజకీయాలను శాశించే స్థాయికి ఎదిగారని, కాపులను బలిజల్లో చేర్చితే విద్యార్థులకు ఉన్నత స్థాయిలో విద్య, ఉద్యోగాలు తదితర మేలు జరుగుతుందని, టీడీపీకే ప్రస్తుతం మద్దతు గా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కాపునాడు ఉపాధ్యక్షులు కొండేటిచలపతి పాల్గొన్నారు.

మద్యం దుకాణాలు ఎత్తివేయాలని గవర్నర్‌కు లేఖ

రైల్వేకోడూరు: పట్టణంలోని రైల్వేస్టేషన్‌రూటులోఉన్న మద్యం దుకాణాలను ఎత్తివేయాలని రాష్ట్ర గవర్నర్ నరసింహాన్, రాష్ట్రఎక్సైజ్‌శాఖమంత్రి జవహర్‌కు లేఖలు పంపామని రైల్వేకోడూరు ప్రముఖన్యాయవాది ఆర్‌సీసురేష్ బాబు తెలిపారు. ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ రైల్వేస్టేషన్‌రూటులో మద్యందుకాణాలను ఇళ్లపరిసరాల్లో ఏర్పాటుచేశారని, దీంతో ఇంటిపరసరాల్లో ఉన్న మహిళలు తీవ్రంగా ఇబ్బందులుపడుతున్నారని ఆందోళనవ్యక్తంచేశారు. రైల్వేస్టేషన్‌రూటులో కాలేజీలు, పాఠశాలలు,హాస్టళ్లు తదితరవి ఉన్నాయని దీంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులుపడుతున్నారని రాష్ట్రగవర్నర్, మంత్రితోపాటు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖకమిషనర్, మానవహక్కులకమిషన్, డీజీపీ సాంబశివరావు, జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు, జిల్లా ఎస్పీ అట్టాడబాబూజీ తదితరులకు లేఖలు పంపామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాప్రయోజనాలదృష్ట్యా రెండు మద్యందుకాణాలను ఎత్తివేసి దూరప్రాంతాలకు పంపాలని లేకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో తుర్రాసుబ్బారాయుడు, రామయ్య, మార్కొండేయ, నాగయ్య, సుబ్బిరామిరెడ్డిలు పాల్గొన్నారు.

రాజంపేటలో ఘనంగా వినాయక చవితి వేడుకలు


పూజలందుకుంట్ను గణపతి

రాజంపేట రూరల్ : మండల వ్యాప్తంగా శుక్రవారం వినాయక చవితి సందర్భంగా చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాలలో గణనాథులను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన, అన్నదాన కార్యక్రమాలు, పూజాది కార్యక్రమాలు నిర్వహించడంతో పండుగ ఎంతో వైభవంగా జరిగింది. చిన్నా, పెద్దా తేడాలేకుండా గణనాథుడి పూజలో ప్రజలు పాల్గొన్నారు.

సుండుపల్లెలో..

సుండుపల్లె: మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం అన్ని గ్రామ పంచాయతీల్లో, పురవీధుల్లో వినాయకుడి ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. జైబోలో గణేష్ మహరాజ్‌కు జై అంటూ గణేష్‌ను స్మరించుకుని పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా

కోడూరులో ముగ్గులపోటీలు

రైల్వేకోడూరు: పట్టణంలోని బుజ్జమ్మకాంప్లెక్స్ సమీపంలో శనివారం ముగ్గులపోటీలు నిర్వహించారు. ముగ్గులపోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణసంఘం నాయకులు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

సినిమాగైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:నిన్నుకోరి
సిద్దేశ్వర : జయజానకీనాయకా

ఏఎస్‌ఆర్ :లై
శ్రీక్రిష్ణ : ఫిదా
లవ: నేనేరాజు నేనే మంత్రి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్ల లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగాలలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రత్యేక నిధులతో మరింత అభివృద్ధి

ఇంటింటా తెలుగుదేశం విజయవంతం చేయాలి ● నియోజకవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వాసు



నియోజకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తదితరులు

కడప,సెవెన్‌రోడ్స్ : ప్రత్యేక నిధులకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు సమర్పించామని త్వరలో మంజూరవుతాయని వాటితో కడప నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు) స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 నుంచి నిర్వహిస్తున్న ఇంటింటా తెలుగుదేశంను ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా చేపట్టి విజయవంతం చేయాలన్నారు. టీడీపీ నగర కమిటీ అధ్యక్షుడు జిలానీబాషా అధ్యక్షతన టీడీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి కడపలో మరో శిక్షణ కేంద్రం ఏర్పాటు కానున్నదని, డివిజన్ ఇన్‌ఛార్జిలు ఆయా డివిజన్‌లోని నిరుద్యోగులను గుర్తించి శిక్షణ తరగతులకు పంపాలని సూచించారు. అలాగే తిరుపతిలో పార్టీ నిర్వహిస్తున్న నాయకత్వ లక్షణ తరగతులకు కడప నియోజకవర్గం నుంచి భారీగా వెళ్లాలని చెప్పారు. శిక్షణ తరగతులకు వెళ్లని శ్రేణుల పట్ల అధిష్ఠానం ఆగ్రహంగా వుందని రవాణా సౌకర్యం,భోజన వసతి అక్కడ ఏర్పాటు చేశామని అందరూ వెళ్లాల్సిందేనన్నారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికీ 180 కుటుంబాలు బుగ్గవంక నిర్వాసితులుగా వున్నారని వారందరికీ స్థలంతో పాటు ఉచితంగా గృహ నిర్మాణం చేసి ఇవ్వాలని లేకపోతే పేదవారైన వారు రోడ్డున పడతారని ఈ మేర పార్టీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఖలీల్‌నగర్‌లో నివాసం వుంటున్న అనేక మందికి ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము 21 మంది టీడీపీ ఎమ్మెల్యేలతో ఆ ప్రాంతంలో పర్యటించి అప్పటి ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చామని మన ప్రభుత్వంలో వారికి ఇంటి పట్టాలు ఇప్పించాలని కోరారు. సరోజినీ నగర్‌లో ఉద్యమాల ద్వారా వెయ్యి మందికి ఇంటి స్థలాలు ఇప్పిస్తే మౌలిక వసతులు లేక అక్కడికి వెళ్లలేకపోతున్నారని వసతులు కల్పిస్తే ఇప్పటికిప్పుడు 500 మంది ఇంటి నిర్మాణాలు చేపట్టుకుంటారన్నారు. టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి స్పందిస్తూ బూత్‌కమిటీలు పక్కాగా అమలు చేస్తే మంచిఫలితాలు వుంటాయని అందుకు నంద్యాల ఉప ఎన్నిక నిదర్శనమన్నారు.టీడీపీ నేత సుబాన్‌బాష మాట్లాడుతూ టీడీపీ నగర కమిటీకి ప్రత్యేక కార్యాలయం వుంటే బాగుంటుందని సూచించగా పార్టీ అధ్యక్షుడు వాసు స్పందిస్తూ వెంటనే ఏర్పాటు చేయాలని నగర కమిటీ అధ్యక్షుడు జిలానీబాషకు సూచించారు. కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందడం లేదని ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. టీడీపీ నేత బాలక్రిష్ణయాదవ్ మాట్లాడుతూ చాలా మంది అధికారులు పార్టీ నాయకులు, శ్రేణుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధ్యక్షుడి దృష్టికి తెచ్చారు. 42వ డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జి నాగరాజు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో వున్న ఓ బావి పాడుబడిందని దాన్ని పూడ్చివేసి ఎస్సీఆర్ జలసిరి ద్వారా ఆ ప్రాంత ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

బచ్చుంపల్లె చెరువులోనే విగ్రహాల నిమజ్జనం

పోలీసులకు ప్రజలు సహకరించాలి - కడప డీఎస్పీ



కడప, క్రైం : దేవునికడప చెరువులో నిమజ్జనానికి సరిపడా నీళ్ల లేకపోవడంతో ఆ కార్యక్రమాన్ని బచ్చుంపల్లె చెరువుకు మార్చినట్లు కడప డీఎస్పీ షేక్‌మాసూమ్‌బాషా పేర్కొన్నారు. కడప నగర ప్రజలు, వినాయకచవితి ప్రత్యేక కమిటీ సభ్యులు వినాయక నిమజ్జన కార్యక్రమానికి సహకరించాలన్నారు. విగ్రహాలు తీసుకెళ్ళే కమిటీ సభ్యులు పోలీసుల సూచనలు పాటించాలన్నారు. రైల్వే స్టేషన్, ఎర్రముక్కపల్లె, ప్రాంతాల్లోని వారు విగ్రహాలను సంధ్య సర్కిల్ మీద నుంచి ఐటీఐ సర్కిల్, వినాయకనగర్, ఆలంఖాన్‌పల్లె మీదుగా రాజంపేట బైపాస్ ద్వారా బచ్చుంపల్లె చెరువుకు చేరుకొని విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. అలాగే ప్రకాష్‌నగర్, ఆర్టీసీ బస్టాండ్‌కు చెందిన వారు అంబేద్కర్ సర్కిల్ పై జంక్షన్ నుంచి ఓల్డ్ బైపాస్ మీదుగా వైఎస్ఆర్ సర్కిల్ నుంచి బైపాస్ రోడు ద్వారా బచ్చుంపల్లె చెరువుకు చేరుకోవాలన్నారు. మాచుపల్లిబస్టాండ్, మాసాపేట ప్రాంతాల వారు దేవునికడప రోడ్డు నుంచి బైపాస్‌రోడ్డుకు చేరుకొని అక్కడి నుంచి బచ్చుంపల్లెకు చేరుకోవాలన్నారు. కడప 1 టౌన్, రెండో గాంధీ బొమ్మ, మోచంపేట వారు బిల్టప్, వినాయకనగర్, ఆలంఖాన్‌పల్లి మీదుగా బచ్చుంపల్లెకు చేరుకోవాలన్నారు. అగాడి, అల్మాస్‌పేటనుంచి వెళ్ళే విగ్రహాలను వినాయకనగర్ నుంచి ఆలంఖాన్‌పల్లి మీదుగా బచ్చుంపల్లె చేరుకోవాలన్నారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఊరేగింపు సమయంలో ఎవరైనా ఆకతాయి చేష్టలకు పాల్పడితే వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జన కార్యక్రమాల్లో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే తక్షణమే 100కు గాని కడప డీఎస్పీ 9440796904 , వన్‌టౌన్ సీఐ 9440796905, చిన్నచౌకు సీఐ 944079 6911, రిమ్స్ సీఐ 9440901823, అర్బన్ సీఐ 9440796990, రూరల్ సీఐ 9440796914, కడప తాలూకా ఎస్ఐ 9440796907, టూటౌన్ ఎస్ 9440796912 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందిస్తే తక్షణమే సహాయక చర్యలు తీసుకుంటామన్నారు.

అమరావతికి కడప మీదుగా రైలు ఏర్పాటు చేయాలి

కడప, ఎర్రముక్కపల్లె : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కడప మీదుగా రైలు వేయాలని జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు సురేష్ యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్ దక్షిణ మధ్య రైల్వేలైన్ నిలయంలో జీఎం వినోద్‌కుమార్ యాదవ్‌ను కలిసి గుంతకల్ డివిజన్ పర్యటనలో తనకు వచ్చిన వినతులకు సంబంధించిన నివేదికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఎల్‌సీ 120 గేటు వద్ద ఉన్న సబ్‌వేని పునరుద్ధరించాలని చెప్పారు. అలాగే వెంకటాద్రి , నారాయణాద్రి, హరిప్రియ ఎక్స్‌ప్రెస్‌లకు అదనంగా రెండు బోగీలను ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. హంసఫర్, షిరిడి ఎక్స్‌ప్రెస్‌లను కడప రైల్వే స్టేషన్‌లో హాల్ట్ ఏర్పాటు చేయాలని కోరారు.



వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

జీఎం సానుకూల స్పందన : జెడ్ఆర్‌యూసీసీ సభ్యులు ఇచ్చిన నివేదికలపై జీఎం వినోద్‌కుమార్‌యాదవ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

జిల్లాస్థాయి బాలుర

హ్యాండ్‌బాల్ ఎంపికలు 29న

కడప, స్పోర్ట్స్ : నందిమండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 29వ న ఉదయం 9 గంటల నుంచి జిల్లాస్థాయి బాలుర (సబ్‌జూనియర్స్)హ్యాండ్‌బాల్ ఎంపికలను నిర్వహించనున్నట్లు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి వి.లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. 01.01.2002 తరువాత జన్మించిన వారు అర్హులన్నారు. ఎంపికలకు హాజరు కానున్నవారు పాఠశాల ధృవీకరించిన స్టడీసర్టిఫికెట్, ఆధార్‌కార్డు, జనన ధృవీకరణపత్రాలు తమ వెంటతీసుకోని రావాల్సి ఉంటుందన్నారు.ఎంపికైన జిల్లా జట్టు సెప్టెంబర్ 23వ తేదీన కృష్ణా జిల్లాలోని జి. కోటలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాల్సి ఉంటుందన్నారు.

క్రీడాపోటీలు

కడప, స్పోర్ట్స్ :జాతీయ క్రీడాదినోత్సవ సందర్భంగా 29వ తేదీన పలు క్రీడాంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎం.ఎస్ ఉమాశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 27, 28 తేదీల్లో కబడ్డీ, హాకీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 29న టార్చ్ ర్యాలీని క్రీడాసంఘాల ప్రతినిధులతో ఉద యం 7 గంటలకు డీఎస్ఏ స్టేడియం నుంచి ఏడురోడ్ల కూడలి వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం 9 గంటలకు హాకీ, కబడ్డీ, వాలీబాల్ ఫైనల్‌మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అకాడమీల్లో ప్రవేశాలకు

30న రాష్ట్రస్థాయి ఎంపికలు

కడప, స్పోర్ట్స్ : రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న పలు అకాడమీల్లో ప్రవేశాలు పొందేందుకు 30, 31న కాకినాడలో రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో ఎంఎస్ ఉమాశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గుడివాడలో బాలికలకు ఏర్పాటు చేయనున్న ఫెన్సింగ్, త్రైక్వాండో అకాడమీల్లో ప్రవేశాలకు, కాకినాడలోని డీఎస్ఏ స్టేడియంలో గుంటూరు జిల్లా నర్సారావుపేటలో బాలురకు ఏర్పాటు చేయనున్న త్రైక్వాండో వెయిట్‌లిఫ్టింగ్ క్రీడా అకాడమీల్లో ప్రవేశాలకు ఎంపికలు కాకినాడలోని డీఎస్ఏ మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జులై 14, 15 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి ఎంపికల్లో పాల్గొనాలని తెలిపారు.

చిట్టిస్

హైదరాబాద్ ● ఆదివారం, 27 ఆగస్టు 2017

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో గెలవలేని దాన్ని, చిరునవ్వుతో గెలవగలం.

- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి



పదకొండేళ్లకే నవలా రచన



చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!




● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

ఘనంగా వికాస్ హరిక్రిష్ణ పుట్టినరోజు వేడుకలు



వికాస్ హరిక్రిష్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న దుర్గాప్రసాద్, శ్రీనివాస్, తుంగా రమణయ్య, తుంగా వెంకటేష్, పెన్నా రమేష్, తోటక్రిష్ణ, శంకరయ్య, విజయ్‌కుమార్, కదిరి కిరణ్, మేషక్‌బాబు, డాక్టర్ వారణాశి ప్రతాప్‌రెడ్డి

కడప, ఎర్రముక్కపల్లె : టీడీపీ కడప నగర ప్రధాన కార్యదర్శి, వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ వికాస్ హరిక్రిష్ణ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కడప నగరం ఐటీఐ సర్కిల్ అక్కాయపల్లెలో గల వికాస్ హైస్కూల్‌లో అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు), టీడీపీ నాయకుడు దుర్గాప్రసాద్, డాక్టర్ మహబూబ్‌పీర్, ఏవీఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఇంజనీర్ ఎ.వెంకటేశ్వర్లు, 45వ డివిజన్ కార్పొరేటర్ ఎస్.సరస్వతమ్మ, ఎన్ఆర్ఐ ట్రస్ట్ చైర్మన్ తోటక్రిష్ణ, కడప నగర రైస్ మిల్స్ అసోషియేషన్ అధ్యక్షుడు తోట వెంకటసుబ్బయ్య, విశ్వప్రగతి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తుంగా రమణయ్య, డైరెక్టర్ తుంగా వెంకటేష్, డాక్టర్ వారణాశి ప్రతాప్‌రెడ్డి, టీడీపీ కార్యకర్తలు, కార్పొరేటర్లు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్ల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు) వికాస్ హరిక్రిష్ణ చేతులతో కేక్ కట్ చేయించి ఆయనకు కేక్ తినిపించారు. ఏవీఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఇంజనీర్ ఎ.వెంకటేశ్వర్లు దుశ్శాలువతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వికాస్ హరిక్రిష్ణ ఇటువంటి పుట్టినరోజులు 100 సంవత్సరాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. వికాస్ హరి తన 45వ డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ, అలాగే పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారని, అతని సేవలను గుర్తించి పార్టీ కడప నగర ప్రధాన కార్యదర్శిగా చేసిందని, హరిక్రిష్ణది సమాజసేవ చేసే మనస్తత్వమని, పర్యావరణ సంరక్షణ భాగంలో వినాయకచవితి సందర్భంగా 1116 మట్టి గణపతి ప్రతిమలను కడప ప్రజలకు అందజేశారని, అటువంటి వ్యక్తి సుఖసంతోషాలతో ఉండేటట్లు దేవుడు ఆశీర్వదించాలని కోరారు. ఎంఎం హాస్పిటల్ అధినేత డాక్టర్ మహబూబ్‌పీర్ మాట్లాడుతూ వికాస్ హరిక్రిష్ణ తండ్రి నాకు ఆప్తమిత్రుడని, అతనిలాగే హరి కూడా ఇతరులకు సహాయపడే మనస్తత్వమని, తన తల్లిని కార్పొరేటర్‌గా నిలబెట్టి గెలిపించుకున్నారని ప్రజలలో తమకున్న మంచి పేరువలనే ఇది సాధ్యమైనదని, పార్టీ ఆయన కష్టపడే మనస్తత్వాన్ని గుర్తించి సిటీ జనరల్ సెక్రటరీగా చేసిందని రాజకీయంగా ఇంకా ఉన్నతమైన పదవులు అలంకరించి ప్రజలకు అందుబాటులో ఉండి, సమాజసేవ చేయాలని కోరారు. టీడీపీ నాయకుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ హరి అందరితో కలిసిపోయే వ్యక్తి అని తన డివిజన్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నాడని, అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తూ డివిజన్‌లో తలలో నాలుకై మెలుగుతున్న హరి 100 సంవత్సరాలు ఆరోగ్య, అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులకు, స్నేహితులకు, కార్యకర్తలకు వికాస్ హరిక్రిష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వికాస్ హరిక్రిష్ణ మాట్లాడుతూ తాను ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహాయం చేస్తున్న టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు సుబ్బలక్షుమ్మ, శ్రీహరి ఐరన్‌మార్ట్ అధినేత వి.శ్రీనివాస్, పెన్నా రమేష్, వికాస్ హైస్కూల్ హెడ్మాస్టర్ ఎస్.ఎ.హమీద్, విద్యాసంస్థల సిబ్బంది, కొమ్మా ఆటో గ్యారేజ్ ప్రొప్రైటర్ కొమ్మా రామ్‌పవన్‌రెడ్డి, నాగార్జున శివశంకర్‌రెడ్డి, ఆక్స్‌ఫర్డ్ మేషక్‌బాబు, శ్రీ వెంకటేశ్వర అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ విజయ్‌కుమార్, సముద్రాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వికాస్ హరిక్రిష్ణను సన్మానిస్తున్న శ్రీనివాసరెడ్డి (వాసు), డాక్టర్ మహబూబ్‌పీర్, ఇంజనీర్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ సరస్వతమ్మ

తనిఖీల తరువాతే వాహనాలకు అనుమతి : ఎస్పీ

కడప, క్రైం : వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తీసుకెళ్లే మార్గంలో పోలీసుల తనిఖీలు నిర్వహిస్తారని ఆ తరువాత అనుమతిస్తారని ఎస్పీ అట్టాడ బాబూజీ తెలిపారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వినాయక విగ్రహ మండపాల వద్ద నిమజ్జనం రోజు ఊరేగింపులో ఎలాంటి అశ్లీల నృత్యాలు చేయకూడదని, నిమజ్జన సమయం ఊరేగింపులో ఇతరులపై రంగులు చల్లడం, టపాసులు పేల్చకూడదన్నారు. నిమజ్జన వాహనంలో పరిమితికి మించి ఎవరినీ ఎక్కించుకోకూడదని, నిమజ్జన ప్రాంతాలకు చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులను రాకుండా చూసే బాధ్యత కమిటీ సభ్యులు తీసుకోవాలన్నారు. నిమజ్జనం రోజున ఆయా విగ్రహాలకు కేటాయించిన వరుస క్రమంలోనే నిమజ్జనం జరిగే ప్రదేశానికి తీసుకెళ్లాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు పక్కాగా అందాలి : కలెక్టర్

కడప, అర్బన్ : ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పక్కాగా వారికే అందాలని ఆ మేర అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ బాబూరావునాయుడు ఆదేశించారు. మీకోసం భవనంలో షెడ్యూల్ కులాలు, తెగల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక వినతుల కార్యక్రమం నిర్వహించారు. ఖాజీపేట మండలం పత్తూరు గ్రామానికి చెందిన సరోజ్‌కుమార్ తన భూమి వివరాలను హైకోర్టు ఆదేశాల మేర ఆన్‌లైన్‌లో నమో దు చేయించాలని కడప పట్టణం బహుజన నగర్‌కు చెందిన శంకర్ 17 మంది దళితులకు డి.ఫారాలు మంజూరు చేయించాలని, చిన్నచౌకుకు చెంది న కరుణకుమారి తనకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిస్థలం నిర్మాణానికి అడ్డుతగులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్వో నరసింహారావు, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, స్పెషల్ కలెక్టర్ నాగేశ్వరయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీలక్ష్మి, సాంఘీక సంక్షేమశాఖ డీడీ సరస్వతి పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ నిధులు ఎస్సీ, ఎస్టీలకే దక్కాలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు వారికే చెందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సాంఘీకసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సబ్‌ప్లాన్‌పై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ మేర ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వశాఖలో 16.23 శాతం చొప్పున షెడ్యూల్ కులాలకు, 2.63 శాతం షెడ్యూల్ తెగలకు ప్రత్యక్షప్రయోజనం చేకూరాలన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి ఆత్మహత్య

మైదుకూరు : మండలంలోని జీవి సత్రంలో 60 సంవత్సరాల వృద్ధుడు పురుగుమందు తాగి మృతి చెందాడు. విషయంను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ వృద్ధుడు తెల్లచొక్కా, పంచె కట్టుకొని ఉన్నాడని సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.



మృతి చెందిన వృద్ధుడు

జోరు వర్షం..

● మునిగిన పంట పొలాలు, నిండిన చెరువులు



మైదుకూరులో వరి పంటలో వర్షపు నీరు



వర్షపునీటితో నిండిన దువ్వూరు చెరువు

మైదుకూరు : గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం వరకు మైదుకూరులో జోరున వర్షం కురిసింది. మొత్తం 125 మిల్లీమీటర్లుగా వర్షపాతం నమోదు అయ్యింది. మండలంలోని వనిపెంట సమీపంనుంచి పారుతున్న గోడేరు వంకకు నీళ్లు వచ్చి ఉధృతంగా ప్రవహించింది. పట్టణంలోని అరుదంతినగర్, వెంకటసుబ్బయ్యకాలనీలల్లో నీరు ప్రవహించింది. దీంతో తహసీల్దారు నాగేశ్వరరావు జేసీబీ సహాయంతో తగిన చర్యలు తీసుకున్నారు. అలాగే మండలంలోని జంగంపల్లె, కొత్తపల్లె సమీపంలోని పంట పొలాల్లోకి నీరు చేరడంతో వరి నారు మడులు, పసుపు ఇతర వాణిజ్య పంటల్లోకి నీరు నిలిచింది. దీంతో పాక్షికంగా పంటలు దెబ్బతిన్నారు.

పొంగిన కాలువలు : పట్టణంలోని కడప రోడ్డులోని ఆంధ్ర బ్యాంకు, బస్టాండ్ ప్రాంతంలోకి కాలువ నీళ్లు వచ్చి చేరాయి. దీంతో పాదాచారులు, ద్విచక్రవాహన దారులు ఇబ్బందులు పడ్డారు. ఎగువ ప్రాంతంలో భారీ వర్షం కురవడంతో మండలంలోని గోడేరు వంక ఉధృతంగా ప్రవహించింది. దీంతో మైదుకూరులోని ఎర్రచెరువు, ఉత్సలవరం, చిన్నయ్యగారిపల్లె, యల్లంపల్లె చెరువుల్లో భారీగా నీరు చేరుతోంది. లింగాలదిన్నె వద్ద చెరువు కట్టకు మరమత్తులు చేపట్టారు. ఆలాగే యల్లంపల్లె చెరువులోకి భారీగా నీరు చేరుతుండటంతో కట్ట దెబ్బతినకుండా అధికారులు ట్రాక్టర్లతో మట్టి చేర్చుకట్ట పతిష్టం చేస్తున్నారు.

కేసీ కాలువకు కందూ నీళ్ళు మళ్లింపు

కర్నూలు కడప కాలువకు కుందూ నీటిని మళ్లించారు. శుక్రవారం రాజోలి వద్ద కేసీ కాలువ అధికారులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి కందూ నీటిని కేసీ కాలువ కు మళ్లింపు చేపట్టారు.

కొండపేట కాలువకు నీటి విడుదల : పట్టణంలోని ప్రధాన కేసీ కాలువ నుంచి కొండపేట కాలువకు నీటిని శనివారం విడుదల చేశారు. కేసీ కాలువ ఏఈ చందాని భాష, కేసీ కెనాల్ డిస్ట్రీబ్యూటరీ కమిటీ ఛైర్మన్ రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, ఖాజీపేట మండల నాయకులు కలసి మైదుకూరుకు చేరుకొని కొండపేట కాలువకు నీటిని విడుదల చేశారు.

దువ్వూరు..

దువ్వూరు : వరుణుడి రాకతో బీడుబారిన పంటలు, చెరువులు, కుంటలు ఒక్కసారిగా నీటితో నిండుకున్నాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచి మండల వ్యాప్తంగా 156 మి.మీ. వర్షపాతం నమోదు కావడంతో మండల వ్యాప్తంగా వర్షపునీటితో పంట పొలాలు సంద్రంలా కనిపించాయి. దువ్వూరు చెరువులోకి దాసరిపల్లె వంక, బాలాయపల్లె, మదిరేపల్లె వంకలు ఉధృతంగా ప్రవహించడంతో ఒక్కరోజులోనే నిండుకుండలా కళకళలాడుతూ కనిపించింది. ఏకధాటిగా వర్షాలు కురియడంతో నీలాపురం, బాలాయపల్లె గ్రామాల్లో వీధులు జలమయం అయ్యాయి. వరి, పసుపు, ఉల్లిపంటలు వర్షపునీటిలో మునిగిపోయాయి. నీలాపురం, బాలాయపల్లె మధ్యలో ఉన్న గ్రామీణ రహదారి కోతకు గురైంది. దువ్వూరు ఆనకట్ట వర్షపునీటి ధాటికి ఒక్కరోజులోనే నిండిపోయింది. ఇదే అదునుగా బోరుబావుల కింద రైతన్నలు వరి సాగు చేసేందుకు సన్నద్ధమయ్యారు.

ఖాజీపేట..

ఖాజీపేట: ఖరీఫ్ ఆరంభమై మూడు నెలలైనా అడపాదడపా కురుస్తున్న వర్షాలు రైతుకు పెద్దగా మేలు చేయలేదు. మెట్ట రైతుకు మాత్రం పత్తి జొన్న లాంటి పైర్లను సాగుచేయగా పెన్నానది తీర ప్రాంత రైతులు, బోరుబావుల కింద పొలాలు కొంత మేర నారుమడులు సాగుచేశారు. కేసీ రైతాంగం మాత్రం ఇప్పటికి నిరుత్సాహంగా అగమ్య గోచరంలోనే వున్నారు. రెండు రోజులుగా మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురువడంతో మెట్టపైర్లు ఊపిరి పోసుకోగా నారుమళ్లు పోసిన రైతులు వారి నాట్లకు సిద్దపడ్డారు. అధిక భాగం కేసీ కెనాల్ కింద సాగు ప్రకటన రాకపోవడంతో మెట్టపైర్లు సాగు చేసుకోలేక వరి పండించి గట్టెక్కగలమా అన్న సందేహంలో అగమ్యగోచరంలోనే వున్నారు.



మైదుకూరులోని కడపరోడ్డులో పారుతున్న వర్షం నీరు



వనిపెంట సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న గోడేరు వంక



ఖాజీపేట వద్ద వంతెన పై ప్రవహిస్తున్న నీరు



మైదుకూరుకు చేరిన కేసీ కాలువలో కందూ నీళ్లు

వంతెన తెగి రాక పోకలు బంద్

భూగర్భజలాలు అడుగంటిపోయి వందలాది బోర్లలో నీరు రాక ఎదురుచూస్తున్న సమయంలో గురు, శుక్ర వారాలలో పడ్డ వర్షాలతో మండలంలోని పలు వాగులు వంకలు పొంగి పొర్లాయి. దీంతో చేలల్లో కూడా నీరు చేరడంతో రైతుల సాగుకోసం అప్రమత్తమయ్యారు. ఖాజీపేట, కొమ్మలూరు, మధ్య బీచువారిపల్లె వద్ద మూలవంకకు తాత్కాలికంగా పైపులతో నిర్మించిన వంతెన కొట్టుకుపోవడంతో పలు గ్రామాల ప్రజలు ఖాజీపేటకు రాలేక రాకపోకలు ఆగిపోయాయి.

ఘనంగా గణనాథునికి పూజలు

ఖాజీపేట: వినాయయ చవితి పండుగను పురష్కరించుకుని మండల పరిధిలోని మల్లాయపల్లెలో శుక్రవారం గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయ, కర్పూరం సమర్పించారు. వివిధరకాల పండ్లు, పలహారాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక మహిళలు ముందుండి నిర్వహించటం విశేశం. భక్తులు గణనాథునికి భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం నిమజ్జన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



మల్లాయపల్లెలోని గణనాథుని విగ్రహం వద్ద ఉన్న చిన్నారి భక్తులు

భక్తులకు మొక్కలు పంపిణీ

మైదుకూరు : వినాయకచవితి పండుగ సందర్భంగా పట్టణంలోని వెంకటేశ్వర థియోటర్ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద వచ్చిన భక్తాదులకు వివిధ రకముల మొక్కలను పంపిణీ చేపట్టారు. శ్రీలక్ష్మీమాధవరాయ ఆంజనేయ భీమేశ్వర స్వామి ఆలయం ఛైర్మన్ ఆకుల కృష్ణయ్య ప్రతి ఏడాది ఇలా పలు రకాల పూల మొక్కలను భక్తులకు పంపిణీ చేస్తున్నారు.

వృద్ధులకు అన్నదానం

చాపాడు : మండలంలోని పల్లవోలు గ్రామం వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో శనివారం కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ నాయకులు వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, మైదుకూరు పట్టణాధ్యక్షుడు రవీంద్ర, వైసీపీ నాయకులు లక్షుమయ్య, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మధుపై దాడి చేయడం సిగ్గుచేటు : రెడ్యం



మాట్లాడుతున్న రెడ్యం

ఖాజీపేట : వాహనాలు పక్కకు తీసే విషయంలో శిల్పా చక్రపాణి రెడ్డి వర్గీయులు ఆగ్రహంతో అభిరుచి మధు కారుపై దాడికి దిగి, అద్దాలు పగలకొట్టి, కారు లోనుంచి లాగి మధును చంపేందుకు ప్రయత్నించి తేదేపా వారే మాపై దాడికి పాల్పడ్డారని ఎదురుదాడి చేయడం వైకాపా మార్క్ నీచ రాజకీయమని తేదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఉదయం ఖాజీపేట మండలం, దుంపలగట్టులోని రెడ్యం స్వగృహంలో కేసీ కాలువ ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, తేదేపా జిల్లా కార్యదర్శి బండి వెంకటేష్, తేదేపా మండల ప్రధాన కార్యదర్శి యస్.జలీల్‌అహ్మాద్‌లతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ అభిరుచి మధును హత్య చేసేందుకు ప్రయత్నించిన సమయంలో మధు కారులో నుంచిదిగి సూరజ్ గ్రాండ్ హోటల్ సర్కిల్ వైపు పరుగులు తీసిన వైకాపా వర్గీయులు వెంటాడి రాళ్ళవర్షం కురిపించారన్నారు. తనను తాను రక్షించుకొనేందుకు మధు హోటల్ సర్కిల్‌లో ఉన్న ఓ కొబ్బరి బొండాల దుకాణంలో వున్న కత్తిని తీసుకొని ఎదురు తిరిగారని, పరిస్థితి చేజారడంతో మధును రక్షించేందుకు ప్రభుత్వ గన్‌మేన్ భూపాల్ గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపారని ఆయన వివరించారు. హత్యాయత్నం అంటూ గండికోట శ్రీకాంత్‌రెడ్డి తదితరులు విషప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు.

నేడు పాస్టర్ జ్యోతమ్మ సంతాప సభ

ప్రొద్దుటూరు టౌన్: రాయలసీమ డయాలసిస్ వైస్‌ప్రెసిడెంట్ ఫాస్టర్ జ్యోతమ్మ సంతాపసభ ఆదివారం సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నట్లు గోకుల్‌నగర్ ఎస్‌పీజీ 2 చర్చి ఫాస్టర్ రెవరెండ్ సంజీవరాజ్ తెలిపారు. గోకుల్‌నగర్‌లోని ఎస్‌పీజీ2 చర్చిలో సంతాపసభ జరుగుతుందని క్రైస్తవ సోదరులందరూ సంతాపసభలో పాల్గొనాలని కోరారు.

మిలియన్‌మార్చ్‌కు
'ఒంటేరు'కు ఆహ్వానం

ప్రొద్దుటూరు క్రైం : రాష్ట్ర రాజధాని విజయవాడలో సెప్టెంబర్ 1న జరిగే మిలియన్ మార్చ్‌కు ఏపీ కంట్రిబ్యూటరీ పింఛన్ పథక ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఆహ్వానం అందింది. ఈ సందర్భాన్ని పురష్కరించుకుని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయయాదవ్, ఉపాధ్యక్షుడు రామనరసింహ, రాజారత్నం శనివారం స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఒంటేరు శ్రీనివాసులరెడ్డిని కలిసి మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఒంటేరు మాట్లాడుతూ సెప్టెంబర్ 1నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న సీపీఎస్ ఉద్యోగులకు గ్రాట్యూటీ జీవో 107, కుటుంబ పథకం 121 అమలు పరచడం వల్ల 1.80 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు.సీపీఎస్ రద్దే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ జీవో తీసుకురావడంలో ఎంతో కృషి చేసిన ఒంటేరు శ్రీనివాసులరెడ్డిని సంఘం నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, ప్రేమ్‌నాథ్, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దయ్య, కడప జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు సెమినార్

ప్రొద్దుటూరు క్రైం : జ్యోతిరావు పూలే, బీఆర్ అంబేద్కర్ ఐడియాలజీపై డీలాంగ్ సెమినార్‌ను 27న స్థానిక తల్లంసాయి రెసిడెన్సీలో నిర్వహిస్తున్నట్లు ఆ ఫోరమ్ జిల్లా కన్వీనర్ బి.రామయ్య అన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకర్లతో ఈ విషయం వెల్లడించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడు, ఎఐటీయుసీ నాయకుడు చైతన్యలు ఉన్నారు.

పేదలకు గేటెడ్ కమ్యూనిటీ లాంటి ఇళ్లు నిర్మిస్తాం

● ఎమ్మెల్యే రాచమల్లు దుర్యోధనుడిలా అడ్డుపడుతున్నాడు - మంత్రి ఆది

ప్రొద్దుటూరు అర్బన్:పేదోడి సొంతింటి కలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేర్చబోతున్నారని, పేదలకు గేటెడ్ కమ్యూనిటీ లాంటి కాలనీల్లో ఇళ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర మార్కెటింగ్ గిడ్డంగుల శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. శనివారం అర్బన్ పరిధిలోని 2000 ఇళ్ల నిర్మాణానికి మున్సిపల్ కార్యాలయంలో మంత్రి ఆదినారాయణరెడ్డి భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆది నారాయణరెడ్డి మాట్లాడుతూ జి+3 పద్దతిలో దేశంలోనే ఎక్కడా చేపట్టని అధునాతన గృహ నిర్మాణాలను విదేశీ టెక్నాలజీతో నిర్మిస్తున్నారన్నారు. చేనేతలకు మగ్గం పెట్టుకునేందుకు గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే కేటాయిస్తామన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి దుర్యోధనుడి కంటే ఎక్కువగా గృహ నిర్మాణాలపై దుష్ప్రచారం చేస్తూ అడ్డుపడుతున్నాడన్నారు. దుర్యోధనుడు రాజ్యం కోల్పోయినట్లే రాచమల్లు కూడా పదవి కోల్పోతారని జోస్యం చెప్పారు. నిర్మాణాల వద్ద సీసీ కెమెరాలు పెట్టి పనుల నాణ్యతను పర్యవేక్షిస్తామన్నారు. లబ్ధిదారుడు రుణం తీసుకునేదాన్నిబట్టి సింగిల్, డబుల్, ట్రిబుల్ బెడ్‌రూంలు కేటాయిస్తామన్నారు. 50 పైసలు వడ్డీతో రుణం ఇప్పించి ఉచితంగా స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తుందన్నారు. కేవలం రూ.500 కట్టి రూ.3 లక్షలు లబ్ధ పొందవచ్చన్నారు. పట్టణాల్లో నీళ్ల సమస్య రాకుండా చూస్తామన్నారు. గండికోటకు ఈ ఏడాది ఏడు టీఎంసీలు తెచ్చామని, వచ్చే ఏడాది 26 టీఎంసీలు నీళ్లు తీసుకువస్తామన్నారు. నీళ్లు రావాలంటే శ్రీశైలం నిండాలన్నారు. సెప్టెంబరులో భారీ వర్షాలు పడతాయని శాస్త్రజ్ఞులు కూడా చెప్పు తున్నారన్నారు. సాగునీరు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. పట్టణంలో రోగుల కోసం ఉచితంగా మిని వ్యాన్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నామ న్నారు. జిల్లా ఆస్పత్రికరి ఉచితంగా వ్యాన్‌లో వెళ్లి వ్యాన్‌లో తిరిగి రావచ్చన్నారు. ఇన్ని రకాలుగా ప్రజలకు చంద్రబాబు సేవలు చేస్తా ఉంటే ప్రజల నుంచి మేమడిగేది అయిదేళ్లకు ఒకసారి ఓటు మా త్ర మేనన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల చైర్మన్ లింగారెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు అమృత్ నగర్‌లో స్థలాలు ఇస్తే దూరమన్నారు. నేడు ఆ ప్రాంతం ఎంత విస్తరించిందో చూశారు కదా అన్నారు. రామేశ్వరం పొలంలో నిర్మించే గృహాలు చాలా ఆధునిక పద్ధతుల్లో నిర్మిస్తున్నారన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చెప్పిన సమయంలో ఏదైనా సా ధిస్తా డన్నారు. పట్టిసీమను సాధించినట్లే గృహ నిర్మాణాలు కూడా ఏడాదిలో పూర్తి చే స్తాడన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ఆలస్యంగానైనా పేదలందరికి రెండు విడతలుగా 4150 ఇళ్లు నిర్మిస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటను అమలు చేయడం చంద్రబాబు ఒక్కడికే సాధ్యమన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇళ్లు లేని వారు ఉండకుండా అందరికి సొంత ఇళ్లు ఇచ్చేలా ప్ర యత్నిస్తామన్నారు. అనంతరం మంత్రి ఆది నారాయణరెడ్డి, లింగారెడ్డిని, వరద రాజు లరెడ్డిని, తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డిని ప్రొద్దుటూరు మున్సిపల్ పాలకవర్గం సన్మానించింది. కా ర్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జబివుల్లా, జిల్లా ఆస్పత్రి వర్కింగ్ చైర్మన్ బద్వేలు శ్రీని వాసులరెడ్డి మార్కెట్ యార్డు చైర్మన్ బండి భాస్కరరెడ్డి, మాజీ చైర్మన్ గురివిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ ముసలయ్య, టీడీపీ అధికార ప్రతినిధి నందం సుబ్బయ్య, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫరీద్, కౌన్సిలర్లు కాకుమాని ఆనంద్, మార్తల రామమునిరెడ్డి, కందూరి ఆనసూయ, సూర్యనారాయణరనెడ్డి, ఘంటశాల సావిత్రమ్మ, కోనేటి సునంద, త లారి పుల్లయ్య, మార్కాపురం బాబు, టీడీపీ నేతలు నూరి, రామకృష్ణ, వెంకటకొండయ్య, కోఆప్షన్ సభ్యులు హమీద్, చాంద్‌బాష, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రత్నరాజు, ఆర్‌వో మునికృష్ణారెడ్డి పాల్గొన్నారు. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు శివారెడ్డి, సదాశివయ్య, ఓబులేసు, ఎస్ఐలు చిన్నపెద్దయ్య, మధుసూదన్‌రెడ్డి, కృష్ణంరాజునాయక్, చంద్రశేఖర్ బందోబస్తు నిర్వహించారు.



మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

ఎంతో సంతోషంగా ఉంది



ప్రొద్దుటూరు పట్టణంలో మూడు ఇళ్లు మారాను. ఒక్కో ఇంటిలో సుమారు 10 నుంచి 15 సంవత్సరాలు అద్దెకు ఉండటం జరిగింది. ఇన్నేళ్ల తరువాత ప్రొద్దుటూరు పట్టణంలో సొంతింటి కళ నెరవేరడం ఎంతో సంతోషంగా ఉంది. చంద్ర బాబు ఇళ్లు ఇచ్చి పేదలను ఆదుకుం టున్నాడు.

- డి.అనసూయ, లబ్ధిదారురాలు

చంద్రబాబు చెప్పిందొకటి, చేసేదొకటి

● ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ధ్వజం



కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే ప్రసాద్‌రెడ్డి, వైసీపీ కౌన్సిలర్లు

ప్రొద్దుటూరు అర్బన్:టీడీపీ ఎన్నికల మేనిఫేస్టోలో పేదవాళ్లకు ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు చెప్పిందొకటి, చేసేదొకటిగా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. శనివారం మున్సిపల్ కమిషనర్ శేషన్నను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణానికి దూరంగా 7 కి.మీ. దూరంలో నిర్మించే గృహ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామన్నారు. మూడు సెంట్లలో ఉచితంగా నిర్మిస్తామని, ప్రజలను మోసం చేస్తూ సెంటు, అర సెంటులో పిచ్చుకగూళ్లు నిర్మిస్తూ వాటికి రూ.500, రూ.50 వేలు, రూ.లక్ష లబ్ధిదారుని వాటా కింద వసూలు చేయడం దారుణమన్నారు. బ్యాంకు రుణాలు తీసుకుని లబ్ధిదారులను 30 యేళ్లపాటు రుణగ్రస్థులను చేయాలని తలపెట్టిన ఈ పథకాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వైసీపీ ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు యామిని, రమాదేవి, శివకుమార్ యాదవ్, టప్పా గైబూసా, శాంతి, వరలక్ష్మి, కృష్ణవేణి, సరస్వతి, వైసీపీ నేతలు బంగారు రెడ్డి, పోసా భాస్కర్, వరికూటి ఓబుళరెడ్డి, బీఎన్‌ఆర్ షేక్షావలి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో భారీ వర్షం

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: గత నాలు గు రోజులుగా ప్రొద్దుటూరులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లు, కాలువల్లో మురుగునీరు ప్రవహిస్తోంది. శ్రీరాంనగర్, శ్రీనివాసనగర్, సంజీవనగర్, స్వరాజ్యనగర్ తదితర ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచింది. ప్రజలు ఇ బ్బందులు పడ్డారు. ప్రొద్దుటూరు ఆర్‌అండ్‌బీ డివిజన్ ప్రాంతంలోని చాపాడు మండలంలో లోలెవెల్ బ్రిడ్జిలపై నీటి ప్రవాహలతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడినట్లు డిఇఇ సుబ్బరాయుడు తెలిపారు. కొన్ని వంతెనలు దెబ్బతిన్నాయన్నారు. గతంలోని మరమ్మతు పనులు నీటి ప్రవాహంతో దెబ్బతిన్నట్లు తెలిపారు. బ్రిడ్జీ నిర్మాణం పనులకు రూ.7 లక్షల అంచనాలతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

టీడీపీ జిల్లా కార్యదర్శి పదవికి గోపిరెడ్డి రాజీనామా

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తనకు పార్టీలో జిల్లా కార్యదర్శిగా పదవి ఇచ్చినందుకు పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులరెడ్డి, పార్టీ జిల్లా పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజీనామా లేఖను జిల్లా పార్టీ కార్యాలయానికి పంపుతున్నట్లు తెలిపారు.

ఘనంగా మదర్‌థెరిసా జయంతి



పాఠశాలకు డ్రమ్ము, డస్ట్‌బిన్లు, బకెట్లతో పాటు విజేతలకు బహుమతులను అందించిన దృశ్యం

ప్రొద్దుటూరు క్రైం : రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వైవీఎస్ బాలికోన్నత పాఠశాల అవరణలో మదర్‌థెరిసా జయంతి వేడకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో సావిత్రమ్మ హాజరై మాట్లాడారు. మదర్‌థెరిసా సంఘసేవ చేసి అంతర్జాతీయ ఖ్యాతిని సాధించారన్నారు. ఆమె అశయాలను అదర్శంగా తీసుకోవాలన్నారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ మదర్‌థెరిసా భారతదేశంలో 45 సంవత్సరాలు సంఘసేవ చేస్తూ ఎంతో మంది పేదలను అదుకున్నారన్నారు. అనాథలకు, వితంతువులకు అసరాగా నిలవడమే కాకుండా ఎన్నో వైద్య శిబిరాలను నిర్వహించారని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశీప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మదర్‌థెరిసా అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అలాగే రోటరీక్లబ్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ ప్రొద్దుటూరు శాఖ వారు పాఠశాల అవసరాల నిమిత్తం నీళ్లడ్రమ్ము, 10 డస్ట్‌బిన్‌లు, 10 బకెట్లు అందించారు. మదర్‌థెరిసా జయంతిని పురష్కరించుకుని వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ సెక్రెటరి పెంచలయ్య, ఆడిటర్ సాధు గోపాలక్రిష్ణ, నరసింహారావు, సీవీ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, జాకీర్‌అహమ్మద్, రాజ్‌కుమార్, రోటరాక్ట్ ఉపాధ్యక్షుడు మహమూద్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

మహిళ అభ్యున్నతితోనే దేశ ప్రగతి

కడప, ఎర్రముక్కపల్లె : మహిళ అభ్యున్నతితోనే దేశం ప్రగతి సాధించే అవకాశముందని జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యురాలు ఎన్. శిరీష పేర్కొన్నారు. కడప ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళ సమానత్వ దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ తను అనుకున్న లక్ష్యంను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ సుబ్బనరసయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, మహిళాసాధికారత విభాగం కన్వీనర్ శివపార్వతి, కన్వీనర్, రాజేశ్వరి అధ్యాపకులు ఉదయశ్రీ, భారతి, సావిత్రి, శాంతిలత, కల్పన పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలతో నగదు కొరతను అధిగమించవచ్చు



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

కడప, స్పోర్ట్స్ : డిజిటల్ లావాదేవీలు జరపడం వల్ల నగదు కొంత సమస్యను అధిగమించవచ్చని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ ఎన్.సుబ్బనరసయ్య తెలిపారు. సోమవారం కళాశాల నుంచి సైనిక్ సర్కిల్ వరకు ఎన్‌సీసీ క్యాడెట్లు డిజిటల్ లావాదేవీలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి డాక్టర్ నీలయ్య, డాక్టర్ మహేష్, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేసేంత వరకు పోరాటం


పోస్టర్ విడుదల చేస్తున్న ఎస్టీయూ నాయకులు

కడప, ఎర్రముక్కపల్లె : సీపీఎస్ విధానం రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యు.జయరామయ్య హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 29న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కడప ఎస్టీయూభవన్‌లో శనివారం సీపీఎస్ రద్దు చేయాలంటూ కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎంరమునాథరెడ్డి, ఎస్ఎండీ ఇలియాస్‌బాషా, జిల్లా ఆర్థిక కార్యదర్శి బాలగంగిరెడ్డి, రాష్ట్రమున్సిపల్ కన్వీనర్ రవిశంకర్‌రెడ్డి, జిల్లా నాయకులు హైదర్‌వలి, శంకరయ్య, మహ్మద్‌రఫీ పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల చట్టం కమిటీ సభ్యులుగా
దౌలత్‌ఖాన్



కడప, ఎర్రముక్కపల్లె : దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ఆధారంగా ప్రభుత్వం తయారు చేసే కమిటీ సభ్యులుగా హెలెన్‌కెల్లర్స్ బధిరుల ఉన్నత పాఠశాల పునరావాస కేంద్రం కరస్పాండెంట్ పి.దౌలత్‌ఖాన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కమిటీలో 14 మంది సభ్యులు వుంటారు. మొదటి సమావేశం ఈనెల 30, 31వ తేదీల్లో విజయవాడలో జరుగుతుందన్నారు.

రొచ్చు..రొచ్చుగా...

కడప, రవీంద్రనగర్ : కడప కార్పొరేషన్ వర్షం నీటితో రొచ్చురొచ్చుగా మారింది. బీసీ, మైనార్టీల ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిసి కూడా అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. దీంతో వర్షం నీటితో ఇంటర్వ్యూలు జరిగే ప్రాంగణం అంత రొచ్చురొచ్చుగా మారిపోయింది. చేసేది లేక మేయర్ ఛాంబరులోకి మార్చారు. కార్పొరేషన్ దగ్గర పరిస్థితి ఇలా వుంటే కాలనీలో నివసించే ప్రజల గోడును వీరు ఏమి పట్టించుకుంటారు. రెండు రోజుల నుంచి కురిసిన వర్షానికి కార్పొరేషన్ ముందు భాగం సముద్రాన్ని తలపిస్తోంది. కార్పొరేషన్ దగ్గర పరిస్థితులు వుంటే ప్రజల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి. కార్పొరేషన్ ముందు ప్రాంతం తగ్గుగా వుండడం వల్ల వర్షం నీరంతా అక్కడ వచ్చి చేరింది. కాలువ చిన్నదిగా వుండడం వల్ల మురుగునీరు పోక నీరంతా నిల్వ వుంది. ఇలా వుండడం వల్ల రోడ్లపైకి నీరు వచ్చి చేరింది. దీని వల్ల ప్రజలు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. అధికారులు తమ ముందున్న నీటినే పట్టించుకోలేదు. అంతుగాకవర్షం నీరంతా నిల్వ వున్నచోట ట్రాన్స్‌పార్మర్ వుంది. నీరంతా దానిలోకి చేరుతోంది. అక్కడ ప్రమాదం జరగక ముందే అధికారులు గమనించి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


రొచ్చురొచ్చుగా మారిన కార్పొరేషన్‌లో బీసీ, మైనార్టీ ఇంటర్వ్యూలు జరిగే ప్రాంతం


ఇంటర్వ్యూలు జరిగే ప్రాంతం


కార్పొరేషన్ ముందు సముద్రంలా...

'బ్యాంకు అధికారులు సహకరించడం లేదు'


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న మహిళలు

కడప, ఐటిఐసర్కిల్ : ప్రభుత్వ రుణాలు పొందడానికి అవసరమైన బ్యాంక్ అకౌంట్లు తెరవడం కోసం ఆయా బ్యాంకు అధికారులు స్పందించడం లేదని జిల్లా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతూ శనివారం ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన పలువురు మహిళలు జిల్లాకలెక్టర్ బాబూరావునాయుడుని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు ఎంవీ. లక్ష్మీ, కే. నారాయణమ్మ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం పలు పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తోంది. భాగంగానే మహిళలకు కార్పొరేషన్ల ద్వారా బ్యాంకుల అనుసంధానంతో రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటనలు చేస్తున్నారు. బ్యాంకు రుణాలు తీసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే ఆశతో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నామన్నారు. మండల స్థాయిలో జరిగిన ఇంటర్వ్యూల్లో ఎంపికై కార్పొరేషన్ అధికారులు కూడా రుణాలు మంజూరు చేశారు. అయితే బ్యాంకు అధికారులు మాత్రం అకౌంట్లు తెరవకుండా అన్యాయం చేస్తున్నారని దీంతో తాము రుణాలు పొందలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగవేణి, అంజనదేవి, నాగలక్ష్మీ, విజయలక్ష్మీ, అరుణ, శ్రీదేవి పాల్గొన్నారు.

సినిమా గైడ్
కడప సినిమాలు

మురళి	: జయజానకి నాయక
రవి	:నేనే రాజు నేనే మంత్రి
సుధ	: ఫిదా
ప్రతాప్	: ఆనందో బ్రహ్మ
అమీర్	: అనబెల్
రమేష్	: గౌతమ్‌నంద
తాహర్	: జనతాగ్యారేజ్
అప్సర	: నిన్నుకోరి
రాజా	: వివేకం
ఎస్ఆర్	: లై

హోంగార్డు సతీమణికి ఆర్థికసాయం



కడప, క్రైం : ఇటీవల మృతి చెందిన హోంగార్డు లక్షుమయ్య భార్య తిరుపతమ్మకు రూ.15వేల చెక్కును శనివారం ఎస్పీ అట్టాడ బాబూజీ అందజేశారు. సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి వుంటామని సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. తిరుపతమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయకుమార్, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

కడప, రవీంద్రనగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ అభివృద్ధి కోరుకునేవారు అయితే జిల్లాలో ఉక్కు పరిశ్రమను స్థాపించాలని వివేకానంద డిస్టెంట్ ఎడ్యుకేషనల్ కరస్పాండెంట్ సింగరయ్య అభిప్రాయడ్డారు. ఆర్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 51వ రోజు శనివారం ఉక్కు దీక్షలలో పాల్గొన్న వారికి పూలమాలలు వేసి మాట్లాడారు.దీక్షలో మార్కెట్‌యార్డు హమాలీలు, ఖాసిం, సయ్యద్, మౌలాలి, పెంచలయ్య, ఓబులేసు, సుబ్బరాయుడు, సుబ్బమ్మ, కేశవ, అయవారమ్మ, సారమ్మ పాల్గొన్నారు.


దీక్షలకు మద్దతు తెలుపుతున్న సింగరయ్య

ఆంధ్రజ్యోతి రాయచోటి
4
కడప y ఆదివారం 27 ఆగస్టు 2017
రాయచోటి y రాయచోటి టౌన్ y రాయచోటి రూరల్ y లక్కిరెడ్డిపల్లె y సంబేపల్లె
రామాపురం y చిన్నమండెం y గాలివీడు

మండలానికి 200 క్వింటాళ్ల అలసందలు, ఉలవలు మంజూరు

రామాపురం: రబీసీజన్‌కు సంబంధించి మండలానికి 150 క్వింటాళ్ల అలసందలు, 50 క్వింటాళ్ల ఉలవలు మంజూరైనట్లు మండల వ్యవసాయాధికారి శ్రీకర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ కాయలు, కందులు తీసుకోకుండా ఉండే రైతులకు 25 కేజీల అలసందలు, 25 కేజీల ఉలవలు అందించడం జరుగుతుందన్నారు. వేరుశనగ కాయలు మాత్రమే తీసుకొన్న రైతులకు 25 కేజీలు మాత్రమే ఇస్తామన్నారు. ఈనెల 30వ తేదీ నుంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

వాడవాడలా కొలువైన గణనాథులు


గాలివీడులో కొలువైన బొజ్జగణపయ్య


కర్నపువాండ్లపల్లెలో పూజలందుకుంటున్న గణేష్


వినాయకుడికి పూజలు చేస్తున్న ప్రజలు


లక్కిరెడ్డిపల్లె వినాయకుడి వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం


చిన్నమండెం బలిజపల్లెలో గణపతికి పూజలు చేస్తున్న టీడీపీ నేత సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటిటౌన్: హిందువులు అత్యంత ఘనంగా నిర్వహించే పండుగలలో వినాయక చవితి ఒకటి. వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకుని శుక్ర, శనివారాల్లో రాయచోటి పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వాడవాడలా బొజ్జ గణపయ్యలు వెలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి రాజులకాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద పూజలు నిర్వహించి బీసీ నాయకుడు విజయభాస్కర్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే సాయిబాబా ఆలయం వద్ద వినాయకుడికి పూజలు చేసి అన్నదానం చేశారు. పట్టణంలోని కొత్తపేట వినాయకుడి విగ్రహం వద్ద వైసీపీ నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పూజలు నిర్వహించారు. అలాగే టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు కొత్తపేటలోని ఎస్వీ విద్యామందిర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేటలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి పూజలు నిర్వహించారు. అలాగే పలు విగ్రహాల వద్ద భక్తులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మండల పరిధిలోని శిబ్యాల, మాధవరం, పెమ్మాడపల్లె, దిగువ అబ్బవరం, గొర్లముదివేడు, చెన్నముక్కపల్లె తదితర గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లక్కిరెడ్డిపల్లెలో...: మండలంలోని దాదాపు 13 గ్రామ పంచాయతీల్లో 50కి పైగా గణనాధుని విగ్రహాలు ఏర్పాటు చేశారు. లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలి, టీచర్స్‌కాలనీ, ఆర్టీసీ బస్టాండు, చౌటపల్లె, అనంతపురం, దప్పేపల్లె, పందిళ్లపల్లె, మద్దిరేవుల గ్రామాల్లో 15 అడుగుల పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతిరోజు గణనాధునికి పూజలు నిర్వహించారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలిలో ఉన్న వినాయకుని వద్ద బాబుస్టూడియో నిర్వాహకులు రాజేంద్రబాబు, భాస్కర్, అలాగే బాలాజీనగర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద గంగిశెట్టి, వెంకటక్రిష్ణయ్య, రవిశంకర్ రెడ్డి, బసయ్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో తెలుగునాడు పారామెడికల్ అసోషియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ రెడ్డెయ్య మూడు రోడ్ల కూడలిలో సాసవల చెన్నమ్మ కథ ఏర్పాటు చేయించారు.

గాలివీడులో...: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకొని వాడవాడలా ఏర్పాటు చేసిన గణేష్ మండలాల్లో గణనాధులు కొలువుతీరారు. మండల కేంద్రంలోని పక్కీరారెడ్డిగారిపల్లెలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో వేదపండితులు నాగఫణికిశోర్‌శర్మ పూజలు చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు యదభూషణ్ రెడ్డి, రామాంజులు, శ్రీనివాసులు, ఆంజినేయులు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

సమరసత ఆధ్వర్యంలో...: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెలిగల్లు, అరవీడు, గరుగుపల్లె, ప్యారంపల్లె, గుండ్లచెరువు గ్రామాల్లో వినాయక విగ్రహాలకు పూజలు చేసి నగర సంకీర్తన భజనలు చేశారు. వినాయక చవితి గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమలో బెల్లాల రవీంద్రారెడ్డి, సభ్యులు శివారెడ్డి, సుజాత, శేఖర్ నాయుడు, రమణ, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామాపురంలో...: మండలంలోని నల్లగుట్టపల్లె పంచాయతీ కర్రపువాండ్లపల్లెలో వినాయకచవితి సందర్భంగా భారీ గణేష్ విగ్రహాలను కర్నపు విశ్వనాధరెడ్డి గ్రామస్తులతో కలిసి ఏర్పాటు చేశారు. శుక్రవారం పురోహితులు, వేదమంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా అలంకారాలు, అభిషేకాలు పూజలు చేశారు. అనంతరం నల్లగుట్లపల్లె కొత్తపల్లెలో గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పూజలు చేసి ఊరేగింపుగా వినాయకుడి నిమజ్జనం నిర్వహించారు.

సంబేపల్లెలో...: వినాయక చివితి సందర్భంగా మండల వ్యాప్తంగా ఊరూవాడా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు చేసి ఉండ్రాళ్లు ప్రసాదంగా పంచిపెట్టారు. సంబేపల్లె, దేవపట్ల, దుద్యాల, పెద్దజంగంపల్లె, అడవికమ్మపల్లె, గాండ్లపల్లె, ఎస్. సోమవరం, గుట్టపల్లె, శెట్టిపల్లె, నారాయణరెడ్డిపల్లె, మోటకట్ల గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేశారు.

చిన్నమండెంలో...: వినాయక చవితి ఉత్సవాలను పురష్కరించుకొని మండలంలోని వాడ వాడలా వినాయక విగ్రహాలను కొలువుదీర్చారు. శుక్రవారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేశారు. చిన్నమండెం బలిజపల్లె, బస్టాండు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అతి పెద్ద వినాయక విగ్రహాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. మండలంలో 123 పల్లెలు ఉంటే దాదాపు 50 గ్రామాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. వినాయక చవితి సందర్భంగా పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.


అన్నదానం ప్రారంభిస్తున్న రాంప్రసాద్‌రెడ్డి


చిన్నమండెం బస్టాండులో, కేశాపురంలో గణనాథుడికి పూజలు చేస్తున్న వైసీపీ నేత రాంప్రసాద్‌రెడ్డి



వినాయక మందిరాల వద్ద అల్లర్లు చేస్తే కఠిన చర్యలు

లక్కిరెడ్డిపల్లె/సంబేపల్లె: మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మందిరాల్లో అల్లర్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ పుల్లయ్య పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లె సర్కిల్ కార్యాలయంలో ఉత్సవ విగ్రహ నిర్వాహకులకు సమావేశం నిర్వహించారు. అలాగే సంబేపల్లె ఎస్ఐ సయ్యద్ హసం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఉత్సవ నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసినచోట రికార్డు డ్యాన్సులు, సినిమా పాటలు వేయరాదన్నారు. భక్తిభావంతో భజనలు చేయాలన్నారు. ఆర్కెస్ట్రాలు పెట్టవద్దన్నారు. నిమజ్జనంలో మద్యం తాగి ఇతరులపై రంగులు చల్లడం మంచిది కాదన్నారు. అలాగే ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఉత్సవ నిర్వాహకులు ముందుగానే పోలీసులతో అనుమతి పొందాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేష్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ చంద్రనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





కొత్తపేటలో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న మదన్‌మోహన్‌రెడ్డి.. కొత్తపేట ఎస్వీ విద్యామందిర్ సమీపంలో వినాయకుడికి పూజలు చేస్తున్న సుగవాసి ప్రసాద్‌బాబు.. రాజులకాలనీలో వినాయకుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి.. లక్కిరెడ్డిపల్లె బాలాజీనగర్‌లో పూజలందుకుంటున్న గణనాధుడు

మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడుదాం



రామాపురం: మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడుదామని డిలీఫ్ బిల్ కాన్ ప్రాజెక్టు మేనేజర్ శుభచంద్రనిగం అన్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కొత్తరోడ్డు నారాయణపురం సమీపంలో ఉన్న డిలీప్ బిల్ ఖాన్ క్యాప్ ఆవరణంలో శనివారం 1200 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో మామిళ్లపల్లె శివయ్య, సుబ్బారావు, ఏకే సింగ్, ధన్‌రాజ్, గుప్త తదితరులు పాల్గొన్నారు.

108లోనే ప్రసవం

● తల్లీబిడ్డ క్షేమం


మగబిడ్డకు జన్మనిచ్చిన గురుమల్లేశ్వరి

లక్కిరెడ్డిపల్లె: మండలంలోని దప్పేపల్లె పంచాయతీలోని గల్లావాండ్లపల్లెకు చెందిన గురుమల్లేశ్వరి శనివారం తెల్లవారుజామున 108లో ప్రసవించి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా గల్లావాండ్లపల్లె నుంచి లక్కిరెడ్డిపల్లె ఆసుపత్రికి వస్తుండగా వర్షంలో డీ.రామాపురం సమీపానికి చేరుకునేసరికి గురుమల్లేశ్వరి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ మేరకు 108 సిబ్బంది శ్రీనివాసులు, రామాంజులు లక్కిరెడ్డిపల్లె ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించి క్షేమంగా తల్లీబిడ్డలను ఇంటికి చేర్చారు.

విశ్వ మాతృమూర్తి మధర్ థెరీసా

గాలివీడు: తన శేష జీవితాన్ని ప్రజాసేవకు, సమాజాభివృద్ధికి కృషి చేసిన మధర్ థెరీసా విశ్వమాతృమూర్తిగా ఖ్యాతి గావించిందని డాక్టర్ పుల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం మధర్ థెరీసా జయంతిని పురష్కరించుకుని శ్రీవెంకటేశ్వర వైద్యశాలలో రోగులకు నారాలోకేష్ సేన అధ్యక్షుడు రేవనూరి రాజ్‌కుమార్ పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల వారి శ్రేయోభివృద్ధికి మధర్ థెరీసా విశేష కృషి చేశారన్నారు. కార్యక్రమంలో చెక్కా రాజేష్, నరేష్, మనోహర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

విజేతలకు బహుమతులు

పోరుమామిళ్ల : మట్కా నిర్మూలన అంశం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలు అయిన వారికి పోరుమామిళ్ల ఎస్ఐ పెద్ద ఓబన్న నిఘంటువులను పంపిణీ చేశారు. పట్టణంలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఎస్పీ ఆదేశాల మేరకు పరివర్తన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మట్కా నిర్మూలన అంశంపై వ్యాసరచన పోటీలు ని ర్వహించారు. ఈ పోటీల్లో లావణ్య, శిరీష, క రిష్మ అనే విద్యార్థినీలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి శనివారం సాయంత్రం ఎస్ఐ నిఘంటువులను పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బెల్టుషాపులు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిసినా, తమకు సమాచారం ఇవ్వాలని, వారిపేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ పాండురంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బద్వేలులో చాపకింద నీరులా మట్కా

● రోజుకు రూ.లక్షల్లోనే ● పట్టించుకోని పోలీసు యంత్రాంగం

బద్వేలు : బద్వేలు పట్టణంలో చాపకింద నీరులా మట్కా విచ్చలవిడిగా రోజుకు రూ.లక్షల్లో జరుగుతోంది. ఆయాప్రాంతాల్లో మట్కా నిర్వాహకులు పెద్ద ఎత్తున మట్కా నిర్వహిస్తున్నారు. రోజుకు దాదాపు రూ. 20లక్షలుపైబడి చేతులు మారుతోంది, మట్కా ఆడేప్రదేశాలు పోలీసులకు తెలిసినప్పటికీ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినవస్తున్నాయి. ప్రొద్దుటూరు కేంద్రంగా బద్వేలులో మట్కా సాగుతున్నట్లు సమాచారం. బద్వేలులో ఇద్దరు, ముగ్గురు మట్కానిర్వహిస్తూ, ప్రొద్దుటూరు మట్కా నిర్వాహకులతో సంబంధాలు ఏర్పరుచుకొని మట్కాఆటను యథేచ్ఛగా సాగిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.

పేదలే బలి : ఎక్కువశాతం మంది నిరుపేదలు, ఆటోడ్రైవర్లు, రిక్షాతొక్కేవారు మట్కా మహమ్మారి భారినపడి అనేక మంది జీవితాలు వీధిన పడిన సందర్భాలు అనేకం. మట్కాకు అలవాటుపడిన వారు చాలా మంది భారీస్థాయిలో డబ్బులతోపాటు బంగారునగలు తాకట్టుపెట్టి ఆడుతున్నట్లు సమాచారం. పేదవారికి ఆశచూపి మట్కానిర్వాహకులు వారి వద్ద నుంచి నిలువుదోపిడీ చేస్తున్నారు. తక్కువ స్థాయిలో అమౌంట్ మట్కాకు కడితే అధికమొత్తంలో డబ్బుపొందవచ్చని దురాశతో పేదవారు మట్కా మహమ్మారిభారినపడి చేతులారా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పోలీసులు అప్పుడప్పుడు హడావిడిచేసి, నామమాత్రపు కేసులు పెట్టి వదిలేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. బద్వేలు బస్టాండు సమీపంలో, పోరుమామిళ్ల బైపాసురోడ్డులో సిద్దవటంరోడ్డులోని మార్కెట్‌యార్డు పరిసర ప్రాంతాల్లో మట్కా ఆడుతున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం. బద్వేలులో మట్కా యథేచ్ఛగా కొనసాగుతున్నా, పోలీసులు పట్టించుకోకపోవడంతో బద్వేలులో మట్కా విచ్చలవిడిగా జరుగుతోంది. ఇప్పటికైనా పోలీసు అధికారులు మట్కాపై ప్రత్యేక దృష్టిసారించి, మట్కా ఆటకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

సీపీఎస్ రద్దు విధానానికి ఉద్యోగస్తులు సహకరించాలి

బద్వేలు టౌన్ : సీపీఎస్ రద్దు విధానానికి ఉద్యోగస్తులందరూ కలసి వచ్చి సహకరించాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రీబ్యూటరీ పెన్షన్‌స్కీం ఎంప్లాయీస్ అసోషియేషన్ సహ అధ్యక్షుడు రామక్రిష్ణ, ఉపాధ్యక్షుడు దస్తగిరిలు అన్నారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మిలియన్ మార్చ్ సెప్టెంబర్ 1అనే గోడపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో జరిగే మిలియన్‌మార్చ్‌లో ఉద్యోగస్తులందరూ పాల్గొని సీపీఎస్ రద్దు విధానానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, గురుశేఖర్, నూర్‌అహమ్మద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

Interview ఇంటర్వ్యూ — **ఎంపీడీఓ ఎస్ఎండీ అయూబ్**



కాశినాయన : మండలంలోని 15 పంచాయతీల పరిధిలో పారిశుధ్యంతోపాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు ఎంపీడీఓ ఎస్ఎండీ అయూబ్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉన్నంతలోనే మెరుగైన సేవలుఅందిస్తున్నామన్నారు.

ప్రశ్న : మండలంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి ?

జ : కాశినాయన మండలానికి 14వ ఫైనాన్స్ కింద రూ.1.4 కోట్లు నిదులు మంజూరయ్యాయని, ఇందులో 50 శాతం గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మానానికి కేటాయించాము, మిగిలినవాటిలో 25 శాతం తాగునీటికి, 15 శాతం విద్యుత్తు బిల్లులకు, 5 శాతం పారిశుధ్యానికి, 5 శాతం కంప్యూటరైజేషన్‌కు కేటాయించాము,

ప్రశ్న : మండలంలో సిబ్బంది కొరత ఏమైనా ఉందా ?

జ : మండలం ప్రారంభంలో 15 మంది గ్రామపంచాయతీ సెక్రటరీలు ఉండేవారు, ప్రస్తుతం నలుగురు పనిచేస్తున్నారు. దీంతో ఒక్కొక్కరికి 4 పంచాయతీలు కేటాయించాము,

ప్రశ్న : నిరుద్యోగులకు సబ్సిడీ రుణాలు సకాలంలో అందుతున్నాయా ?

జ :నిరుద్యోగులకు ఇచ్చే సబ్సిడీ రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నాము, గత సంవత్సం 48 యూనిట్లు మంజూరుకాగా, గ్రౌండ్ వర్క్ పూర్తిచేసి జాబితాను బ్యాంకర్లకు పంపాము. ఈ సంవత్సరం 105 యూనిట్లు మంజూరయ్యాయి. ఇప్పటికే వాటికి ఇంటర్వ్యూలు నిర్వహించాము, ప్రస్తుతం గ్రౌండ్‌వర్క్ చేస్తున్నాము.

ప్రశ్న : పారిశుధ్యంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ : 14వ ఫైనాన్స్ నిధుల నుంచి 5 శాతం నిధులతో అన్ని పంచాయతీలకు బ్లీచింగ్, సున్నము స్టాక్ పెట్టాము. గంగనపల్లె, అమగంపల్లె, నర్సాపురం, చెన్నవరం, తదితర పంచాయతీల్లో మురుగుకాలువల్లో పూడికను తొలగించాము.

ప్రశ్న : మండలానికి ఇనామినేషన్ నిధులు ఏమైనా వచ్చాయా ?

జ : కాశినాయన మండలంలో గంగనపల్లె, రంపాడు, వరికుంట్ల, గొంటువారిపల్లె పంచాయతీలకు ఇనామినేషన్ నిధులు రూ. 7 లక్షలు చొప్పున నిదులు వచ్చాయి వీటిని ఆయా గ్రామాల్లో సిమెంట్‌రోడ్లకు వినియోగించాము.

ప్రశ్న : దెబ్బతిన్న సిమెంట్‌రోడ్లకు మరమ్మతులు చేయలేరా ?

జ : మండలంలోని పిట్టిగుంట ఎస్సీకాలనీతోపాటు మరికొన్ని గ్రామాల్లో సిమెంట్‌రోడ్లు దెబ్బతిన్నాయి. వీటికి 14వ ఫైనాన్స్ నిధులతో మరమ్మతులు చేపట్టాలంటే సంబంధిత డీఈఈ అప్రూవల్ ఇస్తే 14వ ఫైనాన్స్ నిధులతో వాటిపై సిమెంట్‌రోడ్లు వేసేందుకు అవకాశం ఉంటుంది.

చెరువుల పరిశీలన

పోరుమామిళ్ల : వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో పురవీధుల్లో, గ్రామాల్లో కొలువుతీరిన ఘననాథుని విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి చెరువులను పోరుమామిళ్ల తహసీల్దార్ శేషారాం సింగ్, ఎస్ఐ పెద్దఓబన్నలు పరిశీలించారు. శనివారం రాజాసాహెబ్‌పేట చెరువును వారు పరిశీలించారు.

సీఎం సహాయనిధి పంపిణీ

బద్వేలు : అట్లూరు మండలం తంభళ్లగొంది గ్రామానికి చెందిన సి.చెన్నకేశవరెడ్డికి సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ. 25 వేల చెక్కును శనివారం వైవీయూ పాలక మండలి సభ్యురాలు ఎన్‌డీ విజయజ్యోతి పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు బీరం జయరామిరెడ్డి, గురురాజ, గోపాల్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, నరసింహారెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ. 15వేల చెక్కును వైవీయూపాలక మండలి సభ్యురాలు విజయజ్యోతి పంపిణీ చేశారు. మండలంలోని రంగసముద్రం పంచాయతీ పరిధిలోని కంభంపాటి రవి కుటుంబసభ్యులకు ఆమె శనివారం చెక్కును పంపిణీ చేశారు.

కలసపాడులో..

కలసపాడు : కలసపాడులోని వైవీయూ పాలక మండలి సభ్యురాలు విజయజ్యోతి స్వగృహంలో శుక్రవారం చెక్కులను పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి కింద కాశినాయన మండలం, కోడిగుడ్లపాడుకు చెందిన చెరకూరి దస్తగిరికి రూ. 1.10లక్షలు, అదే మండలం నర్సాపురం గ్రామానికి చెందిన సుబ్బరావుకు రూ. 8వేలు చెక్కులను పంపిణీ చేశారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శివరామ

పోరుమామిళ్ల : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బద్వేలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వి. శివరామక్రిష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి ఆయన వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసి తోటోత్సవ కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించారు.

ఆక్రమణలు తొలగిస్తాం ఆర్డీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వీరబ్రహ్మం

బద్వేలు : బద్వేలు పట్టణంలోని నాలుగురోడ్ల కూడలి సెంటర్‌లో రహదారుల వెంబడి ఉన్న ఆక్రమణలను తొలగించి రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని రాజంపేట ఆర్డీఓ వీరబ్రహ్మం పేర్కొన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ అధికారులు, దుకాణ దారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, బద్వేలు పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో రహదారి సమీపంలోని ఆర్‌అండ్‌బీ స్థలంలో ఎంత వరకు ఆక్రమణలు ఉన్నాయో ఆ మేరకు తొలగిస్తామని ఆయన పేర్కొన్నారు. దుకాణ దారులు ఆక్రమణల తొలగింపునకు సహకరించి పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం దుకాణదారులు కొద్దిమేరకైనా స్థలం ఇవ్వాల్సిందిగా ఆర్డీఓ దృష్టికి తీసుకువచ్చారు. ఆర్‌అండ్‌బీ స్థలంలో ఎలాంటి కట్టడాలుకానీ, దుకాణాలుకానీ ఏర్పాటు చేసేందుకు వీలు ఉండదని ఆర్డీఓ వారికి తెలిపారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిని ఆర్డీఓతో పాటు ఆర్‌అండ్‌బీ అధికారులు పరిశీలించారు.

గోపవరం మండలంలో రోజు రోజుకు భూకబ్జాలు అధికమవుతున్నాయని, వెంటనే భూఆక్రమణపై ప్రత్యేక దృష్టిపెట్టి, భూములు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి ప్రభుత్వభూములను స్వాధీనం చేసుకోవాలని అర్హులైన వారికి పంపిణీ చేయాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి వీరశేఖర్, పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్, జకరయ్యలు ఆర్డీఓ వీరబ్రహ్మంకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాధవక్రిష్ణారెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు ఓబుళరెడ్డి, డీఈ శ్రీనివాసమూర్తి, జేఈ రఘునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కుఫ్యాక్టరీకై ఉద్యమించాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న చంద్రశేఖర్

బద్వేలు : ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై విద్యార్థులు, యువత మేధావులు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎన్జీఓహోంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.చిన్ని అధ్యక్షతన కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం ముద్దనూరు సమీపంలో బ్రాహ్మణి ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి అనువైన ప్రదేశమని, నిపుణుల సూచన మేరకు 16వేల ఎకరాల మేరకు కేంద్రంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతిఇచ్చిందన్నారు. ఉక్కుపరిశ్రమకు ఒకవైపు మైలవరం, గండికోట, జలవనరులు, మరోవైపు ముద్దనూరు భారీ థర్మల్ విద్యుత్తు కేంద్రం, ముద్దనూరు రైల్వేష్టేషన్ దగ్గరలో జననివాస కేంద్రం ఉన్నాయని, ఓబుళాపురం ఇనుపఖనిజం సేకరనకు అనువైన కేంద్రమని, రాష్ట్ర విభజన చట్టంలో రాష్ట్రపతి ఆమోదం చట్టం తెలిపారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం ఆపడం సబబు కాదన్నారు. కేంద్రప్రభుత్వం సెయిల్ ఆధ్వర్యంలో వెంటనే ఉక్కుపరిశ్రమ నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాలు, విద్యార్థులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎఫ్ డివిజన్ కోకన్వీనర్ ఓబుళరెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, అవాజ్ జిల్లా అధ్యక్షుడు పి. చాంద్‌బాష, మహిళా నాయకురాలు విజయలక్ష్మి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనసన్మానం

అట్లూరు : మండల పరిధిలోని సోమేశ్వరపురంలోని జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న నలుగురు ఉపాధ్యాయులు బదిలీకావడంతో వీరికి శనివారం ఘనంగా సన్మానకార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. 4 సంవత్సరాలపాటు టెన్త్ ఫలితాల్లో వందశాతం సాదించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రతినిత్యం ఈ ఉపాధ్యాయులు తమ పాఠశాల నుంచి ట్రిబుల్‌ఐటీకి మరియు ప్రతిభాఅవార్డులు పొందడం ఎంతో ఆనందమన్నారు. అనంతరం బదిలీఅయిన ఉపాధ్యాయులకు సన్మానకార్యక్రమం నిర్వహించారు.

వైసీపీకి కౌంట్‌డౌన్ ప్రారంభం

● జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కనివ్వం-మంత్రి ఆది

ప్రొద్దుటూరు అర్బన్: వైసీపీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, 44 గంటల్లో కౌంటింగ్ ముగిసిన వెంటనే వైయస్ఆర్ పార్టీని కూడా మూయిస్తామని జగన్‌కు ఉన్న ప్రతిపక్ష నేత హోదా కూడా దక్కనివ్వకుండా గుంజుకుంటామని మంత్రి ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కడప, నెల్లూరు, కర్నూలులో వైసీపీ గెలుస్తుందని చెప్పిన జగన్ ఘోరంగా ఓటమిపాలయ్యారన్నారు. కడపలో బాహుబలి-1 అయిపోయిందని, నంద్యాలలో బాహుబలి-2తో గెలుపు మాదేనన్నారు. నంద్యాలలో చిన్న గొడవను పెద్దది చేసి ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. శిల్పాచక్రపాణిరెడ్డి రాళ్లు రువ్వడంతో కారు ధ్వంసం కావడంతో అభిరుచి మధు దాడి చేశారని, ఇరువురిపై కేసులు నమోదు అయ్యాయన్నారు. నంద్యాలలో టీడీపీ భారీ మెజార్టీతో గెలువబోతోందని ధీమా వ్యక్తం చేశారు. 2014లో పోలింగ్ రోజు కిరీటంతో సాగిపోతామని జగన్ చెప్పారని, అప్పుడు అదే పార్టీలో నేను ఉన్నానని, ఆఖరికి సాగరం ఒడ్డునే విజయమ్మ కూడా ఓడిపోయిందని, ఆమెతోపాటు ఏడుగురిని ఓడగొట్టిందన్నారు. 2019లో జగన్ డబ్బు బలంతో గెలుస్తానని కలలు గంటున్నాడని, ఆలోపే పార్టీ మూతపడుతుందని జోస్యం చెప్పారు.

పార్వతి తనయ.. శరణు గణేశ


శివాలయంలో మట్టి గణపతి


రాజుపాళెంలో కొలువైన గణపయ్య


మిట్టమడి వీధిలో ఉత్సవ కమిటీ సభ్యులు

ప్రొద్దుటూరుటౌన్: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో గణనాథులను ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో కొలువుతీర్చారు. శివాలయంలో సింహాసన గణపతి, పాత మార్కెట్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద మామిడి చెట్టు ఆకృతిలో అలంకరించి వినాయకున్ని ప్రతిష్ఠించారు. కొవ్వూరు గ్యారేజీ వద్ద హనుమత్, గరుడ వినాయకుడు అరవిందాశ్రమంలో చిన్నికృష్ణ గణపతి, వైఎంఆర్‌కాలనీ, భవానీనగర్‌లో విష్ణుగణపతి, వివేకానంద క్లాత్‌మార్కెట్ వద్ద అశ్వవాహన లంబోదరుడు. మిట్టమడిలో సింహాసన గణపతి, మేదర వీధిలో పార్వతి శివపుత్ర గణపతిని కొలువుతీర్చారు. ఉదయం విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామివారిని గజమాలలతో అలంకరించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదానం, మహిళలకు ముగ్గుల పోటీలు, రాత్రిపూట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల కోసం భారీ సెట్టింగ్‌లను ఏర్పాటు చేసి రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. గణనాథులను తిలకించడానికి భక్తులు ఆసక్తిగా వస్తుండగా మరికొందరు సెల్ఫీలు తీసుకుంటున్నారు.

● వైఎంఆర్ కాలనీ, భవానీ నగర్‌లో 116 పంచలోక గణపతి చిన్న విగ్రహాలను లోకకల్యాణార్థం పుష్పగిరి అర్చకులు విశేష పూజలు నిర్వహించనున్నారు. 29న అన్నదానం, రాత్రి సిద్ధి, బుద్ధి వినాయకుని కల్యాణం, 30వ తేదీ ఉదయం కల్యాణగణపతి గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు.

వాడవాడలా కొలువుదీరిన గణపయ్యలు

రాజుపాళెం: వినాయక చవితి సందర్భంగా శుక్రవారం గామాల్లో వాడవాడలా గణపయ్యలు కొలువుతీరారు. శనివారం నుంచి గ్రామాల్లోని ప్రజలు పూజలు చేస్తూ రాత్రిళ్ల భజనలు చేస్తూ గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ఆదివారం కుందూ నదిలో నిమజ్జనం చేస్తున్నట్లు భక్తులు తెలిపారు.

గాలికుంటు వ్యాధితో పాల దిగుబడి తగ్గుముఖం


గేదెలకు టీకా వేస్తున్న ఏడీఏ మాలకొండయ్య

ప్రొద్దుటూరు కల్చరల్: పశువులలో గాలికుంటు వ్యాధి వలన పాల దిగుబడి తగ్గుతుందని ఎర్రగుంట్ల రోడ్డులో ఉన్న పశువైద్యశాల ఏడీఏ మాలకొండయ్య చెప్పారు. శనివారం మండలంలోని పంచాయతీ కేంద్రమైన చౌడూరు గ్రామంలో పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు టీకా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవి కార్యక్రమం ప్రారంభించారు. ఏడీఏ మాలకొండయ్య మాట్లాడుతూ శనివారం నుంచి నెల రోజులపాటు ఆవులు, గేదెలు వంటి పశువులకు గాలికుంటు వ్యాధి వైరస్ సోకుతుందన్నారు. ఈ వ్యాధి నివారణకు పశువైద్యశాలలో ఉచితంగా టీకాలు వేస్తామన్నారు. తీవ్ర జ్వరం, నోట్లో పుండ్లు, కాలి గిట్టల మధ్య పుండ్లు తదితర గాలికుంటు వ్యాధి లక్షణాలు అన్నారు. పశువైద్య అధికారి ఫణీంద్ర, డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వాల విధానాలతోనే బీసీల వెనుకబాటు



ప్రొద్దుటూరు కల్చరల్: పాలక ప్రభుత్వాల అస్తవ్యస్థ విధానాల వలనే బీసీలు వెనుకబాటుతనానికి గురయ్యారని ఏపీ బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ మల్లిఖార్జున తెలిపారు. తహసీల్దారు కార్యాలయం వద్ద శనివారం బీసీ సంఘ నాయకులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 యేళ్లు దాటినా బీసీలు నేటికి సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా, రాజకీయంగా గుర్తింపుకు నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. దేశ జనాభాలో 50 శాతం, రాష్ట్ర జనాభాలో 53 శాతం ఉన్నా బీసీలకు రాజ్యాంగపరంగా హక్కులు ఉన్నా అమలుకు నోచుకోవడంలేదని పేర్కొన్నారు. చట్టసభల్లో జనాబా ప్రతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని, జనాభాను లెక్కించి రాజ్యాంగపరంగా గుర్తించాలని, ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలోని క్లర్క్‌కు వినతి పత్రం అందజేశారు. ఓబీసీ సంఘ రాయలసీమ అధ్యక్షుడు మునెయ్య నరసింహులు, శాలివాహన సంఘం వెంకటసుబ్బయ్య, జి.సుబ్రమణ్యం, నరసయ్య పాల్గొన్నారు.

అడవులపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు

ముద్దనూరు: అటవీశాఖ అధ్వర్యంలో చేపడుతున్న సహజ అడవుల సందర్శనలో భాగంగా శనివారం అటవీశాఖ అధికారులు విద్యార్థులను సమీపంలోని అడువులకు సందర్శనార్థం తీసుకెళ్ళారు. అందులో భాగంగా బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులను అడవిలోని తీసుకెళ్లి అడవులు, జంతువు జీవవైవిధ్యం, ఔషద మొక్కలు, చెట్లు వాటి వల్ల కలుగు లాభాలు, అడవి జంతువులను రక్షణ కల్పించడం, తదితర అడవి లో ఉన్న వాటి పై విద్యార్థులకు అటవీ క్షేత్రాధికారి నరసింహులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజుపాళెంలో భారీ వర్షం



రాజుపాళెం: మండలంలో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి దాదాపు 8 గంటల వరకు భారీ వర్షం పడింది. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో ఈ వర్షం కురిసింది. రెండు రోజులుగా భారీ వర్షాలతో వాగులు, వంకలు పొర్లడంతో పాటు శనివారం కొంతసేపు ఎండకాసినా మళ్లీ వర్షం మొదలైంది. ఈ వర్షం రాత్రి కూడా ఈ విధంగానే కొనసాగితే మళ్లీ వాగులు, వంకలు పొంగే అవకాశముందని ప్రజలు పేర్కొంటున్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన అడిషనల్ పీడీ

ఎర్రగుంట్ల: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిర్వహణపై అడిషనల్ పీడీ మొగలిచెండు సురేష్ పరిశీలించారు. శనివారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 11వ విడత సామాజిక తనికీ ప్రజా వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో చేసిన పనులను, కర్చును, కూలీలకు చెల్లించిన మొత్తం, పనుల నాణ్యతపై చర్చించారు. అడిషనల్ పీడీ మొగులిచెండు పీడీ సురేష్, ఎంపీడీవో కే.శివకుమారి, ఏపీడీ విజయకుమారి, క్వాలిటి కంట్రోల్, విజిలెన్స్ శాఖా అధికారులు, ఏపీవో హరిక్రిష్ణ, పీల్డ్‌అధికారులు, కార్యదర్శులు.

అనాథల పాలిట దేవత మదర్‌థెరిస్సా



నివాళులు అర్పిస్తున్న నాయకులు

కడప, మారుతీనగర్ : అనాథల పాలిట దేవత మదర్‌థెరిస్సా అని ఏపీ వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు వెంకటరామిరెడ్డి కొనియాడారు. మదర్ థెరిస్సా 107వ జయంతి పురస్కరించుకొని మదర్‌థెరిస్సా వికలాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం పాతకలెక్టరేట్ ఆవరణలోని అనాథ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటరమణ, గోపాల్, వీహెచ్‌పీఎస నాయకులు చిన్నసుబ్బయ్య, బాబు, మాతయ్య, ప్రభుదేవా, అంజి, శివారెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు కార్పొరేషన్ రోడ్డులో ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో...

కడప, అర్బన్ : స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం మదర్‌థెరిస్సా 107వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాసేవా దళ్ చైర్మన్ చీకటి చార్లెస్, నాయకులు గౌసియా, విజయభాస్కర్, నాగమునిరెడ్డి, సురేష్, రమాదేవి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్‌ను స్థాపించిన మహనీయుడు హడేకర్

కడప, అర్బన్ : స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ నారాయణ సుబ్బారావు హడేకర్ హిందుస్తానీ సేవాదళ్‌ను కాంగ్రెస్ సేవాదళ్‌గా మార్చి స్థాపించిన మహనీయుడు డీసీసీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్‌అన్నారు. శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో హడేకర్ 42వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా సేవాదళ్ చైర్మన్ చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటరమణారెడ్డి, మహిళా సేవాదళ్ చైర్మన్ గౌసియా, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా చైర్మన్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విజయదుర్గాదేవి ఆలయంలో గణపతి హోమం

కడప, మారుతీనగర్ : కడప నగర శివారున ఉన్న విజయదుర్గాదేవి ఆలయంలో లోక కల్యాణార్థం గణపతి హోమం నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకుడు మల్లికార్జునరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులు, భక్తులు హాజరయ్యారు.



హోమం నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్ తదితరులు

ఘనంగా వినాయక చవితి వేడుకలు

కడప లీగల్ : కోర్టులో ఘనంగా వినాయక చవితి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన జడ్జి జి. శ్రీనివాస్ తన కుమార్తెతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే రెండో రోజు శనివారం కూడా జడ్జి శ్రీనివాస్‌తో పాటు మొదటి అదనపు జిల్లా జడ్జి వి.వి. శ్రీనివాస్‌మూర్తి, సెంకడ్ ఏడీఎం జడ్జి సాయిభాను, మొబైల్ కోర్టు జడ్జి అశోక్‌కుమార్, అడిషనల్ సబ్ జడ్జి శుభవాణి, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. మస్తాన్‌వల్లి, ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, గుమస్తాల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బరాయుడు, బుద్దసాగర్‌రాజు, ఉత్సవకమిటీ కార్యనిర్వహకులు మనోహర్, రంగసాయి, బార్‌అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజగోపాల్‌రెడ్డి, డీఎల్ఎస్ఏ సోఫ్ కో-ఆర్డినేటర్ జాలా ప్రభాకర్, సీనియర్, జూనియర్ అడ్వకేట్స్, కోర్టు ఉద్యోగులు, గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు. కాగా అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన జడ్జి ప్రారంభించారు.

జడ్పీలో ...

కడప రూరల్: జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు కులమతాలకు అతీతంగా ఘణంగా నిర్వహించారు.డిప్యూటీ సీఈవో సయ్యద్ ఖాదర్‌బాషా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లంకా మల్వేశ్వర్‌రెడ్డి, ఆర్. నాగిరెడ్డి, చైర్మన్ సీసీలు ఎల్. మల్లేశ్వర్‌రెడ్డి, చాట్ల బాలరాజు, సీఈ వో సీసీ మధుసూధనరెడ్డి, సూపరింటెండెంట్లు తాయారమ్మ, నరసింహులు, శ్రీనివాసులరెడ్డి, లక్ష్మీదేవి, జడ్పీ ఉద్యోగులు (స్టెనో) శ్రీనివాసులరెడ్డి, యూసఫ్, వరప్రసాద్, చంద్ర, రమణ పాల్గొన్నారు. కాగా జడీ చైర్మన్, వైస్‌చైర్మన్‌ల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



జడ్పీలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న ఉద్యోగులు

ప్రజల డబ్బుకు భద్రత

సత్యశ్రీ చిట్స్ నాలుగో వార్షికోత్సవంలో మేయర్ కె.సురేష్‌బాబు, ఎమ్మెల్యే అంజద్ బాష

కడప ఎర్రముక్కపల్లె : ఖాతాదారుల డబ్బుకు భద్రత సత్యశ్రీ చిట్స్‌తోనే సాధ్యమని మేయర్ కె.సురేష్‌బాబు, ఎమ్మెల్యే ఎస్‌బి అంజద్‌బాష అన్నారు. కడపనగరం ఆర్ఎస్ రోడ్డులోని ఎర్రముక్కపల్లెలో ఉన్న సత్యశ్రీ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో శుక్రవారం ఉదయం 8 గంటలకు సత్యశ్రీ చిట్స్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్లూరి బాలక్రిష్ణారెడ్డి, డైరెక్టర్ అండ్లూరి లక్ష్మీదేవి మహాగణపతి లక్ష్మీదేవి పూజ నిర్వహించారు. సత్యశ్రీ చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించి నేటికి 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు కడప మేయర్ కె. సురేష్‌బాబు, కడప ఎమ్మెల్యే ఎస్‌బీ అంజద్‌బాష కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నమ్మకం కలిగించి వారు దాచుకున్న డబ్బుకు భద్రత కల్పిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందాలన్నారు. నాలుగు సంవత్సరాలు దిగ్విజయంగా చిట్‌ఫండ్స్‌ను నడిపిన సత్యశ్రీ చిట్స్ మేనేజింగ్ డైరెక్టర్ బాలక్రిష్ణారెడ్డి, డైరెక్టర్ లక్ష్మీదేవి, డైరెక్టర్ ఎ. బసిరెడ్డి, మేనేజర్ కె.విజయభాస్కర్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ శివశంకర్‌రెడ్డిని వారు అభినందించారు. చిట్‌ఫండ్ రంగంలో ఈ సంస్థ ఉన్నతస్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. మేనేజింగ్ డైరెక్టర్ బాలక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ సంస్థ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా 1,2,3,5,6,10,15,20,25,30 లక్షల విలువైన చిట్స్ ప్రవేశపెట్టినట్లు ప్రకటించారు. ప్రజలు దాచుకున్న డబ్బుకు సంపూర్ణ భద్రత కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సిద్ధి బాత్ అండ్ కిచెన్ అధినేత రాజ్‌కుమార్, గ్రంథాలయ మాజీ చైర్మన్ రామకోటిరెడ్డి, శ్రీహరి ఐరన్ మార్ట్ అధినేత వి.శ్రీనివాస్, ఇంజనీర్ రమేష్, తిరుమలయ్య, ఎంవీఆర్ సతీష్, పూలమణి, డాక్టర్ కె.వి.సుబ్బారెడ్డి, డాక్టర్ క్రిష్ణకిషోర్‌రెడ్డి, డాక్టర్ రెడ్డిప్రసాద్, కార్పొరేటర్ లక్ష్మయ్య, రామలక్ష్మణ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ హరినారాయణ, ఎంఆర్ఎఫ్ టైర్స్ అధినేత నవనీశ్వర్‌రెడ్డి, బండి ప్రభాకర్, బాబు, ఏజెంట్లు, జిల్లా ప్రముఖులు పాల్గొన్నారు.



వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులచే కేక్ కట్ చేయిస్తున్న మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే అంజద్‌బాష, చిట్‌ఫండ్ ఎం.డి. అండ్లూరి బాలక్రిష్ణారెడ్డి తదితరులు

29న తెలుగు భాష దినోత్సవం

కడప కల్చరల్ : వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి 154వ జయంతి సందర్భంగా కడప నగరంలోని బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో పద్యార్చన పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు కవిత విద్యా సాంస్కృతిక సేవా సంస్థ, జానమద్ది సాహితీపీఠం, డాక్టర్ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ మెమోరియల్ ట్రస్టు కొండూరు పిచ్చమ్మ స్మారక సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయాసంస్థల నిర్వాహకులు తెలిపారు. పద్యార్చన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం అతిధులతో చేయిస్తామన్నారు. తెలుగుభాషాభిమానులు హాజరుకావాలన్నారు.

బహిరంగ సభకు తరలిరావాలి

రాయచోటిరూరల్: విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న కడప సీఈ కార్యాలయం నుంచి ఎస్ఈ కార్యాలయం వరకు జరిగే ర్యాలీతో పాటు బహిరంగ సభకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాయచోటి డివిజన్ అధ్యక్షుడు రెడ్డినాగభూషణం, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యంరాజు, కమిటీ సభ్యులు నాగేశ్వర, రామక్రిష్ణ పిలుపునిచ్చారు. కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, ఈపీఎఫ్, ప్రమాదబీమా రూ.10 లక్షలు చెల్లించాలనే డిమాండ్లతో జరిగే ఈ ర్యాలీ, బహిరంగ సభలకు డివిజన్ పరిధిలోని కాం ట్రాక్టు విద్యుత్ కార్మికులంతా తరలిరావాలన్నారు.

29న కలెక్టరేట్ వద్ద ఎస్టీయూ నిరసన

సంబేపల్లె: ఈనెల 29వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్టీయూ ఆధ్వర్యంలో కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) రద్దు కోసం నిరసన చేస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాథరెడ్డి శనివారం పిలుపునిచ్చారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు ఈ నిరసన దీక్షలో పాల్గొనాలని కోరారు. ఎస్టీయూ ఆధ్వర్యంలో 2004 నుంచి అనేక మార్లు నిరసన దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. 2016లో ఢిల్లీలో లక్షల మంది సంతకాలతో జంతర్ మంతర్‌లో నిరసన దీక్షను చేపట్టి ప్రధానికి వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం లక్ష మంది సంతకాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఎస్టీయూ పోరాటం ఆగదని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ ఆర్థిక కార్యదర్శి నాగార్జున, పీరయ్య, సిద్దయ్య, సంబేపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రాలయానికి వేలంపాటలో రూ.3,25,400 ఆదాయం

రాయచోటిటౌన్: పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో భక్తులు ఇచ్చే తలనీలాలు, స్వామివారికి సమర్పించే పంచలు, అమ్మవారికి సమర్పించే చీరలు సేకరించుకొనుటకు శనివారం నిర్వహించిన వేలంపాట ద్వారా వీరభద్రాలయానికి రూ.3,25,400 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మంజుల తెలిపారు. తలనీలాలు సేకరించుకునే హక్కును రూ.1,40,400 గుంతకల్లుకు చెందిన కోటయ్య దక్కించుకోగా బట్టలు, చీరలు సేకరించుకునే హక్కును రూ.1,68,000 రాయచోటికి చెందిన ఎం. గౌరమ్మ దక్కించుకున్నారు. అలాగే పాదరక్షలు భద్రపర్చుకునే హక్కుకు రూ.17 వేలు వీరబల్లికు చెందిన వెంకట్రమణ దక్కించుకున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.

చెరువు కాలువకు అడ్డుగా రాళ్లు

● పక్కదారి పడుతున్న వర్షపు నీరు


ఈర్లకుంట చెరువు వెళ్లేకాలువకు అడ్డంగా వేసిన రాళ్లు

రామాపురం: చెరువు కాలువలకు రాళ్లు అడ్డుపడుతుండటంతో వర్షపునీరు చెరువుల్లోకి వెళ్లకుండా పక్కదారి వెళ్తున్నాయని ఆయకట్టు రైతులు లబోదిబోంటున్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ సూర్యనారాయణపురం సమీపంలో ఉన్న గుండ్లగుంట, ఈర్లగుంట చెరువు ఉన్నాయి. గుండ్లగుంట నుంచి ఈర్లగుంటకు వెళ్లే కాలువలో రోడ్డు పనులు చేస్తున్న డిలీఫ్ బిల్ కాన్ కంపెనీ వారు కల్వర్టుకు అడ్డంగా ఉన్న రాళ్లు పేల్చి ఆ రాళ్లను కాలువకు అడ్డంగా వేయడంతో వర్షపునీరు చెరువుకు వెళ్లకుండా పక్కకు వెళుతోందని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కాలువకు అడ్డంగా ఉన్న రాళ్లను తొలగించాలని కోరుతున్నారు.

జగన్ డైరెక్షన్‌లో రోజా యాక్షన్ - గాజుల


మాట్లాడుతున్న గాజుల ఖాదర్‌బాషా

రాయచోటిటౌన్: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి డైరెక్షన్‌లో రోజా యాక్షన్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్‌బాషా ఆరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది కాలంగా ఎమ్మెల్యే రోజా వ్యవహరిస్తున్న తీరు సమాజానికే సిగ్గుచేటుగా ఉందన్నారు. రోజా తనకు రాజకీయ జీవితం ప్రసాదించిన తెలుగుదేశం పార్టీని నోటికొచ్చినట్లు మాట్లాడడం చూస్తే తెరవెనుక జగన్ దర్శకత్వం ఉందని స్పష్టమవుతోందన్నారు. వాస్తవాలను వక్రీకరిస్తున్న జగన్‌కు రాజకీయాల్లో కొనసాగే అర్హత ఏమాత్రం లేదన్నారు. గత ఎన్నికల్లో తల్లి విజయమ్మను, సోదరి షర్మిలాను ప్రచారానికి ఉపయోగించుకున్న జగన్ ప్రస్తుతం వాళ్లిద్దరినీ ప్రజల్లోకి రానివ్వకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో ప్రజలు తెలుసుకోవాలన్నారు. నంద్యాల ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని రాష్ట్ర ఎన్నికల అధికారే స్పష్టం చేసినా అక్రమాలు జరిగాయని జగన్ చెప్పడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ యూసుబ్‌ఖాన్, మాజీ సర్పంచ్ మల్లికార్జున, బాషా, టీఎన్‌టీయూసీ సభ్యుడు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రుడిని దర్శించుకున్న దేవాదాయశాఖ సహాయ కమిషనర్

రాయచోటిటౌన్: పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామిని శనివారం విజయవాడలోని దేవాదాయశాఖ ప్రధాన కార్యాలయం సహాయ కమిషనర్ విజయరాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మంజుల, ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని వినాయకుడితో పాటు అఘోరలింగేశ్వరుడు, భద్రకాళీ అమ్మవారు, వీరభద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో ఆధ్వర్యంలో విజయరాజు కుటుంబ సభ్యులను సన్మానించి స్వామివారి చిత్రపటాలను, తీర్థప్రసాదాలను అందజేశారు.

వీరభద్రాలయంలో ఘనంగా లక్ష్మీగణపతి హోమం


వీరభద్రాలయంలో గణపతి హోమం నిర్వహిస్తున్న దృశ్యం

రాయచోటిటౌన్: పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రాలయంలోని విఘ్నేశ్వరస్వామి ఆలయంలో వినాయక చవితి సందర్భంగా శుక్రవారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో మంజుల ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు గణపతి పూజలు చేసి కలశ ప్రతిష్ఠ చేశారు. సాయంత్రం 6 గంటలకు శ్రీలక్ష్మీగణపతి హోమాన్ని, పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ హోమంలో పట్టణ భక్తులతో పాటు కన్నడ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

1న ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్ అసోషియేషన్ సమావేశం

రాయచోటిరూరల్: సెప్టెంబర్ 1వ తేదీన స్థానిక ఎన్జీవో హోంలో జరిగే ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్ అసోషియేషన్ సమావేశాన్ని జయప్రదం చేయాలని బీసీ వెల్ఫేర్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు రాంమోహన్, డిపో కార్యదర్శి రామాంజులు, ఉపాధ్యక్షుడు గౌడ్, అడిషినల్ కార్యదర్శి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం వారు స్థానిక ఎన్జీవో హోంలో విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్య పోరాటాలు చేయాలన్నారు. సమస్యలపై చర్చించేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి కేరాదేశ్వర్ హాజరవుతారని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో గాయపడిన వ్యక్తి మృతి

లక్కిరెడ్డిపల్లె: మండలంలోని దప్పేపల్లె కస్పాకు చెందిన మల్లికార్జున (35) వారం రోజుల క్రితం నీరు-చెట్టు పనుల కొలతలకు వెళ్లి విద్యుత్ షాక్‌తో శరీరమంతా గాయాల పాలయ్యాడు. ఈ మేరకు రాయచోటి ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించి కడప రిమ్స్‌కు తరలించగా శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు మల్లికార్జునకు భార్య కలదు. కేశరాజు చెరువు సమీపంలో పనులు కొలతలు వేస్తుండగా ఈ సంఘటన నెలకొందని, దీంతో మల్లికార్జున వారం రోజుల పాటు మృత్యువుతో పోరాడాడని గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యతోనే మానసిక పరిపక్వత

రాయచోటిటౌన్: విద్యతోనే విద్యార్థుల్లో మానసిక పరిపక్వత వస్తుందని ఎస్టీయూ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు సనావుల్లా పేర్కొన్నారు. శనివారం అజాద్ ఎడ్యుకేషనల్ అండ్ మైనార్టీ వెల్ఫేర్స్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బేతల్‌కాలనీ, రాయుడుకాలనీ, అహమ్మద్‌నగర్, మాసాపేట ప్రైమరీ పాఠశాలల్లోని విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు షాహుల్‌అమీద్, సెక్రటరీ సిబాకుత్‌రెహమాన్, ఇలియాజ్, జాఫరుద్దీన్ పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

గాలివీడు: మండలంలోని వెలిగల్లు ప్రాజెక్టులో వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్ఐ మంజునాథ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రాజెక్టు నీటిలో దిగకుండా, వాహనాలు ఎక్కడంటే అక్కడ నిలపకుండా బారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. విచ్చలవిడిగా టపాసులు పేల్చడం, మద్యం తాగి వాహనాలు నడపడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వినీత్‌కుమార్‌రెడ్డి, వీఆర్వో పుష్పరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు నియమాలు పాటించాలి

రామాపురం: గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు నియమ నిబంధనలు తప్పక పాటించాలని ఎస్ఐ క్రిష్ణమూర్తి అన్నారు. శనివారం ఉత్సవ కమిటీ నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిబంధనలు పాటించాలన్నారు. వివాస్పద, ట్రాఫిక్ ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేయరాదన్నారు. నిమజ్జనం రోజున చిన్నపిల్లలను తీసుకెళ్లకూడదన్నారు. విద్యుత్‌శాఖ అనుమతులు పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటయ్య, నాగరాజ, సుబ్బరాయుడు, సిబ్బంది, కమిటీలు పాల్గొన్నారు.

సినిమా గ్రేడ్

రాయచోటి	
ప్రసాద్	: అర్జున్‌రెడ్డి
గౌతమ్	: నేనేరాజు నేనేమంత్రి
సాయి	: వివేకం
సోనీరాజ్	: జయజానకినాయక
గాలివీడు	
పావని	: బాహుబలి-2

పూజలు అందుకుంటున్న బొజ్జగణపయ్యలు


బద్వేలులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం

బద్వేలు టౌన్ : వినాయక చవితి పండుగను శుక్రవారం పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గతంలో పట్టణప్రాంతానికే పరిమితమైన వినాయక చవితి ఉత్సవాలను ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సైతం వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలను నిర్వహించారు. పట్టణ, మండలాల వ్యాప్తంగా సుమారు 162 విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. సిద్దవటంరోడ్డులోని సుమిత్రానగర్‌లో ఎమ్మెల్యే జయరాములు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాశినాయనలో..

కాశినాయన : మండల వ్యాప్తంగా శుక్రవారం వినాయక చవితి పండగను ఘనంగా నిర్వహించారు. గణేష్ ఉత్సవ కార్యక్రమాల్లో యువకులు ఉత్సాహంగా ముందుండి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

గోవపరంలో..

గోపవరం : మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో 2,3 వినాయక ప్రతిమలను ఏర్పాటుచేసి చవితి ఉత్సవాలను ఊరూవాడ, పిల్లా పెద్దా అన్న తేడా లేకుండా ఆనందోత్సాహాల మధ్య నిర్వహిస్తున్నారు. మండలం మొత్తం మీద సుమారు 70కిపైగా విగ్రహాలను ఏర్పాటు చేశారు.


మూలవీధిలో 13అడుగుల గణనాథుని విగ్రహం

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : మండలంలో 106 వినాయక విగ్రహాలను వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పోరుమామిళ్ల మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. పోరుమామిళ్ల పట్టణంలోని మూలవీధి, తంబాభావివీధి, అమ్మవారిశాల, వెంకటేశ్వరస్వామి ఆలయం, కొత్తవీధి, రామాయణపువీధి, గాండ్లవీధి, కమ్మవారిపల్లె, వినాయకనగర్, శ్రీనివాసనగర్, తదితర ప్రాంతాల్లో ఘననాథుని విగ్రహాలు కొలువుతీరాయి.

అట్లూరులో..

అట్లూరు : మండలంలో వినాయకచవితి పండుగను పురస్కరించుకొని విగ్రహాలను ఏర్పాటుచేసి ఘనంగా వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్నారు.

కలసపాడులో..

కలసపాడు : మండలంలో ఎగువరామాపురం, ఎగువ తంబళ్లపల్లె, కలసపాడు గ్రామాల్లో ఎక్కువగా విగ్రహాలను ప్రతిష్ఠించారు.


పిట్టిగుంట గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుడు


శ్రీనివాసపురంలో పూజలందుకుంటున్న ఘననాథుడు

గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి

బద్వేలు : నిమజ్జన సందర్భంగా ఎవరికీ అసౌకర్యం కల్పించకుండా భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా ఊరేగింపు, నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ రెడ్డెప్ప వినాయక ఉత్సవకమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వినాయకుని వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా డ్రైవింగ్‌లైసెన్స్ కలిగి ఉండాలని, పట్టణంలో వచ్చే వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా ఉండాలని, రద్దీ ప్రదేశాల్లో బాణాసంచా కాల్చరాదని, ఎక్కువసేపు వాహనాలు నిలపరాదని, చిన్నపిల్లలను నిమజ్జనం వద్దకు తీసుకుపోరాదని, చీకటిపడకముందే నిమజ్జనంకాడికి చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చలపతినాయుడు, అగ్నిమాపక అధికారి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

గోపవరంలో..

గోపవరం : నిమజ్జనం సందర్భంగా ఎక్కడా, ఎలాంటి అపశృతి జరగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని బద్వేలు సీఐ రెడ్డెప్ప పేర్కొన్నారు. ఎస్ఐ హేమాద్రి ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదిన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎవరైనా అతిక్రమించి అల్లరిచేష్టలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల చవితి నిర్వాహకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రెడ్డెప్ప

సగిలేటికి నీరు

కలసపాడు : శుక్ర, శనివారాలు వర్షాలు సంవృద్ధిగా కురవడంతో సగిలేటికి నీరుసాగాయి. ప్రకాశంజిల్లా నల్లమల కొండల్లో పుట్టిన సగిలేరు పెన్నానదిలో కలుస్తుంది. ఈ సగిలేటిపై ఎగువసగిలేరు, దిగువసగిలేరు ఆనకట్టలు నిర్మించారు. ఎగువసగిలేరు ప్రాజెక్టునిండి బిటికెనాల్ ద్వారా కలసపాడు చెరువుకు నీరు చేరుకుంటుంది. సగిలేరు పారడంతో భూగర్భజలాలు పెంపొందుతాయని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దళిత కాలనీలను అభివృద్ధి చేయాలి

బద్వేలు టౌన్ : బద్వేలు పట్టణంలోని దళితకాలనీలైన గుప్తానగర్, సురేంద్రనగర్, రూపరాంపేట, గుంతపల్లె కాలనీల్లో శ్మశానాలను ఆదునీకరనచేసి, వాటి చుట్టూ ప్రహరీలను నిర్మించి ఆయా కాలనీల్లో సీసీరోడ్లు వేసి అభివృద్ధి చేయాలని ఆర్పీపీ డివిజన్ కార్యదర్శి ఇండ్లఓబులేసు అన్నారు. శనివారం పట్టణంలోని ఆయా కాలనీల్లో ఆయన పర్యటించి ప్రజలనుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

సినిమా గైడ్

బద్వేలు	
శేఖర్	నేనే రాజు, నేనేమంత్రి
నౌషాద్	జయ జానకి నాయక
లక్ష్మీనరసింహ	లై

పోరుమామిళ్ళ	
వెంకటేశ్వర	జయ జానకి నాయక
దేశాయి	నేనే రాజు, నేనేమంత్రి

ఘనంగా మధర్‌థెరిస్సా జయంతి వేడుకలు

బద్వేలు : పట్టణంలోని దివ్యజ్యోతి అనాథవృద్ధాశ్రమ సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం మధర్‌థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మధర్‌థెరిస్సా జయంతి సందర్భంగా శనివారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దివ్యజ్యోతి వృద్ధాశ్రమ సేవాసంస్థ అధ్యక్షుడు నాగిపోగు ప్రసాద్, జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లయ్యలు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా భావించి అనాథలను, వృద్ధులను చేరదీసిన మదర్‌థెరిస్సా ప్రేమమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య, రమణమని, తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : మానవత్వానికి మారుపేరు మధర్‌థెరిస్సా అని మధర్‌థెరిస్సా ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక దత్తసాయి జూనియర్ కళాశాలలో వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో మధర్‌థెరిస్సా 107వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజసేవ చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బీసీల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది

బద్వేలు టౌన్ : బీసీల చిరకాలస్వప్నం నెరవేరబోతుందని, ఎంబీసీ రాష్ట్ర వ్యవస్థాపకుడు బీసీ రమణ అన్నారు. శనివారం పట్టణంలోని ఎంబీసీ చైతన్యసమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన తరగతుల వారు అనగా బీసీలు తమకు రాజ్యాంగబద్ధమైన అవకాశాలు కల్పించాలని దశాబ్ధాల కాలంగా కోరుకుంటున్నా జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధ అధికారాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారని, అయితే బీసీలో అత్యంత వెనుకబడిన వర్గాల మొర ఆలకించి కేంద్ర ప్రభుత్వం మూడు నెలల్లో చట్టం చేస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. బీసీ కార్పొరేషన్‌లో 90శాతం రాయితీతో కూడిన రుణాలను మంజూరు చేయాలన్నారు. వెనుకబడిన వర్గాల జనాభాను, సామాజిక, ఆర్థిక ఉపాధి విద్యారంగాలవారీగా శాస్త్రీయంగా లెక్కించి ఆ దిశగా వీరి ప్రగతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ గౌరవాధ్యక్షుడు కత్తి బ్రహ్మయ్య, రామక్రిష్ణ, నరసింహులు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ ప్రవేశానికి రేపటి లోపు దరఖాస్తు చేసుకోండి

జమ్మలమడుగు: జమ్మలమడుగు నియోజకవర్గంలోని మైలవరంలోని ఐటీఐ శిక్షణ సంస్థలో ఫిట్టర్‌ట్రేడ్‌కు మిగిలిన సీట్లకు ఈనెల 28వ తేదీలోగా దరఖాస్తు చేయాలని ప్రభుత్వ ఐటీఐ ప్రధాన అధికారి నవరూప్‌కుమార్ తెలిపారు. దరఖాస్తులు జమ్మలమడుగు ఐటీఐ నందు దొరుకునన్నారు. 30వ తేదీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎటువంటి కాల్‌లెటర్లు పంపేది లేదని ఈ సందర్భంగా వివరించారు.

మూషిక వాహన..శరణుగణేశా

ఆదిదేవుడు వినాయకుడు సర్వత్రా పూజలందుకున్నాడు.. 'మూషిక వాహన శరణుగణేశా.. పార్వతి తనయా వందనమయ్య.. ఉండ్రాలయ్యా.. దండాలయ్య.. చేటచెవ్వుల వేల్పు గణపతీ.. శరణు.. శరణు..' అంటూ భక్తులు బొజ్జగణపయ్యను ఆరాధించారు. జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్ర, శనివారాల్లో గణనాథుని ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సామాన్యుల నుంచి సంపన్నుల వరకు... చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ పార్వతీ తనయుని సేవలో తరించారు. ఎటు చూసినా కొలువైన గజానన విగ్రహాలు.. మార్మోగుతున్న ఆదిదేవుని ఆరాధన కీర్తలు అందరినీ ఆధ్యాత్మిక చింతనలో ముంచెత్తాయి..

- జమ్మలమడుగు న్యూస్‌నెట్‌వర్క్


జమ్మలమడుగు రూరల్: గణపయ్య సేవలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి


పెద్దముడియం: పెద్దపసుపులలో కొలువైన వినాయకుడు


కొండాపురం: తిమ్మాపురంలో...


ఎర్రగుంట్లలో..


జమ్మలమడుగు: ప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో..


మైలవరం: బొజ్జ గణపయ్యకు పూజలునిర్వహిస్తున్న భక్తులు


ముద్దనూరు: వినాయకుడిని ఊరేగింపుగా తీసుకెళుతున్న యువకులు

సీత,రామ,లక్ష్మణ విగ్రహాల ప్రతిష్ఠ


ప్రతిష్ఠించిన సీత,రామ, లక్ష్మణ విగ్రహాలు

జమ్మలమడుగు రూరల్: మండలంలోని దేవగుడి గ్రామంలోని దళితవాడలో దేవగుడి బ్రదర్స్ ఆధ్వర్యంలో సీత, రామ, లక్ష్మణ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అందరూ ఆనందంగా జీవించాలని మొక్కుకున్నారు. అలాగే దళితవాడ ప్రజలు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు.


దళితవాడలో విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి

అవీ.. ఇవీ..

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి


వినతిపత్రం ఇస్తున్న కమిటీ సభ్యులు

మైలవరం: చట్టసభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జాతీయ కన్వీనర్ అవ్వారు ప్రసాదు, చేనేత సమస్యల పరిష్కార కమిటీ జిల్లా సభ్యుడు బడిగించల చంద్రమౌళి అన్నారు. బీసీలు చేపట్టిన రాజకీయ సంకల్ప యాత్ర శనివారం మైలవరానికి చేరింది. ఈ సందర్భంగా తహసీల్దారు కార్యాలయంలో ఆర్ఐ రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందించారు.

వినాయక విగ్రహానికి వినతి



జమ్మలమడుగు రూరల్: విభజన చట్టంలోని హామీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసేలా బుద్ధిని ప్రసాదించాలని వినూత్న రీతిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొలువైన వినాయక విగ్రహానికి వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ విభజన చట్టంలో హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రాయలసీమ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఆ విఘ్నేశ్వరుడు ప్రభుత్వాలకు బుద్ధి ప్రసాదించాలని కోరారు. డీవైఎఫ్ఐ నాయకులు యల్లయ్య పాల్గొన్నారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత


కొండాపురం జడ్పీ హైస్కూల్లో మొక్కలు నాటుతున్న ఎంఈఓ, ఫారెస్టు అధికారులు

కొండాపురం : మొక్కల పెంచాల్సిన బాధ్యత అందరిపైన ఉందని కొండాపురం ఎంఈఓ ఓబులేసు తెలిపారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా ఫారెస్టు అధికారుల ఆధ్వర్యంలో కొండాపురం జడ్పీ హైస్కూల్లో మొక్కలు నాటారు. కాలుష్య నివారణకు అవి ఎంతగానోదోహదపడుతాయన్నారు. చెట్లను పెంచడం ద్వారా ఎన్నో ఉపయోగాలున్నాయని వివరించారు. ఫారెస్టు అధికారులు ఆసనయ్య, హెచ్ఎం ఈశ్వరయ్య, టీచర్ రాజులు, జయంత్, సిబ్బంది, మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూలిన టీటీడీ ఆలయ ప్రహరీ



జమ్మలమడుగు: జోరుగా కురుస్తున్న వానకు స్థానిక టీటీడీ నారాపుర వెంకటేశ్వరస్వామి ఆలయ పడమటి వైపు ఉన్న ప్రహరీ శుక్రవారం కూలిపోయింది. కూలేందుకు సిద్ధంగా టీటీడీ ఆలయ ప్రహరీ' అన్న శీర్షిక ఈనెల 10వ తేదీ 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. అయినా అధికారులు స్పందించలేదు.

వాడవాడలా కొలువైన గణనాధులు

సంప్రదాయబద్ధంగా ఉత్సవాలు ● జోరువానలోను భక్తిని చాటుకున్న ప్రజలు

కడప, కల్చరల్ : వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. గ్రామాలు మొదలుకొని పట్టణాల వరకు ఈ తంతు సాగింది. నగరంలోని ప్రధాన కూడళ్లలో విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహించారు. ప్రతి వీధిలో విగ్రహాల


గుర్రాలమిట్ట వీధిలో


ఎన్జీఓ కాలనీలో


ఎన్జీఓకాలనీలో వినాయకున్ని దర్శించుకున్న జిల్లా న్యాయమూర్తి

వద్ద భక్తులు భారీ క్యూలో నిలబడి స్వామిని దర్శించుకున్నారు.

ఎన్జీఓకాలనీలో...

ఎన్జీఓకాలనీలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడిని ప్రత్యేక మండపంలో వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా జడ్జి శ్రీనివాస్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే అంజద్‌బాష, మేయర్ సురేష్‌బాబు, కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి దర్శించుకున్నారు. వీరికి కమిటీ సభ్యులు అందూరి రాంప్రసాద్‌రెడ్డి,రాజగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శేషారెడ్డి, సుబ్బారెడ్డి, గోపాల్‌రెడ్డి, నగేష్‌శెట్టి, వెంకటేశ్వర్లు, డైమండ్ బాలక్రిష్ణ, సుబ్రహ్మణ్యయాదవ్, రమణయ్య ప్రత్యేకపూజలు, సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

నాగరాజుపేటలో... టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, ఎమ్మెల్యే అంజద్‌బాష, మేయర్ సురేష్‌బాబు గణేషుని దర్శించుకుని భక్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఊరగాయలవీధిలో... మిల్క్‌మేకర్‌తో చేసిన అనంత పద్మనాభస్వామి అలంకారం భక్తులను విశేషంగా ఆకర్షించింది. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను తన్మయ పరచాయి. నగరంలో పలు కూడళ్లలోగణేషుని ప్రతిష్ఠించారు.

నిమజ్జనం... పండుగ సందర్భంగా ఇళ్లలో వుంచిన చిన్న వినాయక విగ్రహాలు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సాయంత్రం దేవునికడప చెరువులో నిమజ్జనం చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు రావడం తో చెరువుకట్ట భక్తులతో కిటకిటలాడింది. చిన్నారులు చిన్ని గణేషులను తీసుకుని నిమజ్జనానికి తరలిరావడం ఆకర్షణీయంగా కనిపించింది.

వాసవి గ్రాఫిక్స్ ఆధ్వర్యంలో...

కడప అర్బన్: నగరంలోని ఎన్జీఓ కాలనీ లో వాసవి గ్రాఫిక్స్ ఆధ్వర్యంలో శనివారం వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా అంబికా దర్బార్ అగర్‌బత్తి వారిచే 86 అడుగుల పొడవు కలిగిన అగర్‌బత్తిని రాయలసీమ సీ అండ్ వివ్ ఏజెంట్స్ కడప వాసవి ఏజెన్సీస్ వారు ఏర్పాటు చేశారు. మేయర్ సురేష్, ఎమ్మెల్యే అంజద్‌భాష స్వామి వారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వాసవి ఏజెన్సీస్ భూపేష్, ఉమామహేష్, భరత్‌కుమార్, అంబిక వెంకటేశ్వర్, ఉత్సవ కమి టీ సభ్యులు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వక్కలపేటలో...

అల్మాస్‌పేట పరిధిలోని వక్కలపేటలో వినాయకచవితి ఉత్సవ కమిటీ 21వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం మెకానిక్ చలపతి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. టీడీపీ నేత దుర్గాప్రసాద్ మాట్లాడారు. కమిటీ సభ్యులు శ్రీనివాసులు, గంగాధర్, 37వ డివిజన్ కార్పొరేటర్ జాకీరు ద్దీన్ గోటూరు గంగిశెట్టి, గంగయ్య, మునేష్, శివ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

విజయదుర్గా కాలనీలో...

కడప, మారుతీనగర్: నగర బిల్టప్ సమీపంలోని శ్రీ విజయదుర్గాకాలనీలో శుక్రవారం శ్రీవిజయదుర్గ ఆఫీసర్స్ కాలనీ ఆధ్వర్యంలో దివంగత సీఆర్ఐ సుబ్బారెడ్డి ఇంటి వద్ద చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. వినాయకుడినికి విశేష పూజలు నిర్వహించారు.

పాలెంపల్లెలో....

నగర 48వ డివిజన్ పాలెంపల్లిలో శనివారం మధ్యాహ్నం వినాయకస్వామి విగ్రహం వద్ద నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రామ టీడీపీ యువ నాయకులు మజ్జారి వెంకటరమణ, యువత క్రిష్ణయ్య, వంశీ, శివ, మల్లి, మహేష్, శేషు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు, పాలెంపల్లెలో భక్తులు నిర్వహిస్తున్న అన్నదానం, 86 అడుగుల అగరబత్తిని వెలిగిస్తున్న మేయర్




వక్కలపేటలో అన్నదానం చేస్తున్న దుర్గాప్రసాదరావు, చిత్రంలో చలపతి, నాగరాజుపేటలో ఎమ్మెల్యే, మేయర్, టీటీడీ కల్యాణ మండపం వెనుక వీధిలో...


నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం


వేంపల్లె: కత్తలూరు పంచాయితీ తాటిమాకులపల్లె గురివిరెడ్డిస్వామి ఆశ్రమంలో 27 ఆదివారం నుంచి మూడు రోజులు విగ్రహ ప్రతిష్ఠామహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. 27వ తేదీ ఉదయం మహాగణపతి పూజతో ప్రారంభమై రెండు రోజులు హోమాదిపూజలు నిర్వహించి మంగళవారం వేకువజామున మూడు గంటల నుంచి తొమ్మిది గంటల మధ్యలో యోగానంద గురివిరెడ్డి స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. చివరి రోజు అన్నదానం, వీరబ్రహ్మంగారి జీవితచరిత్ర నాటక ప్రదర్శన, ఎద్దులతో బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

గణేష్ మహారాజ్‌కీ జై

పులివెందుల టౌన్: జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై అంటూ భక్తులు గణేష్ మందిరాల్లోను, పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక పందిళ్లలోని వినాయక విగ్రహాలను భక్తి శ్రద్దలతో కొలిచారు. వినాయక చవితిన పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని వినాయక ఆలయంలోను, మారుతి హాల్ థియేటర్ రోడ్డులోని చౌడమ్మగుడి సమీపంలో, బంగారు అంగళ్ల వీధి, మెయిన్ బజార్, నాలుగు రోడ్ల కూడలి, బస్టాండ్ సర్కిల్, శ్రీరామహాల్ రోడ్డు, వైఎస్సార్ కాలనీ, అహోబిలాపురం తదితర ప్రాంతాల్లో వినాయక ప్రతిమలను కొలువుదీర్చారు. మరోవైపు అన్ని పందిళ్లను విద్యుత్ అలంకరణలు చేశారు, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు ఏర్పాటుచేశారు.శనివారం పలుచోట్ల అన్నదానాలు ఏర్పాటుచేశారు.







అగడూరులో...





కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ

వినాయక చవితి పండుగ సందర్భంగా మారుతీహాల్ రోడ్డు చౌడమ్మగుడి సమీప మెయిన్ బజార్‌లో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవాల్లో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.









వినాయకనగర్‌లో బొజ్జగణపయ్యకు పూజలు చేస్తున్న భక్తులు, వేంపల్లెలో చిన్నారులు తయారు చేసిన ప్రతిమలు, లింగాలలో, సింహాద్రిపురం బస్టాండ్ సర్కిల్‌లో కొలువైన వినాయకుడు

నేడు నిమజ్జనం

పట్టణంలో కొలువుదీరిన వినాయక ప్రతిమలను ఆదివారం కొన్నింటిని నిమజ్జనానికి తరలించనున్నారు. ఈ నిమజ్జనానికి సింహాద్రిపురం మండలం భానుకోట శైవక్షేత్రం వద్ద నిమజ్జనం చేసేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. మరికొందరు దగ్గరి ప్రాంతాల్లో చెరువులు, వంకల్లో నిమజ్జనం చేసేందుకు సిద్దమయ్యారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేస్తారని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

వేంపల్లెలో...

వేంపల్లె: వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని వాడవాడలా గణనాథులను ప్రతిష్ఠించారు. శుక్రవారం ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలతో బొజ్జగణపయ్యలను పూజారుల మంత్రోచ్చారణ నడుమ ప్రతిష్ఠించారు. భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కరుణాలవీధి, కాపువీధి, రెడ్డిరాజావీధి, సంఘం వీధి, గాంధీరోడ్డు, వినాయకనగర్, వడ్డెవీధి, వాసవీకళ్యాణ మంటపం, ఆంజనేయస్వామి ఆలయం, పాతపేట, గండిరోడ్డు, శ్రీరాంనగర్, పాత స్టేట్ బ్యాంకు, హరిజనవాడ, చైతన్య హైస్కూల్ సమీపంలో గురునాథ్ ఆధ్వర్యంలో, తదితర ప్రాంతాలు, వివిధ గ్రామాల్లో వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఆయా ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లలు, పెద్దలు తేడా లేకుండా ఉత్సాహంగా, ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొన్నారు.

పండుగలు సాంప్రదాయాలకు ప్రతీకలను పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి సతీమణి అలివేలు, శాసన మండలిమాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి సుమతి రెడ్డిరాజా వీధిలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహా న్ని సందర్శించి పూజలు చేశారు. ముగ్గుల పోటీ విజేతలు దేవి, లత, సుబ్బమ్మకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యారవ మంజుల, బాలయ్య, రమణ, ఉత్తయ్య పాల్గొన్నారు.



రెడ్డిరాజా వీధిలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న తులసిరెడ్డి, సతీష్‌రెడ్డి సతీమణులు అలివేలు, సుమతి

ట్రిపుల్‌ఐటీలో...

ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్లు భగవన్నారాయణ, బసవరావు ఆధ్వర్యంలో గణనాథున్ని ప్రతిష్ఠించి పూజలు చేశారు. హోమం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ట్రిపుల్‌ఐటీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాల మండలంలో....

లింగాల: మండలంలో శుక్రవారం అన్ని గ్రామాల్లో వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పానకం, గుగ్గిళ్లు, ప్రసాదం పంచిపెట్టారు. ఈ వేడుకలను మూడు రోజులు నిర్వహించి ఆదివారం ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేయనున్నారు. నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కమిటీ నిర్వాహకులకు పోలీసులు సూచనలు చేశారు. శనివారం ఆయా విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

సింహాద్రిపురం మండలంలో...

సింహాద్రిపురం: సింహాద్రిపురంలో ఎక్కడ చూసినా వినాయకచవితి సందర్భంగా వినాయక ప్రతిమలు నెలకొన్నాయి. మండలంలో 70 వినాయక ప్రతిమలను నిలిపేందుకు పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకున్నారు. ఈ సందర్భంగా సింహాద్రిపురంలో బస్టాండ్ సర్కిల్, వైఎస్సార్ సర్కిల్, చౌడేశ్వరీ ఆలయం, జండామానువీధి, పంచాయతీ ఆఫీస్, హరిజనవాడ, పాత హరిజనవాడ, ఇస్లాంపూర్ వీధి, ఇందిరమ్మ కాలనీ, బీసీ కాలనీ, బీడీకాలనీ, కసనూరు రెండో రోడ్డు, రామాలయం వీధి తదితర ప్రాంతాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటుచేశారు. శనివారం కసనూరు, అంకాళమ్మగూడూరు, రావులకొలను తదితర గ్రామాల్లో వినాయకనిమజ్జనాన్ని ఘనంగా చేపట్టారు. ఎక్కడ చూసినా వినాయక ప్రతిమలు నెలకొల్పిన చోట భారీగా అన్ననాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సింహాద్రిపురం పోలీసులు పర్యవేక్షణ చేస్తున్నారు. సింహాద్రిపురం బస్టాండ్ సర్కిల్‌లో కొలువుదీరిన గణనాథునికి టీడీపీ మండల అధ్యక్షుడు మారెడ్డి జోగిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

బలపనూరులో....

బలపనూరులో నెలకొల్పిన వినాయకుడి విగ్రహాల వద్ద భారీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు వెలుగోటి చంద్రశేఖర్‌రెడ్డి సొంత ఖర్చుతో నిర్వహించారు. గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొని వినాయకుడి ప్రతిమలకు పూజలు చేసి అన్నదానంలో పాల్గొన్నారు.

తొండూరులో...

తొండూరు: వినాయకచవితి పండుగ సందర్భంగా మండలంలో బొజ్జగణపయ్య వాడవాడలా కొలువుదీరాడు. మండలంలో దాదాపు 65 వినాయక ప్రతిమలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయాన్నే పూజలు చేసి ప్రతిష్ఠించారు. ఆయా గ్రామాల ప్రజలు వినాయకుడిని దర్శించుకున్నారు. శనివారం మండలంలోని కొన్ని గ్రామాల్లో నిమజ్జనాలు కూడా చేశారు. అగడూరు, గంగనపల్లె, పాలూరు, యాదవవారిపల్లె గ్రామాల్లో నిమజ్జనాలు చేశారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

దువ్వూరు : చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు ధరి చేరవని దువ్వూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య అధికారి కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెద్దజొన్నవరం, కానగూడూరు యు.ఎస్.పల్లె, గుడిపాడు, సంజీవరెడ్డిపల్లె, చల్లబసాయిపల్లె, చింతకుంట, నీలాపురం ఉపకేంద్రాల్లో దోమలపై దండయాత్ర, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించేలా ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రి చుట్టూ శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారులు శివరామయ్య, వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు మునిస్వామి, సూర్యకాంతమ్మ, లక్ష్మినారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా బొజ్జగణపయ్యలు



మైదుకూరులో నిమజ్జనంకు తీసుకెళ్తూ యువత కేరింతలు

మైదుకూరు : మైదుకూరు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ప్రధాన రహదారులు, వీధుల్లోనూ, కాలనీల్లో బొజ్జగణపయ్యలు వెలిశారు. స్థానికంగా ఉన్నటువంటి యువకులు చందాల రూపంలో డబ్బులు వసూలు చేసి శుక్రవారం వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. పోటా పోటీగా గణపతులను నిలబెట్టి అబ్బురపరిచే విధంగా డెకరేషన్లు చేశారు. ముంగిట రంగురంగుల ముగ్గులు వేసి వివిధ రకముల రంగుల్లో విద్యుత్ కాంతులను ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి వివిధ ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కాగా 5 అడుగుల నుంచి 15 అడుగల ఎత్తుగల విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో అభిషేకాలు నిర్వహించారు. కొందరు శనివారం సాయంత్రం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి మేళతాళాల మధ్య, బాణా సంచలు పేలుస్తూ.. రంగులు చల్లుకొంటూ సంబరాలు జరుపుకున్నారు. అలాగే మరి కొందరు ఆదివారం నిమిజ్జనం చేయనున్నారు. కాగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ వెంకటేశ్వర్లు బందోబస్తు ఏర్పాటు చేసిన తగిన చర్యలు చేపట్టారు.



ఖాజీపేటలో కొలువైన ఘననాథుడు

దువ్వూరులో..

దువ్వూరు : వినాయక చవితిని పురష్కరించుకుని మండల వ్యాప్తంగా శుక్రవారం గణనాథుని విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పువాయిద్యా మధ్య ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దువ్వూరు పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఖాజీపేటలో..

ఖాజీపేట: వినాయక చవితి సందర్భంగా వాడవాడలో ఘననాథుడు ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఆయనకు ప్రత్యేక పూజలు చేసి సుందరంగా అలంకరించారు. ఈ ఘననాథుడు ఏర్పాటు చేయడంలో యువత ఉత్సాహం చూపి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఖాజీపేట బస్టాండు, కె.అగ్రహారం, టీచర్స్ కాలనీ, రెవెన్యూకార్యాలయంలో, బీచువారిపల్లె రోడ్డు, బీచువారిపల్లె తదితర గ్రామాలలో బొజ్జ గణపతిని నిర్మించారు. రకరకాల ఆకృతిలో చూపరులను ఆకర్షించే విధంగా ప్రతిమలను తయారుచేశారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆదివారం నిమజ్జన కార్యక్రమం జరుగుతుంది.

చాపాడులో..

చాపాడు : వినాయక చవితి పండుగను మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వెదురూరు, రాజుపాళెం, విశ్వనాథపురం, నక్కలదిన్నె, చియ్యపాడు, లక్ష్మిపేట, ఇంకా పలు గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు టెంకాయ కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు. పురోహితులు వేదమంత్రాలు చదివారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు గుగ్గిళ్లు, పానకం, ప్రసాదం వంటివి పంపిణీ చేశారు. కొన్ని గ్రామాల్లో అన్నదానం చేశారు. గ్రామస్థులంతా ఐకమత్యంతో పండుగను జరుపుకున్నారు.

బ్రహ్మంగారిమఠంలో..

బ్రహ్మంగారిమఠం : మండలంలోని పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో 2వ రోజు ఘనానాథునికి పూజా కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలోని స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి ముఖద్వారం వద్ద, బద్వేలు రోడ్డున స్వామి నివాసగృహం వీధి పాతూరు గ్రామంలో, అలాగే కొత్తూరు గ్రామంలో బొజ్జగణపయ్యలకు ఘనంగా పూజా కార్యక్రమాలను కమిటీ సభ్యులు చేపట్టారు. కొన్ని విగ్రహాలను 2వ రోజుకావడంతో కొన్నిచోట్ల నిమజ్జన కార్యక్రమాలు కూడా చేపట్టారు. స్వామివారికి కె. బసవాపురం ప్రధానోపాధ్యాయుడు ఎన్‌వి రమణయ్య పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, పాతూరు వినాయక కమిటీ సభ్యులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



దువ్వూరులోని గణనాథుడు

ప్రతిఫలంలేని సేవాగుణం అలవర్చుకోవాలి

ఖాజీపేట : ప్రతి పనికి ప్రతిఫలం ఆశించే రోజుల్లో ఎటువంటి ప్రతిఫలం లేకుండా సేవాగుణం అలవర్చుకొంటే దైవంతో సమానమని జాయిట్ కలెక్టర్ బి.శివారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మునిపాక సమీపంలో లారెన్స్ వీకర్స్ సెక్షన్స్ వెల్పర్ సొసైటీ ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు శనివారం పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అంతేకాకుండా ఉచితంగా టైలరింగ్ నేర్పించి కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని బలహీన వర్గాల పిల్లలను ప్రోత్సహించి వారికి ఉచితంగా నోటు పుస్తకాలు, బ్యాగులు తదితర వస్తువులు ఇవ్వడం ఆనంద దాయకమన్నారు. యువతులకు ఉచితంగా టైలరింగ్ నేర్పించడం వల్ల వారు అదనపు ఆదాయం పొంది మెరుగైన జీవితం పొందుతారన్నారు. అనాథ వృద్ధులను చేరదీసి వారికి వసతి కల్పించి చక్కగా చూసుకోవడం గొప్ప విషయమన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ శ్రీనివాసుల్‌రెడ్డి మాట్లాడుతూ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్‌రెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి, సొసైటీ వ్యవస్థాపకులు పి.చెన్నయ్య, వైస్‌ప్రెసిడెంట్ రవి, సెక్రటరీ, చెంద్రాయుడు, ట్రెజరర్ లత, బడ్స్ వ్యవస్థాపకులు పి.రాజా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న జేసీ బి.శివారెడ్డి, ఏఎస్పీ శ్రీనివాసుల్ రెడ్డి

మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంది : డీ.ఎఫ్.ఓ

మైదుకూరు రూరల్ : ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో తప్పని సరిగా మొక్కలు నాటాలని మీ జీవితం మీ చేతుల్లోనే ఉందంటు డీ.ఎఫ్.ఓ రవిశంకర్ గురుకుల పాఠశాల విద్యార్థినీలతో పేర్కొన్నాడు. మండలంలోని వనిపెంట గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాల నందు శనివారం రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రకృతి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో అటవీశాఖ సిబ్బంది మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీ.ఎఫ్.ఓ హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న బాలికలతో డీ.ఎఫ్.ఓ మొక్కలను నాటడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. చివరిగా పాఠశాల ఆవరణలో తనతో పాటు పిల్లల చేత కూడా మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.ఓ త్యాగరాజు, డీ.ఎఫ్.ఓ బాలచెన్నయ్య, సిబ్బంది మనుసుచరిత, కె.వి.సుబ్బయ్య, కె.సుబ్బరాయుడు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మొక్కలను నాటుతున్న డీ.ఎఫ్.ఓ

సినిమాగైడ్

మైదుకూరు	
విజయ్	: లై
భారత్	: నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
ఖాజీపేట	
రాజ్	: జయ జానకి నాయక
దువ్వూరు	
రాయల్	: నేనే రాజు నేనే మంత్రి

కాలనీలను పరిశీలించిన అధికారులు

మైదుకూరు : పట్టణంలోని పలు కాలనీల్లో మౌలిక సదుపాయలు కల్పించాలని సీపీఐ నాయకులు ఆందోళన చేపట్టిన నేపథ్యంలో శనివారం మున్సిపల్ అధికారులు కాలనీల్లో పర్యటించారు. పట్టణంలోని వీణా విజయరామరాజు, వెంకటసుబ్బయ్య, ఇందిరమ్మ కాలనీలల్లో సరైన రోడ్లు, వీధి స్తంబాలు, మరుగు కాలువలులేవని, వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు మంగళవారం జరిగిన మున్సిపల్ సమావేశం వద్ద ఆందోళన చేపట్టారు. దీంతో సమావేశంలో ఉన్న శాసనసభ్యులు రఘురామిరెడ్డి వారిని పిలిపించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. దీంతో శనివారం మున్సిపల్ కమిషనరు కృష్ణారెడ్డి, పారిశుద్య అధికారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రంగసింహా, వైస్ చైర్మన్ సొద్దల గుర్రప్ప పార్టీ యువ నాయకులు కోనా సుబ్బారావు, ఐతా శ్యామెల్ తదితరులు కలసి సీపీఐ నాయకులు బీవి శ్రీనివాసులతో కలసి కాలనీలకు వెళ్లీ సమస్యలను గుర్తించారు. త్వరలోనే పరిష్కరిస్తామని స్థానికులతో పేర్కొన్నారు.



వీణావిజయ రామరాజు కాలనీలో పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

వర్షానికి దెబ్బతిన్న కల్వర్టు

చాపాడు : చాపాడు వద్ద వంకపై నిర్మించిన కల్వర్టు వర్షానికి దెబ్బతింది. ఈ నెల 25న భారీగా వర్షం కురిసింది. వంకలు ఉద్ధృతంగా ప్రవహించిన నీటితో కల్వర్టుపై వేసిన మట్టి కొట్టుకుపోయింది. ఏడాది క్రితం ఇదే కల్వర్టు వర్షానికి దెబ్బతినడంతో అధికారులు తాత్కాలికంగా వంకలో నాలుగు సిమెంటు పైపులు వేసి వాటిపై మట్టి వేశారు. తాత్కాలికంగా రాకపోకలకు పనులు చేపట్టారు. మళ్లీ ఇప్పుడు అదే చోటనే రెండోసారి దెబ్బంది. దీంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. వెదురూరు, రాజుపాళెం, నక్కలదిన్నె, రాజువారిపేట, అనంతపురం, మరికొన్ని గ్రామాల ప్రజలు ఈదారిన ప్రతిరోజు చాపాడు, ప్రొద్దుటూరు, కడప తదితర ప్రాంతాలకు వెళుతుంటారు.



కొట్టుకుపోయిన మట్టి

సిమెంటు రోడ్డు వేయాలని వినతి

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు మండలంలోని దేవగుడి హరిజనవాడ కాలనీలో మరిన్ని సిమెంటు రోడ్లు వేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. దేవగుడి బ్రదర్స్ తమ కాలనీలో కొంతవరకు రోడ్లు వేయించారని, మరికొన్ని చోట్ల అవసరం ఉందని, వర్షం వస్తే నీరు నిలుస్తున్నాయని తెలిపారు.

భారీ వర్షంతో ఉరకలెత్తిన వాగులువంకలు


పెద్దముడియం వద్ద కుందూ ప్రవాహం


జమ్మలమడుగు డీఎస్పీ కార్యాలయ ఆవరణంలో నిలిచిన నీరు

పెద్దముడియం: పెద్దముడియం మండలంలో శుక్రవారం కుండపోత వర్షం కురిసింది. మండలంలో ఈ ఏడాది గరిష్ఠంగా ఒక్క శుక్రవారంరోజే 145.2 మి.మీ. వర్షపాతం నమోదు అయింది. గత ఏడాది ఆగస్టు నెల అంతా కురిసిన మేర ఒక్కరోజులేనే ఈ ఏడాది భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలు వంకలు, వాగులు ఉరకలు వేశారు. నీరు-చెట్టు పనులు చేసిన వంకల్లో వర్షపునీరు పరుగులెత్తింది. పొలాల్లోని పంట కుంటలు, సాగునీటి కాలువలు, కోనేరులు జలకళతో కనిపించాయి. పలు గ్రామాల్లో కాలనీలకు వర్షపునీరు చేరి జనం కాస్త ఇబ్బంది పడ్డారు. పెద్దపసుపుల, మాధవస్వామిదేవాలయం సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఆవరణంలో వర్షపునీరు పెద్ద ఎత్తున నిలిచింది. అదే గ్రామంలో ఉన్న చెరువులు ఈ ఏడాది మొట్టమొదటిసారిగా ఒకేసారి నిండి జలకళ సంతరించుకుంది. నీరు-చెట్టు పనులు చేసిన పలు కుంటల్లో నీరు పెద్ద మొత్తంలో వచ్చి చేరింది. ఇటు మండలంలోనూ, కర్నూలు జిల్లాలోనూ భారీ వర్షం కురియడం, పలు వంకలు, వాగులు పెద్ద ఎత్తున రావడంతో పెద్దముడియం, నెమళ్లదిన్నె వంతెల మధ్య కుందూ నది ఈ ఏడాది మొట్టమొదటిసారిగా శుక్ర, శనివారాల్లో ఉరకలు వేస్తూ ముందుకు సాగింది.

పెద్దపసుపులో కూలిన పెద్దబావి గోడ

మండల పరిధిలోని పెద్దపసుపుల గ్రామంలో అతి పురాతనమైన పెద్దబావి గోడభాగం భారీ వర్షం ధాటికి కూలిపోయింది. గత ఏడాది బావి ఎడమవైపు భాగంలో కూలిపోగా గ్రామస్థులు ఇటీవలే సొంత ఖర్చులతో తయారు చేశారు. మరమ్మతులు అయ్యాయిలే అనుకుంటే మళ్లీ ఈ ఏడాది వర్షంధాటికి మరోవైపు గోడ కూలిపోయింది. అయితే గోడ కూలినా సమీపంలోని ఇళ్లకు ఎలాంటి ఇబ్బంది కలుగకపోవడంతో అక్కడున్నవారు ఊపిరి పీల్చుకున్నారు.

ఎర్రగుంట్లలో ఎడతెరిపిలేని వాన

ఎర్రగుంట్ల: గత రెండురోజులుగా ఎర్రగుంట్ల మండలంలో బారీ వర్షాలు కురిశాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రజాజీవనానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఎర్రగుంట్ల మండలంలో 24తేదీన 46మిల్లిమీటర్లు, 25న 96.5, 26న 0.6మిల్లీమీటర్ల వర్షం నమోదు అయ్యింది. దీంతో చాలా చోట్ల వాగులు, వంకలు ప్రవహించారు. కొన్ని గ్రామాల్లో లోతట్టు వీదులన్ని జలమయమయ్యాయి.

● ఎన్టీఆర్‌కాలనీని ముంచిన భారీ వర్షం-పోట్లదుర్తిలోని ఎన్టీఆర్ కాలనీని భారీ వర్షం ముంచెత్తింది. ఇళ్లలోకి నీరు చేరింది. వస్తువులన్ని తడిసి ముద్దయ్యాయి. వంట వస్తువులైన బియ్యం,ఇతర వస్తువులు తడిసినట్లు బాదితులు పేర్కొన్నారు. దాదాపు 4గంటలకు పైగా ఈ కాలనీలో నడుముల్లోతు నీరు ప్రవహించింది. దీంతో కాలనీవాసులు నిరాశ్రయులైయ్యారు. కనీసం వంటచేసుకునేందుకు కూడా వీల్లేకుండా పోయింది. స్థానిక కళ్యాణమంటపంలో బాదితులకు భోజనాన్ని సమకూర్చారు. రోడ్డుపై నీటి ప్రవాహం వంకను తలిపించింది.

● ఎర్రగుంట్లలోని రాణివనం, శాంతినగర్, వినాయకనగర్‌లోని కొన్ని వీదుల్లో రోడ్లపై బారీగా నీరు నిలిచింది. దీంతో వీదుల్లోకి వెళ్లేందుకు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇళ్లముందు బారీగా నీరు నిలవడంతో పందులు, కుక్కలు సంచారంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు అధికమయ్యాయి.

సమస్యలు పరిష్కరించండి

ఎర్రగుంట్ల: చిలమకూరులోని ఇందిరానగర్ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయుసీ నాయకులు కోరారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కాలనీలో నీరు నిలిచినట్లు గుర్తించారు. సీసీరోడ్లులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్కడచూసిన బురదామయంగా ఉందని, కనీస వసతులులేక ప్రజలు అల్లాడుతున్నారన్నారు.శనివారం ఏఐటీయుసీ నాయకులుకాలనీలో పర్యటించి వారిసమస్యలను అడిగితెలుసుకున్నారు. రాత్రిపూట విషపురుగులు తిరుగుతున్నాయని భయంతో జీవిస్తున్నట్లు వారు తెలిపారు. కాలనీలో పరిస్థితి దుర్భరంగా ఉందని వెంటనే అధికారులు స్పందించి పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి చాంద్‌బాషా, ప్రసాద్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో భారీ వర్షం: మైలవరం: మండలంలో గురు, శుక్రవారాల్లో ఎడతెరపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లోని వీధుల్లో నీరు నిలిచి కుంటలను తలపిస్తుండగా మరికొన్ని వీధుల్లో బురదమయంగా మారాయి. వర్షంధాటికి సాగు చేసిన పొలాల్లో నీరు చేరింది. పదును వర్షం కురవడంతో పాటు సాగు చేసిన పత్తి, కంది, పసుపు, తదితర పంటలకు ఎండు దశలో ఉన్న సమయంలో వర్షం కురియడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

జమ్మలమడుగులో వర్షపాత వివరాలు

జమ్మలమడుగు: జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్‌లో శనివారం నమోదు అయిన వర్షపాత వివరాలు ఇలా ఉన్నాయి. డివిజనల్ గణాంక అధికారి రాజమన్నార్ తెలిపిన వివరాల మేరకు పెద్దముడియం మండలంలో అత్యధికంగా 24.4 మి.మీ. వర్షపాతం నమోదు అయిందని, అత్యల్పంగా లింగాల మండలంలో 5.4 మి.మీ. నమోదు అయిందని తెలిపారు. మండలాల వారీగా జమ్మలమడుగు మండలంలో 13.2 మి.మీ., మైలవరంలో 5.8, ముద్దనూరులో 7.2, కొండాపురంలో 6.4, ప్రొద్దుటూరులో 5.8, చాపాడులో 4.4, దువ్వూరులో 7.6, రాజుపాళుం 7.4., మైదుకూరులో 4.8, పులివెందులలో 15.6, సింహాద్రిపురం 5.4, వేముల 20, వేంపల్లె 6, లింగాలో 5.4 మి.మీ. వర్షపాతం నమోదు అయిందని తెలిపారు.

జలమయమైన లోతట్టు ప్రాంతాలు

జమ్మలమడుగు: జమ్మలమడుగులో వరుసగా 59.2 మి.మీ., 13.2 మి.మీ. వర్షం పడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రొద్దుటూరు రోడ్డులో వర్షపునీరు మురికినీటి కాలువల్లో చేరడంతో కాలువలు ఉప్పొంగి జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు రోడ్డు, డీఎస్పీ కార్యాలయం రోడ్డు, ఆర్టీసీ బస్టాండు రోడ్డును నీళ్లు ఆక్రమించుకున్నాయి. డీఎస్పీ కార్యాలయ ఆవరణంలో, ఆర్టీసీ డిపో ఆవరణంలో నీళ్లు చేరాయి. రోడ్డుపై నిలిచిన నీరు ఆర్టీసీ కార్యాలయ ఆవరణంలోకి చొరబడకుండా రోడ్డుకు అడ్డంగా ఇసుక మూటలను సిబ్బంది, కార్మికులు వేశారు. ఆర్టీసీ కార్యాలయ ఆవరణలో వర్షపునీరు నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కార్యాలయ ఆవరణం ఎత్తును పెంచాలని ప్రయాణికులు సిబ్బంది కోరుతున్నారు.


కాలనీలోని వీదుల్లో నీరు నిలిచిన దృశ్యం


మైలవరం: కుంటను తలపిస్తున్న వీధి

అవీ.. ఇవీ..

పెద్దముడియం చేరిన సంకల్ప యాత్ర



పెద్దముడియం: బీసీ మహాసభ చేపట్టిన రాజకీయ సంకల్ప రాష్ట్ర యాత్ర శనివారం పెద్దముడియం చేరింది. రాష్ట్ర బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ అవ్వారు లక్ష్మీనారాయణ, ఇతర బీసీ నాయకులు మునెయ్య, నరసింహులు, వెంకటసుబ్బయ్య, చంద్రమౌళి, సుబ్రమణ్యం తదితర నాయకులు ఈ యాత్ర కార్యక్రమానికి హాజరై పెద్దముడియం తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బీసీ రాజకీయ సంకల్పయాత్ర డిమాండ్ల వినతి పత్రాన్ని ఇన్‌ఛార్జి తహసీల్దారు షఫికి అవ్వారు మల్లికార్జున తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ జనాభాను లెక్కించి రాజ్యాంగపరంగా గుర్తించాలన్నారు. బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయడం, బీసీసబ్‌ప్లాన్ అమలు చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అలరించిన ముగ్గుల పోటీలు



జమ్మలమడుగు రూరల్: రాయల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు కోటవీధిలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను ఏర్పాట చేశారు. సుమారు 50 మంది మహిళలు పాల్గొన్నట్లు రాయల్ యూత్ అసోసియేషన్‌వారు తెలిపారు. న్యాయనిర్ణేతలుగా సాయిప్లే స్కూలు డైరెక్టర్ ఉషారాణి, ఉపాధ్యాయులు కౌసల్య, సుధారాణి వ్యవహరించారు. ఈ పోటీలకు జవహర్ బాలకేంద్ర పర్యవేక్షకురాలు సునీత సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వారు హర్ష, నాని, అఖిల, హరి, నవీన్, చిన్న, విష్ణు, లోకేష్, మాధవ, సాయి తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ముద్దనూరు: మండల పరిధి నల్లబల్లె గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం పేకాట ఆడుతుండగా 8 మంది పేకాట రాళ్ళను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ నరసింహారెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి రూ.13,850 స్వాదీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పడిపోయిన విద్యుత్ స్తంభాలు



జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు మండలంలోని సలివెందుల గ్రామం శివార్లలో కాలువతీసిన ప్రాంతంలో విద్యుత్తు స్తంభాలు పడిపోయాయి. సబ్‌ష్టేషన్ ఎదురుగా కరెంటు అల్యూమినియం తీగెలు కంపచెట్లపై పడ్డాయి. దీంతో స్థానికులు భయపడుతున్నారు. పొలంలో కూడా ఒకటి రెండు చోట్ల స్తంభలు పడిపోయాయి. ఏది ఏమైనా సంబందిత అధికారులు వెంటనే స్పందించి పడిపోయిన స్తంభాలను తొలగించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా నరసింహారెడ్డి

కమలాపురం రూరల్: స్థానిక కమ్యునిటీ ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా సంబటూరు గ్రామానికి చెందిన జంపాల నరసింహారెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి కృషి వల్ల తనకు ఈ పదవి లభించిందని, అందుకు పుత్తాకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కమిటీ సభ్యులుగా సాదిక్‌వల్లి, ఖాదరయ్యను నియమించారు.



చెన్నూరు మండలం కేఓఆర్ కాలనీలో పూజలందుకుంటున్న గణనాథుడు

వాడవాడలా కొలువుదీరిన గణపయ్యలు

కమలాపురం రూరల్: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా పోటీపోటీగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. బీడీవో కాలనీలో భారీ విగ్రహం ఏర్పాటుచేశారు. విభరాపురంలో ఏర్పాటుచేసిన మట్టి విగ్రహం ప్రజలను ఆకర్షిస్తోంది. స్థానిక మూడురోడ్ల కూడలిలో పుత్తా నరసింహారెడ్డి సహకారంతో భారీ విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం వద్ద పుత్తా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అయ్యప్ప కాలనీలోని వినాయక విగ్రహం వద్ద గంగులయ్య సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద చెప్పలి సింగిల్ విండో అధ్యక్షుడు సాయినాథశర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక చావిటిదగ్గర ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నీలం నరేంద్ర పుత్తా నరసింహారెడ్డిని, సాయినాథ శర్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దివాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి, ఖాదర్‌బాష, రా మ సుబ్బారెడ్డి, టైలర్‌రవి, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో...: మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా పలు గ్రామాలలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి రెండు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను చేపట్టారు. శనివారం మండల పరిధిలోని సంగాలపల్లె, గంగిరెడ్డిపల్లె, ఎరమలపల్లె, గోనుమాకులపల్లె, బసిరెడ్డిపల్లె, ఉరుటూరు తదితర గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహాలను భాజాభజంత్రీల నడుమ ఊరేగింపు నిర్వహించి సంగాలమడుగు, మొగమోరు వంకలలో నిమజ్జనం చేశారు.

సీకేదిన్నెలో...: మండలంలోని అన్నిగ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా దాదాపు 50కి పైగా విగ్రహాలు కొలువయ్యాయి. కొలువుదీరిన వినాయక విగ్రహాల వద్ద కమిటీలు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఆదివారం వినాయక విగ్రహాలను కొందరు బుగ్గవంక డ్యాం, మరికొందరు కేసీ కాలువలో నిమజ్జనానికి తరలిస్తున్నారు.

వల్లూరులో...: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని వాడవాడలా వినాయక విగ్రహాలను కొలువుదీర్చారు. శుక్రవారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని దాదాపు అన్ని పల్లెల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. వినాయక చవితి సందర్భంగా పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పైడికాల్వలోని హరినారాయణ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. అలాగే సి.కొత్తపల్లెలో శుక్రవారం వృషభరాజములకు బండలాగుడు పోటీలు నిర్వహించి గెలిచినవారికి బహుమతులు ప్రదానం చేశారు.



కమలాపురం క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న పుత్తా నరసింహారెడ్డి.. పుత్తాను, సాయినాథ్‌శర్మను సన్మానిస్తున్న నీలం నరేంద్ర.. సీకే దిన్నెలో పూజలందుకుంటున్న గణేష్ మహరాజు.. వల్లూరు మండలం పైడికాల్వలో దుస్తులు పంపిణీ చేస్తున్న హరినారాయణ ట్రస్టు సభ్యులు

పిడుగుపడి కూలిన ఇంటిగోడ

చెన్నూరు: స్థానిక వనంవీధిలో కాళహస్తి నాగసుబ్బయ్యకు చెందిన ఇంటిపై గురువారం అర్ధరాత్రి పిడుగు పడింది. దీంతో ఇంటి వెనుకభాగం గోడతో పాటు పక్కనే వున్న రేకుల వంటగది కూలిపోయింది. ఆ సమయంలో నాగసుబ్బయ్య భార్యాబిడ్డలతో ఇంట్లో మరో వైపు నిద్రిస్తుండటంతో ప్రమాదం జరగలేదు. ఇంట్లోని సామాగ్రి చాలా వరకు కూలిన గోడవల్ల దెబ్బతింది. పేదవాడైన నాగసుబ్బయ్య త్వరలో తన కుమార్తె వివాహం చేయాలని నిర్ణయించుకోవడం జరగగా ఇంటిగోడ కూలడంతో తీవ్రవేదనకు గురయ్యాడు. అధికారులు పరిశీలించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

మొగమోరు వాగుకు చేరిన వర్షపునీరు

వీరపునాయునిపల్లె: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మొగమోరు వంకకు వర్షపునీరు చేరింది. ఎగువప్రాంతంలో వర్షాలు కురవడం వలన మొగమోరు వంక ఉధృతంగా ప్రవహిస్తోంది. మోగమోరు వంకకు నీరు రావడంతో సమీప ప్రాంతాల్లోని వ్యవసాయబోర్లలో భూగర్భజలాలు పెరిగాయని, ఈ వర్షం వలన రెండు సంవత్సరాల పాటు బోర్లలో నీటికొరత లేకుండా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాణం పోసిన వర్షం

ఖరీఫ్ సీజన్‌లో అరకొరగా సాగుచేసిన పత్తి, వేరుశనగ పంటలు ఎండుతున్న సమయంలో వర్షాలు కురవడంతో ఈ పంటలకు కొంతమేర ఊరట కలిగిందని, పంటలకు పెట్టుబడులు కొంతమేరకు అందుతుందని పలువురు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో వర్షం కురవడంతో రబీసాగులో ప్రత్యామ్నయపంటలు సాగుచేసుకునేందుకు పదును వర్షాలు కురిశాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎర్రవంకపై చెక్‌డ్యాం పనులను పరిశీలించిన పుత్తా

కమలాపురం రూరల్: మండల పరిధిలోని అప్పారావుపల్లె సమీపంలో ఎర్రవంకపై నిర్మిస్తున్న చెక్‌డ్యాం పనులను టీడీపీ నియోజకవర్గం ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెక్‌డ్యాంలో నీరు చేరింది. ఈ ప్రాంతాన్ని పుత్తా పరిశీలించారు. ఈ చెక్‌డ్యాం ద్వారా కమలాపురం-చదిపిరాళ్ల చెరువుకు నీరందిస్తామని, రెండు చెరువుల కింద వేల ఎకరాల భూమిసాగులోకి వస్తుందన్నారు. చాలా సంవత్సరాల నుంచి ఎర్రవంక నుంచి వరదనీరు వృధాగా పోతుందని, దాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసుదేవరెడ్డి, దివాకర్‌రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.



చెక్‌డ్యాం పనులను పరిశీలిస్తున్న పుత్తా

పాత్రికేయులపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

చెన్నూరు: పాత్రికేయులపై దాడి పిరికిపంద చర్య అని, అలాంటి వ్యక్తులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని జాప్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, ఏపీ జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. చెన్నూరులో ఇరువురు విలేకరులపై శుక్రవారం రాత్రి జరిగిన దాడిని నిరసిస్తూ స్థానిక హైవే రహదారిలో శనివారం సాయంత్రం మండల విలేకరుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. పత్రికల్లో కథనాలు వస్తే వాటికి ఖండన ఇవ్వాలే తప్ప రౌడీల్లా దాడులు చేయడం ఎంతవరకు సబబు అన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు రమేష్, చెన్నయ్య, చంద్రమాధవరెడ్డి, కొండారెడ్డి, సుబ్బారెడ్డి, రంగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ సత్యానందంకు వినతిపత్రం అందించారు. కాగా జర్నలిస్టుల పై దాడి అమానుషమని, కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాప్ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమణ ప్రభుత్వాన్ని కోరారు.

దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు

పాత్రికేయులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కడప డీఎస్పీ షేక్ మాసూమ్‌బాష అన్నారు. ఏడుగురిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచడం జరిగిందన్నారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాపై ఎవరు దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడినా సహించేది లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

గొడవలతో పోలీసుల రికార్డుల్లోకెక్కవద్దు



మాట్లాడుతున్న డీఎస్పీ షేక్ మాసూమ్‌బాష, హాజరైన ఉత్సవ కమిటీ సభ్యులు

చెన్నూరు: అనుబంధాలను పెంచే, ఆనందాన్ని నింపే పండుగలను సంతోషంగా జరుపుకోవాలని, గొడవలతో పోలీసుల రికార్డులలోకి ఎక్కవద్దని కడప డీఎస్పీ మాసూమ్ బాష వినాయక ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్ అవరణంలో శనివారం వినాయక ఉత్సవ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా సూచనలు, సలహాలు ఇచ్చేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఎవరైనా నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కడప అర్బన్ సీఐ భాస్కర్ రెడ్డి, ఎస్ఐ వినోద్‌కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్యాస్ లారీ బోల్తా

సీకేదిన్నె: మండలంలోని ఎన్‌టీపీసీ వద్ద గ్యాస్ లారీ బోల్తా పడిందని ఎస్ఐ హేమకుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... ఈవోసీకి చెందిన గ్యాస్ లారీ కడప నుంచి రామాపురం మండలం హసనాపురానికి సిలిండర్లను తీసుకుపోతుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి అదుపుతప్పి పడిపోయినట్లు లారీడ్రైవర్ సయ్యద్‌మహమ్మద్ రఫీ తెలిపారన్నారు. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

పెన్నానదిలో 40 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం

చెన్నూరు: కురుస్తున్న వర్షాలకు పెన్నానదిలో 40 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తోంది. గత వారం రోజులుగా అడపాదడపా వర్షం కురిసినా మూడు రోజుల పాటు కడప, కర్నూలు జిల్లాలో కురిసిన వర్షంతో పెన్నానదికి వరద నీరు వచ్చి చేరింది. తహసీల్దార్ సత్యానందం నదీతీర ప్రాంత ప్రజలు పెన్నానదిలోకి దిగరాదని హెచ్చరించారు. అలాగే వీఆర్‌ఏలు, గ్రామ నౌకర్లను తీరప్రాంతంలో కాపలా ఉంచారు.

ఫ్యాక్షన్ జోలికెళ్లవద్దు : డీఎస్పీ

లింగాల: ఫ్యాక్షన్ జోలికి వెళితే కుటుంబాలు సర్వనాశనం అవుతాయని ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండలంలో ఎ1 ఫ్యాక్షన్ గ్రామమైన గుణకనపల్లె గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఫ్యాక్షన్ నేతల ఇళ్లు, స్థలాలు, కలాలు, పొలాలు తదితర వాటిని పరిశీలించారు. ఇరు వర్గాల ఫ్యాక్షన్ నేతలతో మాట్లాడుతూ ఫ్యాక్షన్ జోలికి వెళ్లడం వలన మీ కుటుంబాలు, మీ పిల్లల భవిష్యత్తు అర్ధంతరంగా నిలిచిపోతాయన్నారు. ఈ ఫ్యాక్షన్ వలన నష్టమేతప్ప లాభం లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

నిమజ్జనంలో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ప్రసాద్

పులివెందుల టౌన్: వినాయక నిమజ్జనంలో మద్యం మత్తులో గొడవలు పడి అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ ప్రసాద్ పేర్కొన్నారు. చవితి పండుగ పురస్కరించుకుని మూడో రోజు ఆదివారం నిమజ్జనం సంబంధించి అన్ని రాజకీయపార్టీలు, వ్యాపార, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలతో స్థానిక మిట్టమల్లేశ్వరాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిమజ్జనంలో మద్యం మత్తులో గొడవలకు దిగరాదని ఆయన హెచ్చరించారు. ఎవరైతే విగ్రహానికి అనుమతి తీసుకుని ఉంటారో వారు ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. టీడీపీ శిక్షణా శిబిర డైరెక్టర్ రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 10 రోజులుగా ఉత్సవ సమితి కమిటీని మూడుసార్లు సమావేశాలకు పిలిచామన్నారు. వారితో వినాయకుడిని ఏర్పాటు చేసే నిర్వాహకులను ఏకతాటిపైకి తీసుకొచ్చామన్నారు. ఈ నేపథ్యం లో 120 విగ్రహాలు ఆదివారం సాయంత్రం నిమజ్జనానికి వెళ్లనున్నాయన్నారు. ఈ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. నిమజ్జనానికి విద్యుత్, పోలీస్, మున్సిపల్ అధికారుల సహకారంతో రూట్‌మ్యాప్ తయారు చేశామన్నారు. కావున కమిటీ సభ్యులు చేపట్టిన రూట్‌మ్యాప్ ప్రకారం నిర్వాహకులు పాటించాలన్నారు. ఈ నిమజ్జనాన్ని సింహాద్రిపురం మండలంలోని భానుకోట అహోబిలాపురం చెరువులో నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నేతలు, కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్‌ను శాంతియుతంగా చేసుకోవాలి



పీస్ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ప్రసాద్

పులివెందుల టౌన్: ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను శాంతియుతంగా చేసుకోవాలని సీఐ ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ముస్లిం మతపెద్దలతో నిర్వహించిన పీస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వినాయకచవితి ఉత్సవాల్లో ఎక్కడా ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ సామరస్యంగా పండుగలు చేసుకోవాలన్నారు. పులివెందుల ప్రాంతంలో ముస్లిం, హిందువులు ఎంతో అన్యోన్యంగా ఉంటారన్నారు. ఒకరి పండుగకు ఒకరు వెళ్లడం లాంటివి చూస్తున్నామని, పులివెందులలో హిందూ-ముస్లింలకు ఎక్కడా లేని ఐక్యత నెలకొందన్నారు. ఈ ఐక్యతను ఎప్పటికీ ఇలాగే కొనసాగించాలని సూచించారు. ఆదివారం వినాయక నిమజ్జనంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎస్ఐ గోపినాథ్‌రెడ్డి, హిందు, ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మథర్‌థెరిస్సాకు దివ్యాంగుల నివాళులు

పులివెందుల టౌన్: మథర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకుని స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కార్యాలయంలో మథర్‌థెరిస్సాకు దివ్యాంగులు ఘన నివాళులర్పించారు. ముందుగా మథర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పంపిణీ చేశారు. వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి మాట్లాడుతూ 1910 ఆగస్టు 26న జన్మించిన ఆగ్నస్ చిన్నతనంలోనే సేవ వైపు మరలి తన పేరును మథర్‌థెరిస్సాగా మార్చుకుని కలకత్తా మురికివాడల్లోని ప్రజల సేవల కోసం మిషనరీస్ ఆఫ్ చారిటీస్ నిర్మల్ హృదయ్ వంటి సంస్థలు స్థాపించి చేసిన సేవకు గుర్తింపుగా నోబెల్ బహుమతి, భారతరత్న, పద్మశ్రీ వంటి ఎన్నో పథకాలను ఆమెకు లభించాయన్నారు.

మేఘమథనంతో వర్షం

పులివెందుల టౌన్: నల్లపురెడ్డిపల్లెలో మేఘమథనం నిర్వహించడంతో శుక్రవారం రాత్రి వర్షం కురిసిందని లింగాల వాసి రమణారెడ్డి పేర్కొన్నారు. నల్లపురెడ్డిపల్లె గ్రామస్థులు రూ. 60వేలు చందాలతో సిల్వర్ ఆయిడ్, ఆవునెయ్యి పదార్థాలతో మేఘమథనం నిర్వహించారన్నారు. దీంతో కొద్దిగంటల్లోనే వర్షం కురిందన్నారు.

జూదరుల అరెస్టు

వేంపల్లె: రామిరెడ్డిపల్లెలో శుక్రవారం నలుగురు జూదరులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐలు నరేంద్రకుమార్, చలపతి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేయగా జూదమాడుతూ నలుగురు పట్టుబడ్డారు. వారి నుంచి రూ. 16200 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నీతినిజాయితీ ప్యానల్‌నే గెలిపించండి

పులివెందుల టౌన్: నీతి నిజాయితీ కలిగిన గురుప్రసాద్ ప్యానల్‌నే గెలిపించాలని ఎన్జీఓ తాలూకా అధ్యక్షుడు జగన్నాథరెడ్డి ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. హౌస్‌బిల్డింగ్ సొసైటీ ఎన్నికల సందర్భంగా గురుప్రసాద్ ప్యానల్‌ను గెలిపించాలని పలువురు ఉద్యోగులను కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్జీఓ సంఘ ఉద్యోగుల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. కొందరు స్వార్థ పరులు ఉనికి కోసం ఉద్యోగులను బెదిరించడం హేయమైన చర్యగా వారు అభివర్ణించారు. ఓటు రహస్యమని ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. నీతి నిజాయితీతో వ్యవహరించే గురుప్రసాద్ ప్యానల్ విజయం సాధించేలా దీవించాలన్నారు.

తల్లిదండ్రుల సహకారంతో విద్యాభివృద్ధి



తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం సూర్యచంద్రారెడ్డి

సింహాద్రిపురం: తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థుల్లో విద్యాభివృద్ధి చెందుతుందని బి చెర్లోపల్లె పాఠశాల హెచ్‌ఎం సూర్యచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం హెచ్‌ఎం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం తల్లిదండ్రుల సహకారం అవసరమన్నారు. ఇక్కడ చెప్పిన పాఠాలు ఇంటికొచ్చిన వెంటనే పిల్లలు ఇంటిపని చేస్తున్నారా లేదా గమనించాలన్నారు. ఇంటి దగ్గర ఖాళీసమయాన్ని వృథాగా గడపకుండా చదువుకునేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. సర్పంచు మనోహర్‌రెడ్డి, విద్యాకమిటీ ఛైర్మన్ మల్లీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం అందించి విద్యార్థుల అభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అలా చేసినట్లయితే పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల్లో నైపుణ్యత వెలికి తీసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన చౌడుమిద్దెలు

లింగాల: శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి రెండు వేర్వేరు ప్రాంతాల్లో మట్టిమిద్దెలు కూలిపోయాయి. మండల కేంద్రమైన లింగాలలో ఓతూరి కుళాయప్పకు చెందిన మిద్దె కూలిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే కోమన్నూతలలో చిన్న ఓబుళరెడ్డి మట్టిమిద్దె కూలిపోయింది. ఈ మేరకు శనివారం రెవెన్యూ అధికారులు కూలిన మిద్దెలను పరిశీలించి బాధితులకు పరిహారం వచ్చే విధంగా ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామన్నారు.



కోమన్నూతలలో కూలిన చిన్నఓబుళరెడ్డి ఇల్లు

ఉపసర్పంచు కుటుంబ సభ్యులకు సతీష్, కందుల పరామర్శ



టి వెలమవారిపల్లె ఉపసర్పంచు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సతీష్‌రెడ్డి

వేంపల్లె: టి వెలమవారిపల్లె ఉపసర్పంచు కుటుంబ సభ్యులను శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు కందుల శివానందరెడ్డిలు పరామర్శించారు. రెండు రోజుల కిందట ఆమె మృతి చెందడంతో శనివారం వారు గ్రామానికి వెళ్లి పరామర్శించారు. వారి వెంట రామచంద్రారెడ్డి, సాంబశివారెడ్డి, ఎద్దుల రామాంజనేయరెడ్డి, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

వికలాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ



సైకిల్‌ను పంపిణీ చేస్తున్న సర్పంచు సరస్వతమ్మ

సింహాద్రిపురం: ఎమ్మెల్సీ బీటెక్ రవి స్వగ్రామం కసనూరులో ఇద్దరు వికలాంగులకు ఎమ్మెల్సీ నిధులతో ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి చిన్నమ్మ సర్పంచు సరస్వతమ్మ వికలాంగులు శ్రీనాథ్, వేణుకు తన ఇంటి వద్ద సైకిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు జయభరత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.